VISALAANDHRA Phone 6336 ఉదయం * * Regd No. H. 203

విశాలాంధ్ర

702488

సంపుటి 16, సంచిక 286 | విజయవాడ 8—1—1967 ఆదివారం | 8 పేజీలు 15 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25 50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

అంబికాశ్రమం ఆయుర్వేద ఫార్మశీ (రిజిస్టర్డ్)
హెడ్డాఫీసు :- మారుటేరు. ప. గో. జిల్లా.
సప్తధాతురసాయనం రక్తవృద్ధి, బలము చేకూర్చు దివ్యమూలికా రసాయనము
కొనుగోలుకు నేడే వ్రాయండి!
[illegible] పరిణామశూలారి
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
[illegible]

నెలరోజులుగా సాగుతున్న ఉత్తరప్రదేశ్ ఉద్యోగులసమ్మె మరికొన్నిశాఖలకు విస్తరణ

ఇరిగేషన్ ఫీల్డ్‌స్టాఫ్‌లోని 22 వేల సిబ్బందిచే సమ్మె ప్రారంభం

ప్రతిష్టంభన ఇంకా కొనసాగే సూచన : ఇప్పటికి 10వేల మంది ఉద్యోగుల అరెస్టు

లక్నో, జనవరి 7

గత నెలరోజులుగా సాగుతున్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సమ్మె నేడు మరికొన్ని శాఖలకు విస్తరించింది. ఇరిగేషన్‌ఫీల్డ్‌స్టాఫ్‌లోని 22వేలమందిఉద్యోగులు నేడు సమ్మెలోచేరారు ఉద్యోగులు సమ్మె విరమిస్తేనే కాని వారి కోర్కెల గురించి పరిశీలించేది లేదని ప్రభుత్వం మొండిపట్టు పట్టిన ఫలితంగా ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతోంది.

ఇప్పటికి నెలరోజులుగా రాష్ట్రమంతటా [illegible] టున్నారు.

ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా మూతపడి పోవటంతో పరిపాలనా వ్యవహారాలన్నీ ఎక్కడివక్కడ స్తంభించిపోయి ఉన్నాయి.

రాష్ట్ర సచివాలయం పని ఈ రోజుకూడా పూర్తిగా స్తంభించి వుంది. కొద్దిమంది మాత్రమే మూడవ నాల్గవ శ్రేణి ఉద్యోగులు ఆఫీసులకు హాజరయినట్లు అధికారులు ప్రకటించారు.

లక్నో జిల్లాలోని 8 డ్యాములకు చెందిన పనివారు యీరోజు సమ్మెలో పాల్గొంటున్నట్లు ఉద్యోగుల కార్యాచరణసమితి ప్రకటించింది రాష్ట్రమంతటా పరిస్థితి యిదేవిధంగా వుందని తెలియ చేసింది.

ఈ వివాద పరిష్కారానికి లక్నోలో ప్రయత్నాలు చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. మధుహాసన్ యీరోజు త్రిపాఠీని కూడా ఢిల్లీలో కేంద్రమంత్రులను కలుసుకొని మాట్లాడారు.

శ్రీ మధుహాసన్ ఈ సందర్భంలో కొన్ని ప్రతిపాదనలు చేసి త్రిపాఠీకోపాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాకు వాటికి ఆమోదం తెలిపితే ప్రతిష్టంభన తొలగింపటం సాధ్యమని అన్నారు.

శ్రీ త్రిపాఠీ యీరోజు తిరిగి లక్నో వెళ్ళుతున్నారు.

ప్రతిష్టంభన సాగేసూచన

న్యూఢిల్లీ, జనవరి 6

నెల రోజులుగా సాగుతున్న యు. పి. ఉద్యోగుల సమ్మె పోరాటం పరిష్కారానికి అటు లక్నోలోనూ ఇటుఢిల్లీలోనూ తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, వెంటనే యీ వివాదం పరిష్కారమయ్యే సూచనలు కన్పించటం లేదు.

రాష్ట్రంలో నానాటికి అధ్వాన్నమవుతున్న పరిస్థితిగురించి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. త్రిపాఠి కేంద్ర హోంమంత్రి చావన్‌కు ఇందిరాగాంధికి ఎరుక పర్చారు.

ఇంకా పరిస్థితి విషమించకుండానే ఏవోకొన్ని సత్వరచర్యలు తీసుకోవలసిందిగా శ్రీ త్రిపాఠి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

నెల రోజులుగా జరుగుతున్న సమ్మెను ఉపసంహరించితేగాని, ఉద్యోగుల కోర్కెల విషయం ఆలోచించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం అంటున్నది.

నిర్దిష్టమైన హామీలు లభించందే సమ్మె విరమించేదిలేదని, నేతిరితుగా సమ్మె విరమించితే యిదివరకు మాదిరిగా చేసినట్లే ఇక్కడ తమని ప్రభుత్వం మోసం చేయదని నమ్మకం ఏమిటని ఉద్యోగులు అంటున్నారు.

ఉభయ పక్షాలు మొండిగా వ్యవహరిస్తున్నవనీ, పరస్పర విశ్వాసం లేకపోతే సమస్య పరిష్కారం కాదని కొన్ని వర్గాల వారం

నిరేన్ చక్రవర్తిస్థానే సుబోధ్ మిశ్రా

బెంగాల్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టుఅభ్యర్థుల మార్పు

కలకత్తా, జనవరి 6

పశ్చిమ బెంగాల్‌లోని మాలా లోక్‌సభ నియోజకవర్గం నుండి శ్రీ సుబోధ్ మిశ్రాను తన పార్టీ అభ్యర్థిగా నిర్ణయిస్తూ పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ ప్రకటించింది.

ఇంతకుముందు ఈ నియోజకవర్గానికి తన పార్టీ అభ్యర్థిగా శ్రీ నిరేన్ చక్రవర్తి పేరును ప్రకటించారు. అయితే శ్రీ చక్రవర్తి రాష్ట్ర పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న సంకుచిత విధానాలను నిరసిస్తూ పార్టీసభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన ఫలితంగా ఇప్పుడీ మార్పు చేశారు.

కేరళలో 3వ రోజున ఉద్యోగుల సమ్మె

అన్ని జిల్లాలలోను జయప్రదంగా కొనసాగింపు : అనేక మంది అరెస్టు

తిరువనంతపురం జనవరి 7

కేరళలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె నేడు - మూడవ రోజునకూడా - జయప్రదంగా కొనసాగింది

తిరువనంతపురంలో నేటి మధ్యాహ్నం వరకు మొత్తం 63 గురు ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు.

కొందరు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపై ప్రభుత్వం అమలు జరిపిన [illegible] నిరసనగాను, కరువుభత్యం పెంపుదలను కోరుతూ ఈ నిరవధిక సమ్మె సాగిస్తున్నారు.

అలెప్పీజిల్లాలో ఉద్యోగులలో 25 శాతం నేడు ఆఫీసులకు హాజరయ్యారని పోలీసు అధికారుల కథనం.

అలెప్పీ జిల్లాలో 24 గురు ప్రభుత్వ ఉద్యోగులను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

త్రిచూర్‌లో నేడు సమ్మె నూటికి నూరు పాళ్ళు జయప్రదమైంది. త్రిచూర్ వీధులలో ఉద్యోగులు పెద్ద ఊరేగింపు జరిపారు.

ఎర్నాకుళంలో సమ్మె జయప్రదంగా సాగుతున్నది 31 మంది ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు.

క్విలాన్‌లో నేడుకూడా సమ్మె పూర్తిగా జయప్రదమైంది. పోలీసులు 8 గురు ఉద్యోగులను అరెస్టు చేశారు.

నాయకుల రిమాండ్

కాలికట్, జనవరి 6

కాలికట్‌లో అరెస్టయిన యన్. జి. ఓ. సంఘ నాయకుడు శ్రీ ఇ. పి. శివదాసన్‌ను మరో ముగ్గురు కార్యకర్తలను పోలీసులు ఈ రోజు న్యాయస్థానం ముందుహాజరుపరిచి రిమాండు ఉత్తర్వు పొందారు.

బెంగాల్ లో

పాక్ మాజీ మంత్రికి మార్క్సిస్టులతోడ్పాటు

డాక్టర్ రణేన్ సేన్‌పై పోటీగా

కలకత్తా, జనవరి 6

ప్రస్తుత లోక్‌సభ కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ రణేన్ సేన్‌కు పోటీగా [illegible] నియోజకవర్గంలో బెంగాల్‌మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పాకిస్తాన్ మాజీ కేంద్ర మంత్రి శ్రీ జోగేంద్రనాథ్ మండల్‌ను బలపరుస్తున్నది.

అనేక పార్లమెంటు, శాసనసభల నియోజకవర్గాలకు మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ పోటీ విస్తరణ చేసింది

కమ్యూనిస్టుపార్టీ, బంగ్లా కాంగ్రెస్ పార్టీల నాయకత్వాన ఏర్పడిన వామపక్ష పార్టీల ఐక్య సంఘటన అభ్యర్థులకు పోటీగా మార్క్సిస్టులు నేడు మరో అయిదు శాసనసభ సీట్లకు పోటీ ప్రకటించారు అందులో ప్రస్తుతం సభ్యులుగా ఉన్న సభ్యుల పార్టీల స్థానాలు [illegible], ఒక కమ్యూనిస్టు, శాసన సభ్యుడు కూడా ఉన్నారు

మార్క్సిస్టులు ఈ విధంగా పోటీ విస్తరించడంతో వామపక్ష ఐక్యత సాధ్యమైనంతవరకు పోటీ నివారించాలనే అన్ని ఆశలు భగ్నమయ్యాయి.

ఇంతవరకు కేవలం మార్క్సిస్టులు మాత్రమే పోటీ చేస్తున్న స్థానాలకు కొన్ని వామపక్షాలు ఇప్పుడు తమ అభ్యర్థులను నిలబెట్టుకోవాల్సి పోటీలకు దిగడం సంభవమని. మార్క్సిస్టు కమ్యూనిస్టుల పద్ధతి ఫలితంగానే ఇట్టి దుష్పరిణామాలు సంభవించుచున్నాయనేది రోజు రోజుకు స్పష్టమౌతుంది.

ఉణుకూరులో మార్క్సిస్ట్‌కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి మార్పు

పరాంకుశం పేరుతొలగింపు, అప్పలనాయుడు నియామకం

విజయవాడ, జనవరి 6

శ్రీకాకుళంజిల్లా ఉణుకూరు నియోజకవర్గంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా శ్రీ మునిసిపాలు పరాంకుశంను తొలగించి, ఆస్థానంలో శ్రీ కలగ అప్పలనాయుడును పార్టీ అభ్యర్థిగా నియమించినట్లు ప్రదేశ్ మార్క్సిస్టు కమ్యూనిస్టుకమిటీ ఎన్నికల ఉపసంఘం ప్రకటించింది.

శ్రీ పరాంకుశంను మొదట్లో మార్క్సిస్టు పార్టీ తన పార్టీ అభ్యర్థి అంటూ ప్రకటన చేయగా, శ్రీ పరాంకుశం ఆ ప్రకటనను ఖండిస్తూ తాను ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించటం పాఠకులకు విదితమే.

మరి రెండు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలో శ్రీ జయంతి మార్కెండేయులునూ, కడపజిల్లా పులివెందుల నియోజకవర్గంలో శ్రీ పొన్నకోట వెంకటరెడ్డిని నేడు తన పార్టీ అభ్యర్థులుగా ప్రకటించింది.

కేరళలో పోటీచేసే మార్క్సిస్టు అభ్యర్థులు

జాబితా ప్రకటన

ఎర్నాకుళం, జనవరి 7

కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ నేడు తన అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. వచ్చే ఎన్నికలలో శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీమతి సుశీలా గోపాలన్ ఇద్దరూ లోక్‌సభకు పోటీ చేస్తున్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నుంచి ఇటీవల సస్పెండ్ చేయబడిన శ్రీ అనిరుధన్‌కు కూడా లోక్‌సభ టిక్కెట్టు యిచ్చారు.

శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్ పట్టాంబి నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీచేస్తారు.

శ్రీమతి కె. ఆర్. గౌరి అరూర్ నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీచేస్తారు.

కేరళ ఐక్యసంఘటనలో తమకు కేటాయింపబడిన 61 శాసనసభా స్థానాలలో 56 స్థానాలకు, 9 లోక్‌సభా స్థానాలలో 8 స్థానాలకు నేడు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. మిగతా అభ్యర్థులను తరువాత ప్రకటిస్తారు.

"సమైక్య పోరాటానికి సన్నద్ధంకండి"

'పని నిలుపుదల' ఉపసంహరణానంతర కర్తవ్యంపై ప్రభుత్వోద్యోగులకు శ్రీ అమలోక్‌రామ్ ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 6

జనవరి 6వ తేదీన చారిత్రాత్మకమైన పని నిలుపుదల ఉద్యమాన్ని జయప్రదం చేసిన ఎన్. జి. ఓ లను, ఉపాధ్యాయులను, నాల్గవ తరగతి ఉద్యోగులను, వారి సంఘాలను అభినందిస్తూ, ప్రభుత్వశాఖలకు, పరిశ్రమలకు చెందిన కార్మికుల ఐక్య కార్యాచరణ సంఘ సంయుక్త కన్వీనర్ శ్రీ అమలోక్‌రామ్ నేడొక ప్రకటన చేశారు. సమైక్య పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మద్రాసు, మహారాష్ట్ర ప్రభుత్వాల వలెనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా వివేకంతో ప్రవర్తించాలని, అలా ప్రవర్తించక పోతే ఉత్తర ప్రదేశ్‌లో వలె పరిణామాలు సంభవించక తప్పవని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధనకు ఐక్యంగా కార్యాచరణకు ఉపక్రమించి. తమ ఐక్యశక్తిని ప్రదర్శించారని ఆయన వివరించారు.

డబ్బులేదనే సాకుచెప్పి- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఉద్యోగుల కోర్కెలను నిరాకరించడాన్ని యెవరూ నమ్మబోరు. మద్రాసు ప్రభుత్వ ఆదాయం 1956 తరువాత 150 శాతం మాత్రమే పెరిగింది. కాగా, ఆంధ్ర ప్రభుత్వ ఆదాయం 225 శాతం పెరిగింది.

మద్రాసు ప్రభుత్వం తన ఉద్యోగుల కరువుభత్యాన్ని ఎప్పటికప్పుడు పెంచుతూనే వున్నది, కాని, ఆంధ్ర ప్రభుత్వం మాత్రం డబ్బులేదనే సాకు చెప్పుతున్నదని శ్రీ అమలోక్‌రామ్ అన్నారు.

ప్రభుత్వోద్యోగులందరికీ. కరువుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వోద్యోగులకిస్తున్న ఆ కరువు భత్యం ప్రమాణానికి వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలన్ని కలిసి, సంయుక్త కార్యాచరణ రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మూకుమ్మడి శెలవు

పంజాబ్ వ్యవసాయ శాఖోద్యోగుల నిర్ణయం

చండీఘర్, జనవరి

తమ వేతనాలు, కరువుభత్యం పెంచాలని కోరుతూ, పంజాబ్ రాష్ట్ర వ్యవసాయ శాఖకు చెందిన 2 వేల మంది [illegible] యినస్పెక్టర్లు యీ నెల 10 వ తేదీన మూకుమ్మడిగా శెలవు పెట్టాలని నేటిక్కడ నిర్ణయించుకున్నారు.

వారి సంఘ ప్రతినిధులు నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలుసుకుని మాట్లాడారు.

నా పథకాలు అమలుపరిస్తే ధరలు పెరిగేవికావు

మురార్జీ ప్రసంగం

రాజ్‌కోట, జనవరి 6

తాను రూపొందించిన బంగారు కంట్రోలు, నిర్బంధ పొదుపు పథకాలు, అమలుజరిగి నట్టయితే, ధరలు పెరిగేవి కావని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేటిక్కడ తెలిపినారు.

శ్రీ దేశాయ్ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, మూడు సంవత్సరాలుగా సంభవిస్తున్న అనావృష్టి వల్ల, చైనా, పాకిస్థాన్‌లతో పోరాటం సంభవించడం, యెక్కువ ధనం వ్యయం అయినందువల్ల కూడా ధరలు పెరిగాయని అన్నారు.

బెంగుళూరు క్రికెట్ పోటీ స్కోర్

వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్

బెంగుళూరు, జనవరి 7

వెస్టిండీస్ జట్టు, దక్షిణ మండలం జట్టుల మధ్య నేడిక్కడ ప్రారంభమైన మూడు రోజుల క్రికెట్‌పోటీలో, వెస్టిండీస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 224 పరుగులు చేసి టీ విరామ సమయానికి అంతా అవుట్ అయ్యారు.

దక్షిణ మండలంజట్టు మొదటి ఇన్నింగ్సు ప్రారంభించి మూడు వికెట్ల నష్టానికి 183 పరుగులు చేశారు.

కృష్ణన్ - జైదీప్ జట్టు గెలుపు

న్యూఢిల్లీ జనవరి 7

ఇక్కడ జరుగుతున్న జాతీయ టెన్నిస్ చాంపియన్ షిప్ మెన్స్‌డబుల్స్ పోటీల ఫైనల్స్‌లో రామనాథ కృష్ణన్, జైదీప్ ముఖర్జీ జట్టు బ్రాజిల్‌కు చెందిన థామస్‌కోచ్. జోస్ ఎడిసన్ జట్టును ఓడించి చాంపియన్ షిప్పును గెల్చుకొన్నారు.

తుంగభద్ర ఎగువకాలువ రెండవదశ పథకానికి కేంద్రం ఆమోదం

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ జనవరి 7

తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశ పథకానికి కేంద్ర ప్రభుత్వం తన ఆమోదం తెలిపినదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు ప్రకటించారు.

ఈ పథకాని జనవరి 3 న ప్రధాని ఇందిరాగాంధీ లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుతారని ఆయన వివరించారు.

ఫిబ్రవరి 20 న కేరళలో ఎన్నికలు

మరుసటి రోజున ఎన్నికల ఫలితాల ప్రకటన

తిరువనంతపురం, జనవరి 7

కేరళ రాష్ట్రంలో ఫిబ్రవరి 20 వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది శాసనసభ నియోజక వర్గాల ఫలితాలను ఫిబ్రవరి 21 న, లోక్‌సభ నియోజక వర్గాల ఫలితాలను ఫిబ్రవరి 23 న ప్రకటిస్తారు

నామినేషన్లకు ఆఖరు తేదీ : జనవరి 23. స్క్రూటినీ జనవరి 24. నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు తేదీ జనవరి 27.

విల్సన్ మంత్రి వర్గంలో మార్పులు

లండన్, జనవరి 6

బ్రిటన్ ప్రధాని హెరాల్డు విల్సన్ నేడుతన మంత్రి వర్గంలో ప్రధానమైన మార్పులను తలపెట్టారు.

బ్రెవ్‌మార్లీని పశ్చిమ యూరప్, నాటో

(మిగతా 2 వ పేజీలో)

"చౌ-ఎన్-లైని సజీవ దహనం చేయాలి"

రెడ్ గార్డుల సరికొత్త నినాదం

పెకింగ్, జనవరి 6

'చౌ-ఎన్-లైని సజీవ దహనం చేయాలి' అనే నినాదం వ్రాసిన పెద్ద బ్యానర్లను నేడు తీన్ ఎన్ మెన్ స్క్వేర్‌లో రెడ్‌గార్డులు వ్రేలాడగట్టారు.

చౌ-ఎన్-లైకు వ్యతిరేకంగా బ్యానర్లు వ్రేలాడగట్టటం ఇదే ప్రథమం.

30 నుండి 45 అంగుళాల పొడవుగల బ్యానర్లమీద పెద్ద పెద్ద అక్షరాలతో 'చౌ-ఎన్-లైని సజీవ దహనం చేయాలి' అని వ్రాసి వ్రేలాడగట్టారు.

ఈ బ్యానర్లు ఇంకా కొద్దిసేపటికి నగర వీధుల్లో ప్రత్యక్షమౌతాయనగా చౌ-ఎన్-లైకి వ్యతిరేకంగా, ఆయన చర్యలను ఖండిస్తూ కొన్ని బ్యానర్లు వేలాడగట్ట బడ్డాయి. ఆర్థిక మంత్రి లీసేన్‌ఎన్‌ను కాపాడుతున్నందుకు ఆ బ్యానర్లలో చౌ-ఎన్‌లైను నిరసించారు. చౌఎన్‌లై పై ఖరిని నిరసిస్తూ పై విధంగా బ్యానర్లు ప్రత్యక్షమయామో లేదో వాటికి సమాధానంగా "చౌఎన్‌లై పై దాడి జరపటం ద్వారా, మీరు సాంస్కృతిక విప్లవాన్ని మాపైకే మళ్ళించుకుంటున్నారు" అనే బ్యానర్లు ప్రత్యక్షమయాయి. అయినా ఫలితం లేకపోయింది. కొద్దిసేపటికే చౌఎన్‌లైని సజీవదహనం కావించండి అనే పెద్ద పెద్ద బ్యానర్లు నగరవీధుల్లో వ్రేలాడగట్టబడాయి.

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, జనవరి 7

బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన వాయుగుండంనేటిఉదయాన కాకినాడకుఆగ్నేయంగా మూడువందల కిలోమీటర్ల దూరంలో వుంది. ఇది కాకినాడ - విశాఖపట్నాల మధ్యతీరాన్ని రేపు ఉదయానికి తాకవచ్చునని వాతావరణ పరిశోధన కేంద్రంవారు ప్రకటించారు.

వచ్చే 36 గంటలలోను శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణాజిల్లాలో గాలివాన సంభవమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

షాంఘై-నాంకింగ్ నగరాల మధ్య రైళ్ళ రాకపోకలు బంద్

కార్మికులు రెడ్‌గార్డుల మధ్య బాహాబాహి సంఘర్షణలు

టోక్యో, జనవరి 7

చైనాలో మావో అనుకూల వర్గాలకు, మావో వ్యతిరేక వర్గాలకు మధ్య "బాహాబాహీ సంఘర్షణలు" ప్రారంభమైనవనీ, వీటి ఫలితంగా షాంఘై, నాంకింగ్ మధ్య రైళ్ళ రాకపోకలు నిలిపివేయబడినవని పెకింగ్‌లో రెడ్‌గార్డులు జారీచేసిన పోస్టర్లలో వెల్లడించారని 'అసాహిషిమ్‌బున్' పత్రిక పెకింగ్ విలేకరి తెలుపుతున్నారు.

"అత్యవసర నోటీసులు" అనే శీర్షిక క్రింద ఆ పోస్టర్లు జనవరి 1 న 'రెడ్‌గార్డుల థర్డ్‌కమాండ్' తరపున జారీచేయబడినవి.

"కాన్‌షాన్‌లోను, తదితర ప్రాంతాలలోను కార్మికుల గ్రూపుల మధ్య తరచుగా జరుగుతున్న బాహాబాహీ సంఘర్షణల ఫలితంగా షాంఘై-నాంకింగ్‌ల మధ్య రైళ్ళ రాకపోకలు నిలిపివేయబడినవి" అని ఆ పోస్టర్లలో పేర్కొన్నారు.

కార్మికులకు, కార్మికులకుమధ్య; రెడ్‌గార్డులకుమధ్య ఈ సంఘర్షణలు జరుగుతున్నవట.

షాంఘై మేయర్ సావోచ్యు, షాంఘై మున్సిపల్ కమిటీలోని మరికొంతమంది దీనికంతటికీ బాధ్యులని ఆ పోస్టర్లలో ఆరోపించారు.

బూర్జువా అభివృద్ధి నిరోధక విధానాన్ని అనుసరిస్తున్నారని షాంఘైమేయరు. తదితరులు పెట్టుబడిదారీమార్గాలలో రైతు, కార్మికులను తన ప్రక్కకు త్రిప్పుకున్నారని కూడా ఆ పోస్టరులో పేర్కొన్నారు.

యాసు 65 మైళ్ళ దూరంలో కుమ్‌హాద్‌గ రైల్వేస్టేషన్ వద్ద గత రాత్రి కాల్‌కామైల్ ఇంజన్ పట్టాలు తప్పినట్లు తెలుస్తున్నది

విశాలాంధ్ర
సంక్రాంతి ప్రత్యేక సంచిక
జనవరి 14, 1967
జనవరి 14-1-1967 న
సంక్రాంతి పండుగ సందర్భంగా
"విశాలాంధ్ర" ప్రత్యేక సంచికగా
వెలువడుతుంది.
ఆకర్షణీయంగా వెలువడనున్న యీ సంచిక [illegible]
వ్యాపార ప్రకటనలకు [illegible]
[illegible] ఆహ్వానం.
పాఠకులు, ఏజెంట్లు తమ కాపీలు
రిజర్వు చేసుకో గోరుతున్నాం.
మేనేజరు, విశాలాంధ్ర



జనవరి 12వ తేది నుండి

బసంత్ టాకీస్	హైదరాబాద్
అలంకార్ సినిమా	సికింద్రాబాద్
అలంకార్	విజయవాడ
శ్రీ లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్	గుంటూరు
రంగ్ మహల్	నెల్లూరు
రత్నాటాకీస్	తెనాలి
కృష్ణకిశోర్ టాకీస్	మచిలీపట్నం
శ్రీ వెంకట్రామా టాకీస్	భీమవరం
శ్రీ గంగా మహల్	గుడివాడ
మినర్వా టాకీస్	కాకినాడ
కుమారి పిక్చర్‌ప్యాలెస్	రాజమండ్రి
శ్రీ గోపాలకృష్ణ టాకీస్	ఏలూరు
మినర్వా టాకీస్	విజయనగరం
అలంకార్ థియేటర్	విశాఖపట్నం
ప్రతాప్ టాకీస్	తిరుపతి
రమేష్ థియేటర్	కడప
శ్రీ రఘువీర టాకీస్	అనంతపురం
విక్టరీ టాకీస్	కర్నూలు
శ్రీనివాస పిక్చర్‌ప్యాలెస్	వరంగల్

ఇంకా మరికొన్ని ముఖ్య కేంద్రములలో

ఏ.వి.ఎమ్ ప్రొడక్షన్సు

భక్త ప్రహ్లాద

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం. చిత్రపు నారాయణమూర్తి
నవయుగ రిలీజ్

AVM PRODUCTIONS

టూన రాజకీయాలు :

కాంగ్రెసు ఓటమికి విఘాతాలు కల్పిస్తున్న మార్క్సిస్టుల విద్రోహం

"ఉద్యోగుల వేతనాలు పెంచితే ధరలు కూడా పెరుగుతాయి. కనుక వేతనాలు పెంచి మాత్రం ఏమి ప్రయోజనం" అంటూ ప్రధాని ఇందిరాగాంధి మద్రాసులో పి. టి. ఐ. విలేకరితో వ్యాఖ్యానిస్తూ అన్నారు.

ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడిదారీవర్గాలు కార్మికుల కోర్కెలను నిరాకరించేందుకు చేసే వాదన ఇది. సోషలిజం అనీ, మధ్యే మార్గాన్ని కబుర్లు చెప్పే ప్రధాని కూడా అదే వాదన చేస్తున్నది.

వేతనాలు పెంచినా లాభం లేదు గనుక ఆకలితో ఇలాగే మాడుతూ ఉండండి అని ప్రధాని చెప్పవచ్చు. ఆకలితో మాడే ప్రజలుమాత్రం అందుకుసిద్ధంగాలేరు.

"ధరలను ఎలాగూ మీరు అదుపులో పెట్టలేక పోతున్నారు. కనుక వేతనాలనైనా పెంచండి" అని కోరుతున్నారు.

ప్రధాని ఇంకొక మాటకూడా అన్నారు. "ప్రభుత్వోద్యోగుల పట్ల నాకు సానుభూతి ఉంది. ఉద్యోగుల సమ్మెవల్ల ఇబ్బందుల పాలవుతున్న ప్రజలపట్ల కూడా సానుభూతి ఉంది. సమ్మెలు జరగకుండా చేసేందుకు కేంద్రం ఒక పథకం ఆలోచిస్తున్నది."

ఉద్యోగులకు ఇతర ప్రజానీకానికి మధ్య వైరుధ్యం వున్నట్లు చిత్రించి, ఒక వర్గాన్ని, మరొక వర్గానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టటానికి పాలకవర్గం నిరంతరం సాగించే యత్నాన్నే ప్రధాని ఈనాడు తిరిగి చేస్తున్నారు.

ఇందిరాగాంధి మాటలు ప్రజావ్యతిరేకమైన పాలకవర్గ కోరలని ప్రదర్శిస్తున్నవే తప్ప మరొకటికాదు. ఈ మాటలకు బెదిరింపులకు, ప్రజానీకం, చివరకు ప్రభుత్వోద్యోగులు సైతం విలువ ఇచ్చే రోజులు గతించాయి.

ఇందిరాగాంధి స్వంతరాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో నెల రోజులుగా ప్రభుత్వోద్యోగులు సమ్మె చేస్తున్నారు ప్రభుత్వయంత్రాంగం అంతా స్తంభించిపోయింది. 10 వేలమంది ప్రభుత్వోద్యోగులను ప్రభుత్వం నిర్బంధించింది వేలాదిఉద్యోగులను సస్పెండ్ చేసింది. ఐనా ఉద్యోగుల పోరాటం కొనసాగుతూనే ఉంది.

ఉత్తర ప్రదేశ్ పోరాటం కేరళకు విస్తరించింది. కేరళ రాష్ట్రమంతటా ప్రభుత్వోద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వ కార్యకలాపాలన్నీ బంద్ ఐనాయి. రాష్ట్రంలోని 1 లక్ష 50 వేల మంది ప్రభుత్వోద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికి వేయి మందికి పైగా ఉద్యోగులను అరెస్టుచేసింది.

ప్రభుత్వోద్యోగుల పోరాటాలు

ఆంధ్ర వంటి ఇతర రాష్ట్రాలకు కూడా ఈ పోరాటం వ్యాపించే సూచనలున్నాయి. జనవరి 5 న ఆంధ్ర ప్రదేశ్ అంతటా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, నూటికి నూరుపాళ్లు జయప్రదంగా పని నిలుపుదల ఉద్యమాన్ని నిర్వహించారు. ఇంతవరకూ బెదిరింపు ప్రకటనలు చేసిన ప్రభుత్వ వర్గాలు సైతం ఈ వాస్తవం అంగీకరించక తప్పలేదు.

ఏకసభ్య వేతనకమిషన్ బాధ్యతనిర్వహిస్తున్న శ్రీ ఎన్. డి. కృష్ణారావు ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వం కోరితే తానొక తాత్కాలిక నివేదిక నివ్వడానికిసిద్ధంగానున్నానని, అంతిమ నివేదిక జూన్‌నాటికిగాని తయారు కాదని అన్నారు. ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌తో ఏ మాత్రం సహకరించడంలేదు. అందువల్లనే ఇంత కాలయాపన జరుగుతున్నదని శ్రీ కృష్ణారావు ప్రకటనద్వారా విదితం. ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి మాత్రం, వచ్చే ఏప్రిల్‌వరకూ ఈ విషయం ఆలోచించేదే లేదంటున్నారు.

బీహారులో తిరిగి విద్యార్థి ఆందోళన తీవ్ర స్థాయిలో ప్రారంభమైంది. ముజఫర్‌పూర్‌లో విద్యార్థులను, కళాశాల ఉపాధ్యాయులను కాల్చి చంపిన పోలీసు దౌర్జన్యానికి నిరసనగా రాంచీ విద్యార్థులు శాంతియుత ప్రదర్శనలు చేయగా, పోలీసులు రెచ్చగొట్టేచర్యలు సాగించారు. పాట్నాలో ముఖ్యమంత్రి ఇంటి ఎదుట, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటి ఎదుట విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. శాంతికి భంగం కలిగించారంటూ పోలీసులు తుపాకులు కాల్చి 10 మందికి పైగా పౌరుల నిండు ప్రాణాలు బలిగొన్నారు.

కలకత్తా రేషన్ షాపులలో బియ్యం ఖాళీ అయినాయి. ఈ సమస్యపై తిరిగి పెద్ద ఆందోళన ప్రారంభమయ్యే సూచనలున్నాయి.

పోలీసు తుపాకుల సహాయంతో తప్ప మరొక విధంగా సాధారణ పరిపాలన సైతం నిర్వహించలేని పరిస్థితి నేడు ప్రభుత్వానికి ఏర్పడ్డది.

విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు తదితర కార్మిక, మధ్యతరగతి ప్రజానీకం, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏ నాడూ చూడని తెగువతో కార్యరంగంలోకి దిగుతున్నారు.

'ఆందోళన సమస్యలను పరిష్కారం చేయలేదు' అని ప్రధాని చిలక పలుకులు పలకవచ్చు. కాని ఆందోళన లేనిదే, ప్రభుత్వం న్యాయంగా చేయవలసిన పనిని కూడా చేయదని గడచిన ఇరవైఏళ్ళ అనుభవం ముఖ్యంగా గత నాలుగేళ్ల చరిత్ర ప్రత్యక్షంగా రుజువు చేసింది.

కనుకనే ప్రజానీకం తమ హక్కుల కొరకు ఆందోళనా పోరాటాలు సాగిస్తున్నారు.

కాంగ్రెసు ముఠా తగాదాలు

ఇట్టి ప్రజా పోరాటాల మధ్యనే మరొక నెలరోజులలో జనరల్ ఎన్నికలు జరుగనున్నాయి.

రెండు నెలలపాటు సుదీర్ఘ సమావేశాలు జరిపి దేశం మొత్తం మీద 3400 శాసనసభా స్థానాలకు, 520 లోక్‌సభా స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఎన్నికలలో గెలవటానికి ఏ అభ్యర్థికి పుష్కలంగా ధనబలం, అంగబలం ఉన్నదా అనే ఆలోచనలతో నూ, తిరిగి కేంద్రంలో ప్రధాన మంత్రి పదవికి జరిగే పోటీలో తమను బలపరచేవారి సంఖ్యను ఇప్పటినుంచే గట్టిచేసుకొనే దృష్టి, అభ్యర్థుల ఎన్నిక విషయంలో ప్రధానంగా వ్యక్తమైంది.

తాను తిరిగి ప్రధాని పదవికి పోటీ చేయగలనని ఇందిరాగాంధి ప్రకటించింది. తన అనుచరులు కోరితే, తానూ సిద్ధమేనని మొరార్జీ దేశాయ్ అన్నారు. వీరిద్దరేగాక మరి కొందరుకూడా రంగంలోకి ప్రవేశించే అవకాశంఉంది, సిండికేట్ అనబడే వర్గానికి 520 లోక్‌సభ స్థానాలలో, 280 స్థానాలు లభించాయని ఒకవార్త. అభ్యర్థుల ఎన్నిక సందర్భంలో పెక్కుసార్లు ఇందిరాగాంధి, కామరాజ్‌లు ఘర్షణలు పడ్డారు.

కాగా ఈ అంచనాలన్నీ ఒక పెద్ద ప్రశ్నార్థకంపై ఆధారపడి ఉన్నాయి. గుడ్లు పొదగక ముందే కాంగ్రెసు నాయకులు పిల్లలను లెక్కపెడుతున్నారు. కాంగ్రెసు నాయకుల అంచనాలను రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ సైతం తల్లక్రిందులు చేసే విధంగా ఎన్నికల వాతావరణం రూపొందుతున్నది.

కేరళ, త్రిపురలాంటిచోట్ల ఏర్పడిన వామపక్ష శక్తుల ఐక్యసంఘటన, ఇతర రాష్ట్రాలలో సంఘటిత లేకపోయినా, విడివిడిగానే రంగంలోకి ప్రవేశిస్తున్న ప్రజాతంత్ర శక్తులు, కాంగ్రెసు నుండి నిష్క్రమించి, పార్టీయేతర అభ్యర్థిగా పోటీచేస్తున్న కృష్ణమీనన్‌లాంటివారు ప్రజాతంత్రశక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మరొకవైపు కాంగ్రెస్ ముఠా తగాదాల వల్లనేమి, తమకు సీట్లు రాలేదనే కారణంతో నేమి,కాంగ్రెసునుండి,వేలాదికాంగ్రెసువాదులు నిష్క్రమిస్తున్నారు. ప్రతి ఎన్నికల సమయం లోనూ ఇలా జరుగుతూనే ఉంటుంది. కనుక, ఇందుకు పెద్ద విలువ ఇవ్వకూడదని ఇందిరాగాంధి, కామరాజ్‌లు ప్రకటించవచ్చు గాక కాని, వారి మాటలలో వారికే నమ్మకంలేదని గ్రహించడం కష్టం కాదు.

కాంగ్రెస్ నాయకుల పేక మేడలు

ఇప్పటికి 12 రాష్ట్రాలలో కాంగ్రెసు తిరుగుబాటుదారులు వేరువేరు పేర్లతో రంగంలోకి ప్రవేశించారు.

ఒరిస్సాలో జన కాంగ్రెసు పేరుతో ఏర్పడిన తిరుగుబాటు కాంగ్రెసు స్వతంత్రపార్టీతో ఒప్పందం చేసుకున్నది. రాజస్థాన్‌లోనూ అట్టి ఏర్పాటుకు యత్నాలు జరుగుతున్నాయి, మధ్యప్రదేశ్‌లో జన కాంగ్రెసు జనసంఘాల మధ్య ఎన్నికల ఒప్పందానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీహారులో పెద్దఎత్తున కాంగ్రెసు వాదుల నిష్క్రమణ ఇంకా జరుగుతూనేఉంది.

పెట్టుబడిదారులు, అమెరికన్ వర్గాలు ఈ ఎన్నికలలో బహిరంగంగా డబ్బుసంచులతో రంగంలోకి ప్రవేశిస్తున్నారు. జి. డి. బిర్లా రాజస్థాన్ ఎన్నికలలో ప్రముఖ పాత్రవహిస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థులుగా కొందరిని స్వతంత్రపార్టీ అభ్యర్థులుగా కొందరిని బలపరచి గెలిపించడానికి బిర్లా కంకణం కట్టుకున్నారు. కామరాజ్ స్వంత రాష్ట్రమైన మద్రాసులో 100 మంది పెట్టుబడిదారులు కాంగ్రెసు ఎన్నికల నిధికి 60 లక్షలు, స్వతంత్ర పార్టీనిధికి 40 లక్షలు విరాళ మిచ్చారు. అన్ని రాష్ట్రాలలోనూ ఇదే జరుగుతున్నది.

అమెరిక వర్గాలు, 100 కోట్ల ధనంతో ఎన్నికల రంగంలోకి ప్రవేశించిన విషయం విదితమే.

కంపెనీలనుండి విరాళాలు పొందే విషయంలో కాంగ్రెసుపార్టీ ప్రథమస్థానంలో ఉన్న మాట నిజమేనని కేంద్ర న్యాయశాఖామంత్రి పథక్ అంగీకరించారు.

కేరళలో ఓటమి ఖాయమని కాంగ్రెసు నాయకులే అంగీకరిస్తున్నారు. రాజస్థాన్ విషయంలోనూ ఇప్పుడు అదే వ్యాఖ్య కాంగ్రెసు నాయకులు చేస్తున్నారు. ఒరిస్సా, మధ్యప్రదేశ్, పంజాబ్, గుజరాత్‌వంటి రాష్ట్రాలలోఒకవేళ కాంగ్రెసు అతికష్టంమీద అధికారంలోకి రాగలిగినా, అది కేవలం స్వల్పమెజారిటీతో మాత్రమే సాధ్యమని కూడా అభిజ్ఞవర్గాలవారు తెలియజేస్తున్నారు.

సర్వేసర్వత్రా కాంగ్రెసు వ్యతిరేకత ఈ ఎన్నికలలో వ్యక్తమౌతున్నది.

కనుక ప్రధానమంత్రి ఎవరౌతారా అని ఇప్పటినుండే ఇందిరా, మొరార్జీ, తదితరులు వేసుకుంటున్న అంచనాలు ఎన్నికల మహా ప్రవాహంలో అల్లకల్లోలమై వారి పేకమేడలన్నీ కూలిపోయినా ఆశ్చర్యంలేదు.

ప్రజాతంత్రశక్తుల పెరుగుదల

మతవాద, మితవాదశక్తులు ఉత్తరాదిలోని కొన్ని రాష్ట్రాలలో బలంగా ఉన్నా, ఇతర రాష్ట్రాలలోను దేశం మొత్తంమీద ప్రజాతంత్రశక్తులుకూడా బలపడి పురోగమిస్తున్నాయి.

విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు, తదితర మధ్య తరగతి వర్గాలలో ఈనాడు దేశ వ్యాప్తంగా వ్యక్తమౌతున్న కాంగ్రెసు వ్యతిరేకత గుత్త వ్యతిరేక ప్రజాతంత్ర స్వభావాన్ని కలిగివుంది. ఈ ప్రభావం ఎన్నికలలో తప్పనిసరిగా ప్రజాతంత్ర శక్తుల విజయానికి సాయపడుతుంది.

విద్యార్థులపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జరిపిన దమనకాండకూ, అందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వత్తాసుకూ నిరసనగా, ఏది ఏమైనా ఈసారి ఇందిరాగాంధిని ఓడించాలనే పట్టుదలతో ఉత్తరప్రదేశ్‌లో విద్యార్థులు రాయ్‌బరేలీ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు.

కేరళలోతప్ప ఇతరరాష్ట్రాలలో వామపక్ష ప్రతిపక్ష పార్టీలమధ్య ఎన్నికల ఒప్పందం కుదరకపోవటం ఒకటే, ఆశాపూరితమైన ఈ పరిస్థితిలో, కాంగ్రెసు ఓటమికి పరోక్షంగా విఘాతం కలిగించే అంశం.

ఇదిఎంతో విచారకరం.ఐనా వాస్తవం. ఈ అడ్డంకిని కూడా అధిగమించి, ప్రజానీకం చైతన్యంతో కాంగ్రెసును ఓడించేందుకు ముందుకు సాగవలసి ఉంది.

ఈ విధంగా కాంగ్రెసు ఓటమికి అడ్డుతగులుతున్న ప్రధానశక్తి మార్క్సిస్టు పార్టీ. కేరళ, త్రిపురలలోమినహా, మిగతా అన్ని రాష్ట్రాలలో ఈ పార్టీఎన్నికల ప్రచారం అంతా కాంగ్రెసు పైకంటే, కమ్యూనిస్టు పార్టీపైననే కేంద్రీకృతమౌతున్నది - అసత్యాలను, అవాస్తవాలను,అదేపనిగా ప్రచారం చేయడం ఈపార్టీ ఒక పనిగా పెట్టుకున్నది.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో దేశ పరిస్థితులను సమీక్షించారు. రానున్న ఎన్నికలలో దేశం మొత్తంమీద వామపక్ష ప్రజాతంత్ర శక్తులు గతంలోకంటేబలపడగలవని తెలియజేశారు. కాంగ్రెసుపార్టీవలెనే, కమ్యూనిస్టు పార్టీకూడా చీలి, ఈ ఎన్నికలలో పాల్గొనటం ఒక విశేషమని తెలియజేశారు.

కమ్యూనిస్టు పార్టీపై మార్క్సిస్టుల ద్వేషం

తిరిగి కాంగ్రెసే, కేంద్రంలో మెజారిటీ సంపాదించి, ఇందిరాగాంధి, మొరార్జీల మధ్య తిరిగి పోటీ జరిగితే, మీ పార్టీ వైఖరేమిటని కొందరు ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు.

"కాంగ్రెస్‌లో ఏ ఒక్కరినీ బలపరచటం మా పని కాదు ఐనా మురార్జీ ఇందిరాగాంధీల మధ్యనే గనక ఎంచుకోవలసిన స్థితివస్తే ఇందిరాగాంధీయే నయంఅనినాఅభిప్రాయం."

ఇవి శ్రీ డాంగే చెప్పిన మాటలు.

శ్రీ డాంగే ఏదిచెప్పినా ఆ మాటలకు వక్రభాష్యం చెప్పి ఆయన పైన కమ్యూనిస్టుపార్టీ పైన దుష్ప్రచారం చేయటమే పనిగా పెట్టుకున్న మార్క్సిస్టుపార్టీ పత్రిక జనశక్తి పైవార్తను ఇలా ప్రచురించింది."

"వచ్చే ఎన్నికల అనంతరం ప్రధాన మంత్రి పదవికి జరిగే పోటీలో మా పార్టీ శ్రీమతి ఇందిరాగాంధీకే ఓటు చేస్తుంది."

అబద్ధాలను కల్పించినా కనీసం అవి అతికేటట్లు ఉంటే అదోరకం.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులు మాత్రమే ప్రధాని మంత్రిని ఎన్నుకొంటారు ఇతరపార్టీలవారు ఆపోటీలో పాల్గొనే సమస్యగాని ఓటుచేసే సమస్యగాని ఉదయించనే ఉదయించదు.

ఇంగ్లీషులో స్పష్టంగా "ఛాయిస్" అని ఉండగా తెలుగులో "ఓటు" అనే విధంగా తర్జుమా చేయడం జనశక్తి నిర్వాహకులు ఉద్దేశపూర్వకంగా కమ్యూనిస్టు పార్టీపై చేసే దుష్ప్రచారంలో భాగంతప్ప మరొకటికాదు.

ఆ విధంగా వార్తను వక్రీకరించి ప్రకటించటంతో 'జనశక్తి' నిర్వాహకులకు తృప్తి కలుగలేదు. జనవరి 7 వ తేదీ సంచికలో అదే సమస్యపై ఒక సంపాదకీయం వ్రాసి కమ్యూనిస్టు పార్టీ పైనా శ్రీ డాంగే పైనా నిందారోపణలు చేస్తూ,

"వీరు జరిపేది కాంగ్రెసు వ్యతిరేక పోరాటం కాదు. కాంగ్రెసులోని ఒక గ్రూపుకు వ్యతిరేక పోరాటం మాత్రమే" అని తీర్పు ఇచ్చారు.

"కాంగ్రెసులో ఏ ఒక్కరినీ బలపరచటం మాపనికాదు" అని శ్రీడాంగే చెప్పినమాటలే పై అభాండాలకు సమాధానం. ఆసమాధానాన్ని ఉద్దేశపూర్వకంగా వీరు మరుగుపరుస్తున్నారు.

వీరి కిది కొత్తకాదు. నోరు రమ్మంటుంటే, నొసలు వెక్కిరిస్తున్న పద్ధతిగా, ఎన్నికల ఒప్పందాలకు తాము సుముఖులుగా ఉన్నా, కమ్యూనిస్టు పార్టీ అసాధ్యమైన కోర్కెలద్వారా ఆటంకాలు కలిగిస్తున్నదంటూ, ఒకవైపున దుష్ప్రచారం చేస్తూనే, మరొక వైపున, అసలు ఎన్నికల ఒప్పందాలే అనవసరమంటూ బాహాటంగా వీరు వ్రాస్తున్నారు.

ఎన్నికల ఒప్పందాలకు వ్యతిరేకత

జనవరి 6 వ తేదీన జనశక్తిలో కృష్ణా తరంగాల పేరుతో వీరిలా వ్రాశారు :

"ఎన్నికలనేవి రాజకీయ పోరాటాలు. వివిధపార్టీల కార్యక్రమాల సంఘర్షణకై ఉద్దేశించ బడినాయి. ఇటువంటి రాజకీయకార్యక్రమాల్లో కమ్యూనిస్టులకూ, రివిజనిస్టులకూ, పొత్తెక్కడ"

కనీస కార్యక్రమంపై ఐక్యత అనే భావాన్ని అపహాస్యం చేస్తూ, అదే శీర్షికలో ఇలా వ్రాశారు.

"కనీస కార్యక్రమం దేనికి : కాల్వలు త్రవ్వించ టానికా? కార్లు నడిపించటానికా ?

కాంగ్రెసుపార్టీ దుష్ట పరిపాలనను అంతం చేసి, గుత్త వ్యతిరేక కార్యక్రమంతో పరిశుద్ధపరిపాలనను అమలు జరిపే ప్రత్యామ్నాయ ప్రజాతంత్ర ప్రభుత్వం రావాలని ప్రజలు వాంఛిస్తున్నారు. కాల్వల త్రవ్వకం మొదలుకొని కార్లు నడిపించే దాకా అన్ని రంగాలలోనూ ఆవహించిన అవినీతి అంతంచేసే ప్రభుత్వానికై అర్రులు చాస్తున్న ప్రజానీకాన్ని అపహాస్యంచేయటం కాకపోతే, జనశక్తి దుర్భాషలకు అర్థం ఏమిటి ?

నియోజక వర్గాలలో ఏ పార్టీకి ఎంత బలమున్నదీనిర్ణయించేందుకు, మధ్యవర్తిత్వానికి అంగీకరించరాదా అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు చేసిన సూచనను తిరస్కరిస్తూ మార్క్సిస్టుపార్టీ నాయకులలో ఒకరైన శ్రీ నంబూరి ప్రసాదరావు జనశక్తిలో ఇలా వ్రాశారు :

"ఎన్నికలు ట్రేడ్‌యూనియన్ వివాదాలు కావు. మధ్యవర్తి పరిష్కారానికి నివేదించటానికి..ఏ ఒక్కరి మధ్యవర్తిత్వంద్వారానో, నిర్ణయించబడేవేనా రాజకీయాలూ,ఎన్నికలూ'

(జనశక్తి జనవరి 7)

బలా బలాల నిర్ణయంలో తమకే ఎక్కువ బలమున్నదని. అందుకు సంబంధించిన పార్టీలవారు భావించటం అసహజంకాదు. కనుక అలాంటి వివాదంలో ఉభయులకూ ఆమోదయోగ్యమైన మధ్యవర్తి తీర్పును కోరటం పూర్తిగా సబబైనది.

కేరళ మార్క్సిస్టుపార్టీ ఇందుకు అంగీకరించింది, కాని ఇతర రాష్ట్రాలలో మాత్రం నిరాకరిస్తున్నది.

కేరళలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం తమ పెత్తనంక్రింద ఏర్పడే అవకాశం ఉంది. కనుక అక్కడ ఒక న్యాయం, ఇతర రాష్ట్రాలలో అట్టి అవకాశంలేదు గనుక అక్కడ మరొక న్యాయం అనే అవకాశవాదాన్ని మాత్రమే మార్క్సిస్టు పార్టీ ప్రదర్శిస్తున్నది.

ప్రజలు కోరేది ఒకటి కాగా మా కార్యక్రమంపై ఓటివ్వండి అని మార్క్సిస్టులు ఎదురుప్రశ్న వేస్తున్నారు. ఇలాంటి అసందర్భపు ప్రశ్నలతో ప్రధాన పోరాటాన్ని విచ్ఛిన్నంచేయ జూస్తున్న విద్రోహకశక్తులకు ఎలా సమాధానం చెప్పాలో ప్రజలు గ్రహించి తీరుతారు.

ఒకప్రక్కన ఎన్నికలఒప్పందాలుఅనవసరమంటూనే ఎన్నికల ఒప్పందాలను భగ్నం చేయడానికి తాము బాధ్యులముకామని చెప్పుకొనేందుకు వీరు తిరిగి ప్రయత్నిస్తున్నారు. జనవరి 1 న విజయవాడ సభలో వీరి నాయకులు శ్రీ బసవపున్నయ్య ప్రసంగమే జనశక్తిలో అచ్చయిన రూపంలో చూసినా చాలు.

కేరళలో 1955 లో తమ సం[illegible] పత్రం రాకుండా కమ్యూనిస్టులు అడ్డుపడ్డారని అందులో శ్రీ బసవపున్నయ్య ఒక అభాండం కూడా వేశారు.

కమ్యూనిస్టు పార్టీపై దుష్ప్రచారం చేసేందుకు ఏ సమయానికి ఏ మాట వీలైతే ఆమాటను పలకటం తప్ప, నిన్న ఏమంటున్నామా ఈరోజు ఏమంటున్నామా, ఈరెంటికీ పొంతన ఉందా లేదా అనే ఆలోచన మార్క్సిస్టులకు నశిస్తున్నది.

కాంగ్రెసుగుత్తాధిపత్యాన్ని వీలైనంతతగ్గించి ప్రజాతంత్ర ప్రతిపక్షాల బలాన్ని వీలైనంత పెంచాలని ప్రజాతంత్రశక్తులుకోరుతున్నారు. ఈకోర్కెనువమ్ముపరచి, వక్రీకరించి ప్రజల ఆశలనువమ్ము చేసి ఐక్యసంఘటనను [illegible] చేస్తూ తమవిద్రోహవర్తనలనుకప్పి పుచ్చుకునేందుకుగాను, కమ్యూనిస్టుపార్టీపైన మార్క్సిస్టులు అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారు.

భజన పరుల భ్రమలు

ఎన్నికలలో నిజం మొట్టమొదట ఖూనీ అవుతుంది అనే మాట వీరిపట్ల పూర్తిగా వాస్తవం.

వీరి పత్రికమాత్రమే చదువుతూ ఇతర పత్రికలేవీ చూడని వారెవరైనా అంతే, అట్టి వారు తాత్కాలికంగా మోసపోవటానికి మాత్రమే వీరి దుష్ప్రచారం ఉపయోగపడుతుంది.

ఒక్క మనదేశ విషయంలోనే కాదు చైనాలో సాంస్కృతిక విప్లవం పేరుతో, జరుగుతున్న పార్టీ కుమ్ములాటలు ఏవీ వీరి పత్రికలో కనపడవు.

చైనా కార్మిక సమాఖ్యను, ఆ సమాఖ్య పత్రికను చైనా నాయకత్వం మూసివేసింది. లీషావ్‌చీ మొదలుకొని, చివరకు చౌఎన్‌లై వరకు తమకు నమ్మకస్తులు కాని ప్రతి ఒక్కనాయకుని పైన రెడ్‌గార్డుల ద్వారా మావో ముఠా దాడి చేయిస్తున్నది. సోవియట్ దౌత్యాలయంలోకి రెడ్‌గార్డులను ప్రవేశపెడుతున్నారు.

కమ్యూనిస్టు పత్రికలు చదివే ఎవరికైనా బోధపడే ఈ అంశాలేవీ ఈ ఏకాకులకు కనపడవు. పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగుతూ తనను ఎవ్వరూ చూడటంలేదని అనుకున్నట్లు వారు వ్రాసిందే వేదవాక్యమైనట్లు వీరు భ్రమపడుతున్నారు.

సాంస్కృతిక విప్లవ, ప్రాశస్త్యాన్ని కీర్తించే ఇలాంటి వాక్యాలు మాత్రం వీరి పత్రికలలో మధ్య మధ్య సూక్తుల రూపంలో కనబడుతుంటాయి.

పాఠకులకు వాస్తవాలను తెలియచేయటం కాక, వారిని అంధకారంలో ఉంచటమే వీరి పత్రికా ఉద్దేశ్యం. చైనా నాయకత్వం తన వ్యతిరేకులందరినీ ఏరివేసే కార్యక్రమంలో మరింతగా అగాధంలోకి కూరుకుపోతున్న కొద్దీ, ఈపార్టీ నాయకులు తమవంతు కర్తవ్యంగా భారతకమ్యూనిస్టుపార్టీపై నిందాప్రచారాన్ని తీవ్రతరం చేస్తున్నారు. ఈ రెంటికీగల భావ సంబంధం దాచినా దాగని సత్యం.

కాని ఈ భజనపరుల అంచనాలన్నీ బద్దలయ్యే రోజు ఎంతో దూరానలేదు.

ఇట్టి అడ్డంకులను, విచ్ఛిన్నాన్ని ఎదుర్కొంటూ, ప్రజాతంత్ర శక్తులు ఈ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించవలసివుంది. ఇది ఒక చిక్కు పరిస్థితి కాగా, అనివార్యంగా, ఏర్పడిన ఈ పరిస్థితిని సైతం ప్రజాతంత్ర శక్తులు అధిగమించగలవనే విషయంలో సందేహంలేదు.

—బలరామమూర్తి

కాంగ్రెస్‌లో ప్రబలమైన కలతలు

ఇజ్వెస్తియా వ్యాసం

మాస్కో, జనవరి 6

భారత జాతీయ కాంగ్రెస్ ఈనాడు ముఠా తగాదాల్లోపడి సతమతమైపోతూవుంది. ఆపత్కరమైన సమయంలో పాలక పార్టీలోని ఒక గణనీయమైన భాగం ప్రత్యర్థి శిబిరంలో చేరిపోయేదే అని తమ వ్యాఖ్యాత ఒకరు రాసిన వ్యాసాన్ని సోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నేడు ప్రచురించింది.

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భాన్ని ప్రస్తావించి, యీ సారి అన్ని రాష్ట్రాలలోనూ, ప్రస్తుత శాసనసభ్యుల్లో చాలా మందికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ యివ్వలేదని ఆ పత్రిక రాసింది. అభ్యర్థుల్లో 58 శాతంకొత్తవారేనని వివరించింది.

కేంద్ర నాయకత్వం ఆదేశాలతో విభేదించిన వారిలో చాలామందికి టిక్కెట్లు నిరాకరించడంజరిగింది. గుజరాత్, మధ్యప్రదేశ్ మైసూరు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలన్నింటిలో కాంగ్రెసుపార్టీ కలతల్లో చిక్కుకొంది.

కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలోని అనేకముఖ్యమైన వాగ్దానాలను నిలుపుకోలేక పోయింది. ఫలితంగా మూడవ ఎన్నికల తరువాత అది బలహీన పడింది. సోషలిజం తన లక్ష్యం అని ప్రకటించినా యిటీవల దేశీయ, విదేశీయ ప్రయివేటు పెట్టుబడులను అది ఇతోధికంగా ప్రోత్సహిస్తున్నది అని ఆ వ్యాసం వివరించింది,

అభివృద్ధినిరోధకశక్తుల బలం

దేశంలో అభివృద్ధినిరోధక, మితవాద శక్తుల బలాన్ని తక్కువ అంచనా వేయడం దూరదృష్టి లేని తనమౌతుంది.

1964 లో కమ్యూనిస్టుపార్టీ చీలిన తరువాత అతివాద శక్తులు నష్టపడ్డాయి.

"ఎన్నికలు జరిగినా, పూర్వంలాగా కాంగ్రెస్‌పార్టీ దేశవ్యాపితంగా అధికారాన్ని కాపాడుకోవడం కష్టతరం అవుతుంది అని స్థానిక పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అని ఆ వ్యాస రచయిత తెలియజేశారు.

నెహ్రూ, శాస్త్రీల అనంతరం వారి వారసుల ఎన్నికలలో పాలక పార్టీలో ముఠాలు ఏర్పడ్డవి. మితవాద శక్తుల బలం పెరగడంతో నాయకత్వంలో వైరుధ్యాలు ప్రబలాయి. నెహ్రూ విధానాలను గట్టిగాసమర్థించే శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు బొంబాయిలో సీటు నిరాకరించబడటం యిందుకు ఒక ఉదాహరణ అని మరో సోవియట్ పత్రిక రాసింది.

మైసూరులో జనకాంగ్రెస్ ఏర్పాటు

బెంగుళూరు, జనవరి 7

మైసూరు రాష్ట్రంలో కూడా నిన్న, కాంగ్రెసుకు పోటీగా జనకాంగ్రెస్ అనే సంస్థ ఆవిష్కారం పొందింది

శ్రీ హెచ్. యం. చెన్నబసప్ప, శ్రీ కె. యస్. పాటిల్ (వీరిద్దరూ మాజీమంత్రులు. శ్రీ ఆవాలరెడ్డిఅనే శాసనసభ్యుడు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యిచ్చి యీ కొత్తసంస్థను స్థాపించారు.

కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల విశ్వాసం గలవారంతా తమతో చేరి కాంగ్రెస్‌ను క్షాళనం చేయాలని వారు తమ తోటి కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌పార్టీ అధికార కుమ్ములాటలకు ఆలవాలమైంది. నిజాయితీ పరులకు అందులో స్థానం లేకుండా పోయింది అని వారు తమ సంయుక్త ప్రకటనలో చెప్పారు.

కంకి-కొడవలి



కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల గుర్తు

వియత్నామ్‌లో అమెరికాకు 'ఘోరపరాజయం' తప్పదు

ఫ్రెంచి కమ్యూనిస్టు మహాసభలో ఉత్తర వియత్నామ్ నాయకుని హెచ్చరిక

పారిస్, జనవరి 5

వియత్నామ్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ దురాక్రమణ యుద్ధాన్ని తీవ్రతరం చేసే కొలదీ, వారు మరిన్ని ఘోర పరాజయాలు పొందక తప్పదని ఉత్తర వియత్నామ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఎన్‌గుయెన్ వాన్‌ట్రాన్ నేడు ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం ప్రకటించిన,నాలుగు అంశాలు, దక్షిణ వియత్నామ్ జాతీయ విముక్తి సంఘటన జారీచేసిన అయిదు అంశాల కార్యక్రమం ప్రాతిపదికపై వియత్నామ్ సమస్యను పరిష్కరించాలని తమ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదని ఉత్తర వియత్నామ్ భారీ పరిశ్రమల మంత్రియైన ఎన్‌గుయెన్ వాన్‌ట్రాన్ వివరించారు.

మరొక అమెరికన్ విమానం కూల్చివేత

కూలిన శత్రువిమానాలసంఖ్య 1626 కి పెరుగుదల

హాంగ్‌కాంగ్, జనవరి 6

ఉత్తర వియత్నాంపై దాడిచేయడానికి వచ్చిన అమెరికన్ విమానాలలో ఒక దానిని హానోయ్ సైనిక దళాలు నిన్న థాన్‌హోవా రాష్ట్రంలో కూల్చివేసినవని, అమెరికన్ వైమానికుడు ఖైదీగా చిక్కాడని ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

దీనితో ఉత్తర వియత్నాం భూభాగంపై ఇంతవరకు కూల్చివేసిన అమెరికన్ విమానాల సంఖ్య 1626 కి పెరిగింది.

రొడీషియాపై అమెరికా ఆర్థిక ఆంక్షలు

జాన్సన్ ఉత్తర్వు

వాషింగ్టన్, జనవరి 5

రొడీషియాపై ఆర్థిక ఆంక్షలు విధిస్తూ నేడు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ ఆంక్షలు విధించాలని ఐరాస తన సభ్య దేశాలను ఆదేశిస్తూ తీర్మానించిన సంగతి 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

జాన్సన్ నేడు జారీ చేసిన ఉత్తర్వుతో రొడీషియా, అమెరికా దేశాలమధ్య ఎగుమతి, దిగుమతుల వ్యాపారం పూర్తిగా నిలిచి పోతుంది.

విల్సన్ మంత్రివర్గం

(1 వ పేజీ తరువాయి)

కూటమి సంబంధాల మంత్రిగా నియమించారు. విదేశాంగ మంత్రి జార్జ్‌బ్రౌన్ ఆధిపత్యాన ఈ కొత్త మంత్రివర్గం పని చేస్తుంది.

జార్జిథామ్సన్ ఉప విదేశాంగ మంత్రిగా వుంటారు. రక్షణ మంత్రిత్వ శాఖలోకూడా విల్సన్ కొన్ని మార్పులు తలపెట్టారు. వైమానిక, నావల మంత్రిత్వ శాఖలను రద్దు చేయడానికి ఆయన నిర్ణయించు కొన్నారు.

వియత్కాంగ్ గెరిల్లాలదాడి

(1 వ పేజీ తరువాయి)

రికా విమానాలను దగ్ధ పటలం కావించాయి.

భారీ మోర్టార్లతో తూటాల వర్షాన్ని కురిపిస్తూ, విముక్తి ఐక్య సంఘటన దళాలు దాడి జరిపాయని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇదిలా వుండగా జాతీయ విముక్తి దళాలు నిన్న పలు ప్రాంతాలలో ఒకేసారి దాడులు జరిపి, ప్రభుత్వ సైన్యాలకు తీవ్ర నష్టాలను కల్గించినట్లు దక్షిణ వియత్నాం కీలుబొమ్మ సైనిక ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

సైగాన్‌కు ఉత్తరంగా 45 మైళ్ళదూరంలో వున్న బిన్‌డుంగ్ రాష్ట్రంలోని పోలీసు సిబ్బంది కేంద్రంపై హఠాత్తుగా దాడి జరిపి ఒక మోస్తరు నష్టం కల్గించారని ఆయన అన్నారు.

హోరానఘియా రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో నిన్న ఒకేకాలంలో జాతీయ విముక్తి దళాలు ప్రభుత్వ సేనలపై దాడులుజరిపాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి చెందిన ఒక ప్రాంతీయ దళం తీవ్ర నష్టానికి గురైనట్లు ఆయన చెప్పారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 350 మైళ్ళ దూరంలోని కాన్‌కిన్‌వద్దగల ప్రాంతీయ దళాలపై జాతీయ విముక్తి సేనలు జరిపిన దాడి నాల్గవదిగా ఆయన పేర్కొన్నారు. ఈఘర్షణలో ప్రభుత్వసేనలకు 'ఒక మోస్తరు నష్టం' వాటిల్లిందని ఆయన చెప్పారు. మెకాంగ్‌డెల్టా ప్రాంతంలో కూడా ఒకటి రెండు చోట్ల విముక్తి దళాలు దాడులు జరిపి ప్రభుత్వ సేనలకు తేలికపాటి నష్టాలు చేకూర్చాయని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాంలో జరిగిగిన ఆకాశ యుద్ధంలో నిన్న రెండు మిగ్ విమానాలను తమ ఫాంటమ్ జట్‌విమానాలుకూల్చివేశాయని అమెరికా సైనికాధికారి ఒకరు ప్రకటించారు

తమకు చెందిన రెండు విమానాలలో నిన్న ఒక దానిని మొన్న ఒకదానిని ఉత్తర వియత్నాం సైనికులు కూల్చివేశారని ఆయన అన్నారు.

రక్షణ కార్యకలాపాల నిమిత్తం 1967 సంవత్సరంలో 137 మిలియన్ల స్టర్లింగ్‌లను ఖర్చుపెట్టటానికి దక్షిణ వియత్నామ్ కీలుబొమ్మ ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు కొత్త బడ్జెట్ ప్రతిపాదనల వల్ల తెలియ వచ్చింది. ఈ మొత్తం గత సంవత్సరం కంటె 20 శాతం అధికంగా వుంటుంది,

---

మద్రాసు, జనవరి 7

స్పెయిన్‌లోని భారత రాయబారి, జయపూర్ మహారాణా ఉద్యోగ విరమణ చేసి రాజకీయాల్లోకి ప్రవేశించ బోవటంలేదు అని విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

కొద్ది రోజులుగా ఈయన సెలవు మీద భారత దేశానికి వచ్చారు.

ధరల స్థిరీకరణ విషయంలో ప్రధానమంత్రి శుష్కప్రియాలు

మద్రాసు బహిరంగసభలో ప్రతిపక్షాలపై విసుర్లు

మద్రాసు, జనవరి 6

"ధరల పెరుగుదల ప్రభుత్వానికి చాలా ఆందోళన కల్గిస్తూందనీ, ప్రజలకు ముఖ్యంగా తన సోదరీమణులైన గృహిణులకు ఈ విషయంలో తన అపారమైన సానుభూతి తెలుపుతున్నాననీ, ధరలు తగ్గించడానికి,ఉత్పత్తిని పెంచడం ఒకటే మార్గమనీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

అయితే, అదే ప్రసంగంలో గత రెండు మూడు సంవత్సరాలుగా అనావృష్టి సంభవించినప్పటికీ, వ్యవసాయ రంగంతోసహా అన్ని రంగాలలో ఉత్పత్తి పెరిగిందని శ్రీమతి ఇందిరాగాంధి ఒకవైపు అంటూనే "ఇవి ఏమాత్రం సరిపోవని" మరొకవైపున అన్నారు. జనాభా పెరుగుదల కనుగుణ్యంగా ఆహారోత్పత్తి పెరగడం లేదన్నారు.

అధిక ధరల సమస్యను దౌర్జన్య కాండ ద్వారా పరిష్కరించాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నట్లు శ్రీమతి ఇందిరా గాంధి ఆరోపిస్తూ ఇటువంటి పద్ధతుల వలన పరిస్థితులు మరింత విషమిస్తాయని అన్నారు.

దేశ స్వాతంత్ర్యం సంపాదించే సమయానికి చాలాకొద్ది మంది ధనికులు,ఎక్కువ సంఖ్యతో పేదలుఉండేవారనీ, కానియిప్పుడు ఆనాటి కంటె ఈనాడు ఎక్కువ సంఖ్యలో ప్రజలు తండ్రుల కాలంలో ఎన్నడూ కలలో కూడా ఊహించని విషయాలను నేడు అనుభవించుతున్నారని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

"దారిద్ర్యం చాలా పెద్ద సమస్య. దీనిని వేళ్ళతో సహా పెకలించడానికి ప్రయత్నిస్తున్నాం. దారిద్ర్య సమస్య, వెనుకబడిన తనం, పరిష్కారమైతే అన్నిసమస్యలు పరిష్కారమైపోతాయి" అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ కామరాజ్ మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధికి ప్రజలు పూర్తి తోడ్పాటునిచ్చి బలపరచాలన్నారు, కాంగ్రెస్‌లో ధనికులు సభ్యులుగా ఉండటాన్ని సమర్థించారు.

బంగారపు పనివారిచే శోకదినం

దేశవ్యాప్తంగా జనవరి 9 న

న్యూఢిల్లీ, జనవరి 6

గత సంవత్సరం నవంబరు 1 వ తేదీన బంగారు కంట్రోలును సవరించుతూ ప్రభుత్వం చేసినఉత్తర్వులవల్ల బంగారపుపని వారు అధికంగా కష్టాలను ఎదుర్కోవలసి వచ్చుటేగాక, ప్రభుత్వ యాజమాన్యాన్ని సైతం ప్రవేశపెట్టింది. వీటికి నిరసనగా జనవరి 9 తేదీన దేశంలోని బంగారపు పనివారందరూ 'శోకదినం' జరుపుతారని అఖిల భారత స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్‌దాసు తెలియజేశారు.

సెప్టెంబరు 2 వ తేదీన ప్రధానమంత్రి పార్లమెంటులో బంగారు కంట్రోలు సవరణల విషయంపైచేసిన ప్రకటన పూర్తిగా విరుద్ధమైనదని ఆయన అన్నారు.

దేశంలోని బంగారపు పనివారందరూ పని చేయటానికి స్వేచ్ఛ కలిగిస్తామని ఇందిరా గాంధి హామీ ఇచ్చినందువలన సెప్టెంబరు నెలలో దేశవ్యాప్తంగా నిర్వహించాలనుకున్న ఆందోళనలు ఉపసంహరించుకున్నామని శ్రీ దాసు చెప్పారు.

కాని నవంబరు 1న ప్రభుత్వం చేసిన ప్రకటన బంగారపు పని వారిని నిరుత్సాహపరిచినందున తిరిగి శోకదినం జరపనున్నామని అన్నారు.

బంగారు కంట్రోలు ఉత్తర్వులపై బంగారు పనివారు దేశవ్యాపితంగా ఉద్యమం తీసుకుంటారని ఆయన చెప్పారు.

ఈ నాల్గవ సంవత్సర ఆందోళనలో బంగారపు పనివారు, పని కంట్రోలును ఉపసంహరించాలి, పనివారిపైనున్న కంట్రోలును రద్దుచేయాలని. బంగారు కంట్రోలును రద్దుచేయాలనే నినాదాలు చేయనున్నారని ఆయన చెప్పారు.

'ఏప్రిల్ తర్వాతనే ఉద్యోగుల కోర్కెల పరిశీలన'

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి తాత్సారం

హైదరాబాద్, జనవరి 6

ఏప్రిల్ నెలాఖరు తర్వాత మాత్రమే రాష్ట్రంలోని ఎన్. జి. వో.ల కోర్కెల విషయమై ఆలోచిస్తామని రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడిక్కడ చెప్పారు.

హైదరాబాద్‌జిల్లాలోని మర్పల్లివద్ద కందసారి చక్కెర ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ నిన్న ఎన్. జి. వో.లు విజయవంతంగా నిర్వహించిన పని నిలుపుదల ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ పై విధంగా చెప్పారు.

ధరలు పెరుగుదలవల్ల ఉద్యోగుల భత్యాలను పెంచవలసిన అవసరం ఏర్పడిందని. అయితే ప్రభుత్వం డబ్బులేక కటకట పడుతున్న దృష్ట్యా. ప్రస్తుతానికి ఉద్యోగులకు వెసులుబాటు కల్గించలేక పోతున్నామని ఆయన అన్నారు.

ఎన్. జి. వోలు పని నిలుపుదల

పార్వతీపురం

పార్వతీపురం, జనవరి 6

రాష్ట్రసంయుక్త కార్యాచరణ సంఘం పిలుపు ననుసరించి పార్వతీపురం తాలూకాలోని 1568 మంది ఉద్యోగులు జనవరి 5 వ తేదీన పని నిలుపుదల ఉద్యమంలో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు సభజరిపారు.

చోడవరం

చోడవరం, జనవరి 6

చోడవరం తాలూకాలోని 355 మంది యన్. జీ. ఓలు, 86 మంది నాల్గవతరగతి ఉద్యోగులు 799 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, 75 మంది వర్క్‌చార్జ్‌డు వారు జనవరి 5 వ తేదీన పని నిలుపుదల ఉద్యమంలో పాల్గొన్నారు. 250 మంది మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులు సైతం క్విట్ వర్క్ నోటీసులను అధికారులకు అందచేశారు.

పాఠశాలలు, కోర్టులు, ప్రభుత్వ ఖజానా తదితర కార్యాలయాలన్నీ మూతవేయబడినవి. డ్రైవర్లందరూ ఈఉద్యమంలో పాల్గొన్నందువలన ఏ ఒక్క ప్రభుత్వ వాహనమూ సంచరింపలేదు.

సాయంత్రం కస్తూరిబాయి పార్కులో బహిరంగసభ జరిగింది. అనేకమంది వక్తలు ప్రసంగించారు.

ఇదేరకమైన కార్యక్రమం మాడుగుల, రావికమతం, ఓటపాడులోకూడా [illegible] జరిగింది.

విశాలాంధ్ర

కాంగ్రెసును ఓడించేందుకు ముందుకు సాగిరండి

1967 సం॥లో భారతప్రజల కర్తవ్యమిదేనని శ్రీ భూపేష్‌గుప్త వివరణ

ఈ నూతన సంవత్సరం నాల్గవ సార్వత్రిక ఎన్నికలు జరిగే సంవత్సరం మనం కలలుగనే నూతన భారతదేశావిష్కరణకు అది నాందీ వాచకం పలుకుతుందా, ఎన్నికల ఫలితాలపై దీనికి జవాబు ఉంటుంది వచ్చేకొలదివారాలలో మనంచేసే పనిపై ఆధారపడి ఆ ఫలితాలుంటాయి.

ప్రతి సార్వత్రిక ఎన్నికలూ గొప్ప ప్రాముఖ్యంగల ఘటనయే. ఈ ఫిబ్రవరిలో జరిగే ఎన్నికలకు ప్రత్యేకంగా ప్రాముఖ్యత వుంది. స్వతంత్ర భారతదేశంలో క్లిష్టదశలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. పాలకవర్గ పార్టీయైన కాంగ్రెస్ క్షీణించిపోయింది. [illegible] లేనంతగా నైతిక పతనం చెందింది. బ్రిటిష్ వాళ్ళతో మనమంతా పోరాడుతున్న ఆ నాటి కాంగ్రెస్‌తో పోల్చితే నేటికాంగ్రెస్ నాయకత్వం ఒకవ్యంగ్య చిత్రం మాత్రమే. అన్నిటికన్న అధ్వాన్నమైన విషయం [illegible] సామ్రాజ్యవాదులతోగల సంబంధాలను ఒక్కొకటిగా అది [illegible] తెంచుకొంటున్నది.

తీవ్రమైన మార్పులని దేశం ఆక్రోశించుతున్నది. బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో పోరాడి, బానిసత్వం వలన అవశేషాలన్నిటినీ తుడిచి పెడతామని శపథంచేసి, ఆనాడు భారత దేశం తల యెత్తింది.

అమెరికా సామ్రాజ్యవాదం తెస్తున్న నయావలసవాద ఒత్తిడికి నేడు కాంగ్రెసు పాలకులు నడుం విరిగిన వాళ్ళలా లొంగిపోతున్నారు. మన జాతీయ ప్రయోజనాలను ఏమాత్రం లక్ష్యపెట్టకుండా వారు, అమెరికా ఆజ్ఞలకు దాసోహమని రూపాయి విలువను తగ్గించారు.

ప్రకృతి సంపదా, జనసాంద్రతా పుష్కలంగా ఉన్న మన దేశాన్ని ఆహారంకోసం సైతం బజారునపడి అమెరికనపై ఆధారపడే స్థితికి తీసుకువచ్చారు. భారతీయులు ఎన్ని గ్రాముల ఆహారం తినాలి? అసలు తినాలా లేదా అనేది అమెరికన్లు నిర్ణయించే స్థితికి తీసుకువచ్చారు, కాంగ్రెసు సిగ్గుపడవలసిన విషయం ఇది.

స్వాతంత్ర్యం వచ్చేసరికి మన స్టెర్లింగ్ (విదేశీమారకద్రవ్య) నిల్వలు రు. 1500 కోట్లదాకా ఉన్నాయి. 1947 ఆగస్టు 15 నాటికి బ్రిటన్ మనకు ఇవ్వవలసిన బాకీ అది. ఈనాడు నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలోకల్లా భారతదేశం ప్రపంచంలో ఎక్కువ అప్పులున్న దేశం.

అప్పులు పెరిగాయి

మన విదేశీ ఋణాలు దాదాపు రు 5000 కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం మనదేశ జాతీయాదాయంలో మూడవవంతుకు కొంచెం తక్కువగా ఉంది ఈమొత్తం. 1966 జూన్ 6వ తేదీన ఒక్క కలంపోటుతో, అంటే, రూపాయి విలువ తగ్గించడంతో మన విదేశ ఋణాలను రు 1389 కోట్లు పెంచారు.

అలా చేయడానికి వాళ్ళెవరు? వాళ్ళకా హక్కు ఎవరిచ్చారు? అది ద్రోహ చింతతో కూడిన మనస్తత్వం తప్ప మరేమీ కాదు. దేశానికి పార్లమెంటుకూ తెలియకుండా చేసిన, అమెరికన్లతో లాలూచీపడి సాగించిన ఈ ద్రోహచర్య దుష్పరిణామాలిప్పుడే మన ఆర్థిక విధానంపై పడుతున్నాయి భారత దేశాన్ని మూలుగుపడకూ పీల్చి పిప్పిచేశారు. దాని భవిష్యత్తు అంధకార బంధురంగా ఉంది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చేసిన నేరాలలోకల్ల తీవ్రమైన ఈ ఒక్క నేరానికే కాంగ్రెసుపాలకుల ముఠానంతనూ విచారించి గుణపాఠం నేర్పేశిక్ష విధించాలి కాని ఏమాత్రం సిగ్గుగాని, బాధగాని లేకుండా కాంగ్రెస్ నాయకులు వోట్లు అడగడానికి సాహసించుతున్నారు.

నిర్మొగమాటంగా చెప్పాలంటే ఇది దేశానికి అవమానకరం. రూకవిలువ తగ్గింపు ద్రోహం అనేక చిన్నా పెద్దా ద్రోహాల పరంపర నుండి తల యెత్తినదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి సామ్రాజ్యవాదులను భారతీయ గుత్తవ్యాపారులను వేటాడే స్థలంగా మన జాతీయ ఆర్థిక విధానాన్ని కాంగ్రెసు ప్రభుత్వం చేసింది. స్వయంశక్తిపై ఆధారపడటం ఆర్థిక స్వాతంత్ర్యం అని మనం పెట్టుకొన్న ఆశలపై అది దారుణమైన దెబ్బ కొట్టింది.

1948 సంవత్సరం మధ్యభాగంలో, భారతీయ గుత్తవ్యాపారులతో నిండిన ప్రయివేటు రంగంలో విదేశ ప్రత్యక్ష పెట్టుబడులు రు 255 కోట్లకు తగ్గిపోయాయి. ఈ దేశంలోని బ్రిటిష్ పత్తిమిల్లులు, స్వాతంత్ర్యం వచ్చిన మొదటి నెలల్లో తమ పెట్టుబడిని చాలా భాగాన్ని తరలించుకుపోయాయి.

విదేశీయులను సంతృప్తిపరచే విధానం

స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ చేసిన ప్రకటనలను బట్టి [illegible] కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు విదేశీ పెట్టుబడిని వారు అనుమతించరని భావించారు. కాని ఆ తర్వాత కాంగ్రెస్ చేసిందేమిటి?

స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రతిజ్ఞ చేసిన మాటలన్నిటినీ [illegible] ప్రభుత్వం మరిచిపోయింది. [illegible] బ్రిటిష్, [illegible] విదేశీ పెట్టుబడులు రక్షించడమే గాక, వాటినింకా అనేకరెట్లు [illegible] నూతన [illegible] అనుమతించింది [illegible] సార్వత్రిక ఎన్నికల తర్వాత అలాంటి [illegible] కాంగ్రెస్ పాలకులు [illegible] ప్రకటన [illegible] చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు అమెరికా, బ్రిటిష్ [illegible].

అందువల్ల ఇప్పుడు [illegible] ప్రయివేటు [illegible] పెట్టుబడులు (బ్యాంకులను మినహాయించి) రు [illegible] కోట్లదాకా ఉన్నాయి.

అమెరికా లెక్కల ప్రకారమే లాభాలు, డివిడెండులు, రాయల్టీలు, సాంకేతిక పరిజ్ఞానం మొదలైనవాటి పేరుతో 1961-65 లో భారతదేశం నుంచి తరలింపబడిన మొత్తం రు. 524½ కోట్లు. మనదేశసంపద ఇంకా అనేకమార్గాలలో పోతూనేవుంది. కాని వీటిని పై లెక్కలలో చూపలేదు. ఉదాహరణకు నౌకాయానం, ఇంతేగాక దిగుమతులను తక్కువ చూపుతూ ఎగుమతులను ఎక్కువ చూపుతూ దొంగ లెక్కలు. ఇతర నేరాల గురించి ఇక్కడ చెప్పలేము.

కాంగ్రెస్ రాజ్యంలో నాలుగా విదేశీదోపిడీ రు 100 కోట్లకు తక్కువగా లేదు. గత శతాబ్దంలో భారత దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు గావించిన "మహాదోపిడీ" — అని ఎంతోగొప్పగా చెప్పుకొన్న దోపిడీ ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతూనేవుంది

భారతీయులపనులను ఈవిధంగా దారుణంగా కొల్లగొట్టడానికి వీలుగా కాంగ్రెసు ప్రభుత్వం, అమెరికా, బ్రిటిష్, పశ్చిమ జర్మనీ గుత్తవ్యాపారులకు భారతదేశంలోని టాటాలు బిర్లాలు మొదలైన వారికీ మధ్య "భాగస్వామ్యం ఒడంబడిక"లను చేసుకోడానికి అనుమతించింది. అలాంటి ఒడంబడికలు 2000 జరిగాయి.

ఈ అపవిత్రమైన ఒడంబడికలను [illegible] జగత్‌సేఠ్. ద్రోహియైన ఈ ధనిక వ్యాపారి వ్యక్తిగత లాభాలకోసం బ్రిటిష్ వలస వాదులకు జాతీయ ముఖ్య ప్రయోజనాలను అమ్మివేశాడు.

పెద్ద దోపిడీ

సామ్రాజ్యవాదులకు, భారతీయ గుత్త వ్యాపారులకు మధ్య సంబంధాలను కాంగ్రెస్ నాయకులు వృద్ధి చేయడమే కాక, వాటిని ఆశీర్వదిస్తున్నారు. దీని అర్థం మన ఆర్థిక విధానాన్ని ఎట్టి అదుపు లేకుండా దోపిడీ చేయడమనే [illegible]. ఇది మన స్వాతంత్ర్యానికేకాక, ఏమాత్రం స్వల్పంగా ప్రజాతంత్రం ఉన్న దానికి కూడా తప్పక ప్రమాదమే. అవమానకరమూ ప్రమాదకరమూ ఐన అమెరికా నయావలసవాద ప్రవాహం ఇది.

కాంగ్రెస్‌నాయకులు సోషలిజం గురించి ప్రమాణాలు చేస్తుంటారు.

శ్రీ భూపేష్‌గుప్త

సోషలిజం అంటే వారికి అర్థం అసలు తెలియకపోయైనా పోవాలి లేదా తాము చెప్పేదాన్ని అసలు ఆచరించాలనే ఉద్దేశ్యమైనా లేకపోవాలి ప్రజానీకాన్ని మోసం చేయడానికి ఉత్త దబాయింపూ, వాగాడంబరమూ ఐనా కావాలి తాము అధికారంలో ఉండటానికి ఈ మహానినాదాన్ని వాళ్ళు దొంగిలించారు పెట్టుబడిదారీ విధానం ఎంత అప్రతిష్ఠ పాలైందంటే, పెట్టుబడిదారీవర్గానికి కుళ్ళిపోయిన తమ సిద్ధాంతాన్ని బహిరంగంగా తమదేనని చెప్పగలిగే ధైర్యం లేకుండాపోయింది

కాంగ్రెస్ నాయకత్వ దగాకోరుతనం ఎవరినీ మోసపుచ్చలేదు. కాంగ్రెసు అనుయాయులలో జన సామాన్యంలో ఉన్న సోషలిస్టు మనోభావాలను వాడుకొని పెట్టుబడిదారీవర్గానికి సేవచేయించుకొంటున్నారు.

రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ సాగించిన దుష్పరిపాలనలో కాంగ్రెస్‌పార్టీ [illegible] కల్తీలేని పెట్టుబడిదారీ విధానం. కార్మిక ప్రజలకు, వాస్తవానికి యావత్ దేశానికే నష్టం కలిగించి బడా పెట్టుబడిదారీవర్గాన్ని అది సంతృప్తిపరచి, బలిసేటట్టు చేసింది.

ప్రభుత్వం నియమించిన గుత్తవ్యాపార పరిశీలనా సంఘం [illegible] చేసిన నివేదికలో కూడా ఈ క్రింది విషయం అంగీకరించబడింది. 75 అగ్రవ్యాపారకుటుంబాలు–టాటాలు, బిర్లాలు మొదలైనవారు–మన ఆర్థిక [illegible] ఇది మనదేశానికి శాశ్వతంగా సిగ్గుచేటైన విషయం.

గుత్త పెట్టుబడిదారీ వ్యాపారులు చాలా కీలకమైన 1536 పరిశ్రమలపై ఆధిపత్యం వహించి ఉన్నారు. వాటిపెట్టుబడి పెట్టించిన మూల ధనం రు. 646 కోట్ల 32 లక్షలు. వాటి ఆస్తుల విలువ రు.2606 కోట్లు వీరి కుటుంబాన టాటాలు బిర్లాలు మొదలైన మరీ పెద్ద గుత్తపెట్టుబడిదారీ వ్యాపారాలున్నాయి. వీరి అధీనంలో 204 పరిశ్రమలున్నాయి. (టాటాలకు 53, బిర్లాలకు 151) వాటి ఆస్తి విలువ రు 656 కోట్లు గత దశాబ్దంలోని పారిశ్రామిక లాభాలను మొత్తంగా చూస్తే, దాదాపు నాలు రెట్లకు పెరిగింది.

సంపద కేంద్రీకరణకు మరో ఉదాహరణ బ్యాంకులిచ్చే అప్పులు చూస్తే తెలుస్తుంది గుత్తవ్యాపారాలకు 650 ఖాతాలున్నాయి ఇవి మొత్తం బ్యాంకులిచ్చిన ఋణాలలో మూడింట రెండువంతులు ఈ విషయాన్ని ప్రణాళికామంత్రి అశోక మెహతా 1966 ఫిబ్రవరిలో సాగర్ యూనివర్సిటీలో ఇచ్చిన ఉపన్యాసంలో వెల్లడి చేశారు.

ఇదంతా అధికార అంకెలు మాత్రమే. రహస్యంగా సంపాదించే అపార ఆస్తుల విషయం ఇందులోలేదు. గుప్తధన రహస్య సామ్రాజ్యం నిర్మించింది కాంగ్రెస్!

గుత్తవ్యాపారులు [illegible] కోట్లకొలది రూపాయలను ఎన్నికలలో ఖర్చుపెడుతున్నారు: పాలకవర్గ పార్టీ ఎన్నికల నిధికి విరాళాలిస్తున్నారు.

కంపెనీల విరాళాల గురించి తాజాగా అధికారరీత్యా ప్రకటించిన లెక్కలనే తీసుకోండి 1961 ఆగస్టు 1 కీ 1966 సెప్టెంబరు 15 కీ మధ్య అలాంటి విరాళాలు మొత్తం రు 1,26,98,245 ఇందులో కాంగ్రెసుకు రు 1,09,60,365 లభించగా, స్వతంత్రపార్టీకి రు. 15,99,425. లభించాయి ఈ విషయాన్ని లోక్‌సభలో ఆర్థికమంత్రి 1966 నవంబర్ 15న వెల్లడిచేశారు

ఇటీవల బడా వ్యాపారులు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెసు నాయకుడు ఐన సి. బి. గుప్తాకు ఆయన 65వ జన్మదినోత్సవ సందర్భంగా రు. 65 లక్షలిచ్చారు. కాంగ్రెసుకు ఎన్నికల్లో విజయం పొందితే [illegible] ఈయన తిరిగి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా వస్తారని అందరికీ తెలిసిన విషయమే.

వచ్చే జనరల్ ఎన్నికలకు బడా పెట్టుబడిదారులు కాంగ్రెస్ బొక్కసాలను ఇదివరలో ఎన్నడూ లేనంతగా నింపుతున్నారు. గుత్త వ్యాపారులు తమ కుటుంబ సభ్యులతోనూ, తమ తొత్తులతోను కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను నింపారు.

అజయ్ ముఖర్జీ కృష్ణమీనన్ లాంటి వారు. పతితులూ కాంగ్రెస్ నుంచి బయటకు వెళ్ళిపోవలసిరాగా గుత్త వ్యాపారులు ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్‌లోకి చేరుతున్నారు. కామరాజ్, ఇందిరాగాంధీలు వ్యక్తిపరిశాలాలను పట్టివేస్తూ ఉండగా ఎస్. కె. పాటిల్, అతుల్యఘోష్‌లాంటి వాళ్ళద్వారా సంస్థ నిర్మాణాన్ని ప్రత్యక్షంగా గుత్త వ్యాపారులు తమ చేతుల్లోకి తీసుకొంటున్నారు.

కాంగ్రెస్ అత్యున్నతవర్గానికీ కాంగ్రెస్ మంత్రివర్గాలకూ వారి ఉన్నతాధికారులకూ పారిశ్రామిక అధిపతులతో, పెద్దకంట్రాక్టర్లతో, వర్తకవ్యాపారులతో, ఉన్న గాఢమైన సంబంధాల వల్ల అవినీతి ఉన్నతస్థాయిలలోనే తలయెత్తుతుంది.

అవినీతి

గతఎన్నికలనాటికీ ఈకాలానికీ మధ్య కనీసం కాంగ్రెసుప్రభుత్వం తాలూకు ఐదుగురు ముఖ్యమంత్రులు అధికారవర్గాలుదర్యాప్తు చేసిన లంచగొండి తనం కేసులలో నిందితులయారు, అవమానాలపాలయ్యారు, వారు ప్రతాప్‌సింగ్ కైరాన్, బక్షీగులామ్ మహమ్మద్, ఆర్. శంకర్, బిజూ పట్నాయక్, బి.ఎన్. మిత్రాలు. అలాంటి ముఖ్యమంత్రులను ఉత్పత్తి చేసే కాంగ్రెసు రాజ్యం గురించి ఏమనుకోవాలి!

బడా వ్యాపారులతోటి ఈ సంబంధాల వల్లనే ముంద్రా కుంభకోణం, ధర్మతేజ జయంతి షిప్పింగ్ కంపెనీ మోసాలు, [illegible] అమీన్‌చంద్ ప్యారేలాల్ వ్యవహారం, రామ్ రతన్‌గుప్తాకు [illegible]–మొదలైన దగాకోరుతనాలన్నీ వీటి ఫలితంగానే జరిగాయి. ఈ అవినీతి చర్యల నేరాలవెనుక కాంగ్రెస్‌మంత్రులున్నారు. ఐతే అందుకొందరిని ఇప్పటికే బట్టబయలు చేశారు ఐతేమరికొందరిని బహిరంగంగా పేర్కొనలేదు.

కాంగ్రెసు దుష్పరిపాలన అవినీతి రొచ్చు గుంటగా తయారైంది. ఈ అవినీతికిమూలం కాంగ్రెస్ నాయకత్వం పైతరగతులలోనే తప్పనిసరిగా కనుపిస్తున్నది.

గ్రామసీమల్లో, కాంగ్రెస్ భూస్వాములతో గ్రామీణ ధనికులలోకల్లా చెత్త వ్యక్తులతో బాహాటంగా మైత్రి కలిపింది. కాంగ్రెస్ అధికారానికి గ్రామాలలో పునాది నిజానికి వీరే అవుతున్నారు.

వారి కనుకూలంగా ఉండి–అందుకు బదులుగా వారి డబ్బును దుష్టమద్దతును పొందడానికిగాను–కాంగ్రెస్ తీవ్రమైన వ్యవసాయ సంస్కరణలను కొనసాగించడానికి నిరాకరించుతున్నది. దున్నేవారికి భూమిఇవ్వ నిరాకరించుతున్నది. వాస్తవానికి ఈ దోపిడీవార్లకు సేవ చేయడానికై కాంగ్రెస్ ప్రభుత్వం తాను ప్రవేశపెట్టి గరిష్ట పరిమితి కమతాలచట్టం. ఇతర భూసంస్కరణలను అమలు పరచకుండా ఒక పథకం ప్రకారం ద్రోహంచేశారు.

ఆహార సంక్షోభం

దీర్ఘకాలికంగా నిరంతర ఆహారసంక్షోభం అమెరికా ఆహార పదార్థాలపైన ఆధారపడటమూ, సంభవించింది. భారత దేశం స్వాతంత్ర్యం పొందిననాటినుండీ. దాదాపు 7 కోట్ల టన్నుల ఆహార పదార్థాలను దిగుమతి చేసుకుంది. దీనికిగాను మన దేశం రు. 2500 కోట్లకు పైగా చెల్లించవలసి వచ్చింది.

రూక విలువ తగ్గించిన తర్వాత పి. యల్. 480 పథకం క్రింద అమెరికా గోధుమ ఖరీదు 57½ శాతం పెరిగింది. గత సంవత్సరం రు. 300 కోట్లు చెల్లించాం. ఇపుడు అదే మొత్తానికి రు. 476 కోట్లు చెల్లించాలి. మనదేశాన్ని ఆకలి చావులతో మాడ్చడానికి

(మిగతా 4వ పేజీలో)


తలనొప్పులు, గొంతుపుండ్లు, జలుబు ఎప్పుడు
ఎందుకు బాధపడతారు?
నివారిన్
త్వరితంగా, సురక్షితంగా ఉపశమనం కలిగిస్తుంది.
రెండు బిళ్ళల ప్యాకెట్
10 పైసలు మాత్రమే
తయారీదారులు:
[illegible] ప్రైవేట్ లిమిటెడ్
[illegible]
మద్రాసు-2
[illegible]
[illegible] ఓరియంటల్ [illegible]
ఫార్మాస్యూటికల్స్ లి.
[illegible]
మద్రాసు-2

చైనా "సాంస్కృతిక విప్లవం" ఆంతర్యం

మావో విధానాలను విమర్శించే కమ్యూనిస్టుపార్టీ కమిటీలను నాయకులను అణచడానికి సృష్టించిన దళాలే రెడ్‌గార్డులు

చైనాలో పర్యటించిన సోవియట్ పౌరుని అనుభవాలు

ఐ. ఆంద్రోనోవ్

ఈసంవత్సరం జూన్ అక్టోబర్‌మాసాలలో రెండుసార్లు పెకింగ్‌లోని తెచియాంగ్ వీధిలోని కమ్యూనిస్టుపార్టీ కమిటీ కార్యాలయాల ముందు అలజడితో కూడిన ఘటనలను స్వయంగా నేను చూశాను. జూన్‌రెండవ తేదీన పెకింగ్ కమ్యూనిస్టు పార్టీ కమిటీ ప్రథమ కార్యదర్శి పెంగ్‌చెన్‌ను పార్టీకేంద్ర కమిటీ తొలగించింది." మావో సేటుంగ్ భావాలకు వ్యతిరేకంగా రహస్య చర్యలు" సాగించాడని ఆయనపైనేరం ఆరోపించింది, మరునాటిరోజున నూతన ప్రథమ కార్యదర్శిగా లీ హ్సూఫెంగ్‌ను నియమించింది. ఉత్తర చైనా బ్యూరో కేంద్రకమిటీకి ఈయనఅధిపతి పార్టీ కమిటీ సభ్యత్వం మార్చివేయబడింది. జూన్ నాలుగుతేదీన రాజధాని నలుమూలల నుండి తెచియాంగ్ వీధిసందా ప్రదర్శనలు జరిగాయి కొత్త కమిటీకి విశ్వాసం ప్రకటించుతూ ఈ ప్రదర్శనలు జరిపారు. పతాకాలూ ఎగురుతూ, నగారాలు మోగిస్తూ ఈ ప్రదర్శనలు జరిపారు. ఊరేగుతున్న ప్రతి శ్రేణీ చైర్మన్ మావో చిత్రపటాలను ధరించారు.

భవనంముందు కొత్త కమిటీ సభ్యులు [illegible] నిలబడ్డారు పెకింగ్ [illegible] నుండి, కార్యాలయాలనుండి వచ్చిన ప్రజా కొత్త నాయకులకు అభినందనలు తెలియజేసి "అపూర్వమైన విశ్వాసాన్ని" ప్రదర్శించారు. కేకలు వేస్తూ ఆనందోత్సాహాల్ని ప్రదర్శిస్తున్న ప్రజల నుండి త్రోవ చేసుకొని వెళ్ళిన నేను చూశాను. రెండు వారాలదాకా ఇలా విశ్వాస ప్రతిజ్ఞలు చేయడం ప్రదర్శనలూ కొనసాగాయి పెకింగ్‌పార్టీ కమిటీ పునర్నిర్మాణం "సాంస్కృతిక విప్లవంలో మావో సేటుంగ్ భావాలకు నూతన విజయం" అని పీపుల్స్ డెయిలీ వ్రాసింది.

నేను అక్టోబర్ మాసంలో పదిహేను రోజులు గడిపేప్పటికల్లా ఈ విశ్వాసప్రతిజ్ఞలు అన్నీ మరిచిపోయారు తెచియాంగ్‌వీధి పేరును ఇప్పుడు "తిరుగుబాటును ప్రోత్సహించే వీధి" అని పేరు పెట్టారు ఆ వీధినిండా పత్రాలు వెలిశాయి పార్టీకమిటీ భవనం ముందు భాగం అంతా కొత్త ప్రకటనలతో నిండిపోయింది. పెకింగ్ కమ్యూనిస్టుపార్టీ కమిటీపైన, దాని ప్రథమ కార్యదర్శి లీహ్సూఫెంగ్ (ఈయన్ని జూన్‌లోనే కొత్తగా ఎన్నుకొన్నారు.) పైనా దాడులు అందులో ప్రకటించారు. "రెడ్ గార్డుల" నినాదాలతో [illegible].

30 మీటర్ల పొడవుగల కాగితాలపై పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాసిన ప్రకటనలలో ఒకదానిలో లీహ్సూఫెంగ్‌కు వ్యతిరేకంగా 21 నేరాల జాబితా వుంది. పార్టీని యువకమ్యూనిస్టు సమితి కార్యకర్తలను అణచివేసి ఆయన చేసిన ప్రకటనలని చెప్పబడుతున్నవాటినుండి ఉల్లేఖించిన వాక్యాలు చాలావరకు వాటిలో ఉన్నాయి. కొన్నేళ్ళ క్రితం, లీ ఏమి చెప్పాడో ఎన్ని పనులు చేశాడో రెడ్‌గార్డులకు ఖచ్చితంగా తెలుసునంటే, చాలా విచిత్రంగా కనపడుతుంది. ఆఖరి [illegible] చేసిన ప్రకటనను బట్టి కొన్నాళ్ళను చూశాను. ఈమొదటి వాంగ్ కువాంగ్‌మీ, చైనా ప్రజారిపబ్లిక్ అధ్యక్షుడు లీషావ్‌చీ భార్య, ఆమె "దారుణ హింసాకాండ గావించిందనీ, "విప్లవ ప్రతీఘాతకురాలనీ" నేరం ఆరోపించారు, దీనికిఆధారం పెకింగ్‌లో వ్యక్తిగతంగా సాగించిన సంభాషణలట. "బట్టబయలు చేసే" ఇలాంటి "ప్రకటనల"ను మరికొన్నిటిని చదివిన తర్వాత ఈ "మావో యువకుల"ను [illegible] ఎక్కడెక్కడికి [illegible] ఏమేమిచేస్తున్నదీ [illegible] తోచింది "బట్టబయలుచేసే" ఈ యువకుల కలాపాన్ని నడిపించే పెద్దచెయ్యి ఏదో ఉంది. అయితే ఆ పెద్దవాడెవరు?

అసంఖ్యాకంగా ప్రదర్శింపబడుతున్న ఈ ప్రకటనలను చదువుతున్నప్పుడు ఒక ప్రశ్న తలయెత్తుతుంది. అనేకమంది పార్టీ నాయకుల ప్రభుత్వ నాయకుల భవిష్యత్తును నిర్ణయించే హక్కును, చైనా ప్రజలు, కార్మిక వర్గం, ఇతర వృత్తుల వారూ గాక ఈ కుర్రవారే ఎందుచేత? రాజకీయ జీవితంలో [illegible] అపరిపక్వమనస్కులైన "రెడ్‌గార్డు"లు, ప్రజలకు సంబంధించిన ముఖ్యవిషయాలను నిర్ణయించేందుకు ఎందుకు అనుమతిస్తున్నారు?

ఇటీవల చైనాలో నా పర్యటన సందర్భంలో ఈ ప్రశ్నలకు జవాబు కనుగొనడానికి ప్రయత్నించాను. [illegible] పెకింగ్‌గాక షాంఘై, నాంకింగ్, హాంగ్‌చౌలను సందర్శించాను. ప్రతిచోటా పెద్ద పెద్ద అక్షరాలతో ఈ ప్రకటనలే ఎదురయ్యాయి. చైనాగైడ్లు అనుమతించినప్పుడు మేము ప్రజలతో మాట్లాడాం.

'సాంస్కృతిక విప్లవం' వెనుక ఉన్న దెవరు?

పెకింగ్‌లో "రెడ్‌గార్డు"లను [illegible] నడుపుతున్నారనీ, [illegible] నాకు బోధపడింది. పెకింగ్ రైలు స్టేషన్‌లో [illegible] 'రెడ్ గార్డ్' నాయకుల [illegible] ప్రజారక్షణ [illegible] వ్యక్తి [illegible], [illegible] అనుమానించారు. వాస్తవానికి ఇటీవలి కాలంవరకూ పెకింగ్ "రెడ్‌గార్డు"ల కార్యాలయానికి ప్రజా రక్షణ భవనాన్ని ఉపయోగించుకొన్నారు,

పెద పెద్దగా ప్రదర్శనలు చేస్తున్నప్పుడు "రెడ్ గార్డు" సైనిక శకటాల్లో ప్రయాణం చేస్తారు. ప్రతి శకటంలోనూ యూనిఫారంలో [illegible] ఉంటారు [illegible] శ్రేణులు [illegible]. అనేకమంది 'రెడ్‌గార్డు'లకు [illegible] ఇచ్చారు. నవంబర్ 2వ తేదీన కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ, రాష్ట్ర సమితి "సైనిక నాయకత్వానికి లొంగి" ఉండవలసిందిగా "రెడ్‌గార్డు"లను ఆదేశించారు. చైనా సైన్యం ఇప్పుడు రక్షణ మంత్రి లిన్‌పియావో అధీనంలో ఉంది మావో సేటుంగును "రెడ్‌గార్డు"ల కమాండర్ ఇన్ చీఫ్ గానూ, లిన్ పియావోను డిప్యూటీ కమాండర్ ఇన్ చీఫ్ గానూ అధికార పూర్వకంగా పేర్కొంటున్నారు. "ఛైర్మన్ మావో సన్నిహిత సహచరుడని, మంచి శిష్యుడనీ' లిన్‌పియావోను పేర్కొంటూ ఉంటారు.

పార్టీ కేంద్రకమిటీ "సాంస్కృతిక విప్లవ గ్రూపుల" నుండి ఆదేశాలకోసం రాజధానిలో పార్టీ కేంద్ర కమిటీ కార్యాలయం వద్దకు రోజూ వేలాది 'రెడ్ గార్డు'లు గుంపులు గుంపులుగా వస్తారు. ఈ గ్రూపులకు అధిపతిగా చెన్‌పోటా, (పొలిట్‌బ్యూరో సభ్యుడు) ప్రథమ ఉపాధ్యక్షురాలుగా మావో సేటుంగ్ భార్య చియాంగ్‌చింగ్ ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు పొలిట్ బ్యూరో సభ్యులు కాంగ్‌షెంగ్ టావోచూ ఉన్నారు. ప్రజారక్షణ మంత్రిత్వశాఖలోని [illegible], సైనిక నాయకత్వంలోని ఇద్దరు ప్రతినిధులు ఉన్నారు

ఈనాడు "సాంస్కృతిక విప్లవం"గా పిలువబడిన ఆందోళన ప్రారంభం కాకముందే ప్రముఖ పార్టీ నాయకులు ఇటీవల సంవత్సరాలలో మావో చేసిన [illegible] ప్రయోగాలను ముఖ్యంగా "పెద్ద ముందంజను" ప్రజా కమ్యూన్లను ఖండించిన విషయాన్ని చైనా పత్రికలు దాచలేదు. మావో [illegible] విమర్శించడమే గాక, ఆయన రాజకీయ తాత్విక భావనలను గురించి ఎక్కువ సందేహాలను వెలిబుచ్చిన పార్టీ కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యుల సంఖ్య పెరుగుతున్నది. ఆసియా ఆఫ్రికాలలో పదే పదే చైనా విధానం ఓటమి చెందడం, ప్రపంచ రంగంలోనూ అంతర్జాతీయ కార్మిక ఉద్యమాలలోనూ చైనా రానురాను ఏకాకి కావడంవల్ల మావోసేటుంగ్ భావాలు సరియైనవేనా అనే సందేహం సహజంగా అనేకులలో కల్గింది.

ఈ మావోభావాలను అనుసరింపచేయడంవల్ల చైనా చాలానష్టాన్ని చెల్లించవలసివచ్చింది. పారిశ్రామిక, వ్యావసాయిక ఉత్పత్తి తగ్గిపోయింది. ఇప్పుడు దాదాపు 1957-58 స్థాయికి చేరింది. పెకింగ్, హాంగ్‌చౌల వద్ద ప్రజాకమ్యూన్లను మేము చూశాం. అక్కడి రైతులు అత్యంత దారిద్ర్యంతోను, క్రిక్కిరిసిన ఇండ్లలోను నివసించుతున్నారు. నాంకింగ్‌లో పెద్దఎరువుల ఉత్పత్తి కర్మాగారాన్ని మేము సందర్శించాం, అక్కడ నైపుణ్యంగల కార్మికుడు నెలకు 40 యువాన్లు సంపాదించుతున్నాడు. చైనాలో ఎక్కువగా ఉపయోగించే సైకిల్ ఖరీదు కనీసం 125 యువాన్లు, వాచీ ఖరీదు 100 యువాన్లు. [illegible] 341 [illegible] చైనా [illegible] 13వ [illegible] ఆహారపదార్థాలు నేటికి రేషన్ తప్పలేదు.

తను శక్తినంతా ఉత్పత్తికి వినియోగించాలని చైనా ప్రజలను అభ్యర్థించుతున్నారు. "కష్టాలకు భయపడక కూడదనీ త్యాగాలను ధైర్యంతో చేయాలనీ" మావోసేటుంగ్ బోధించుతున్నారని వారికి చెబుతున్నారు ప్రథమశ్రేణికి చెందిన కార్మికుడు తన ఉత్పత్తి కోటాను పూర్తిచేస్తే అతనికిచ్చే బోనస్ మావో సేటుంగ్ సూక్తులుగల పాకెట్ ఎడిషన్ పుస్తకం అని నాంకింగ్‌లో మాకు చెప్పారు. జీతంతో సెలవు దినాలు లేవు. కార్మికునకు జబ్బు చేస్తే అతడే డాక్టరుకు డబ్బు చెల్లించాలి వైద్య సౌకర్యాల స్థాయిని గురించి హాంగ్‌చౌ వద్ద "[illegible] ఎర్రగాఉంది" అనే పేరిట ఉన్న శానిటోరియం డైరెక్టరు లీ [illegible] చెప్పారు. ఈ శానిటోరియం క్షయ, కోశ వ్యాధులు, రక్తపుపోటు, కీళ్ళవాతం స్త్రీ గర్భాశయ వ్యాధులగురించి ప్రత్యేకత గలది, ఆ డైరెక్టరిలా చెప్పారు.

"మా రోగులలో ఎక్కువమంది అత్యంత మానసికావేదన (సెంటిమెంటలిజం) తో బాధపడుతున్నారు. చైర్మన్ మావో రచనతో ఈ వ్యాధిని అరికట్టాలి. ప్రతిరోజూ ఇక్కడి రోగులు చైర్మన్ మావో పుస్తకాలను చదువుతారు. దీనితో వారిలో ఆశావాదం రేకెత్తుతుంది. మందులు ముఖ్యమైనవేకాని రాజకీయాలకు ప్రథమ స్థానం ఇవ్వాలి."

పార్టీలోపల విమర్శను ఎదుర్కోవలసి రావడంవల్ల, పదే పదే చేసిన ఆర్థిక ప్రయోగాలకు శ్రామికప్రజలసపోర్టులభించనందునా, నేడు చైనానుపాలిస్తున్న నాయకులు సైన్యం పైన, [illegible] విద్యార్థులపైన ఆధార పడుతున్నారంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. మావోసేటుంగ్ భావాలను ఈ విద్యార్థులకు నూరిపోసి, చదువులను వాయిదా

(మిగతా 4వ పేజీలో)

A JOURNEY THROUGH SOVIET UNION
Subscription Campaign
COMPETITION 1967

Anyone collecting ten or more subscriptions will receive a gift of a Diary for 1967 along with a ball point pen through the authorised agent to whom subscription orders have been forwarded by the collector.

For particulars contact one of the authorised agents.

GIFT
12 - sheet multi-coloured calendar 1967. 2 Year and 3 Year subscribers will receive, in addition, calendar for 1968 and 1968, 1969 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

ADMARK

SUBSCRIBE NOW

	Subscription	
SOVIET UNION ILLUSTRATED MONTHLY	1 year	Rs. 6.75
	2 year	Rs. 10.00
	3 year	Rs. 13.50
	Single Copy	Rs. 0.75
SOVIET WOMAN MONTHLY MAGAZINE	1 year	Rs. 4.25
	2 year	Rs. 6.00
	3 year	Rs. 8.50
	Single Copy	Rs. 0.50
Moscow NEWS WEEKLY NEWS MAGAZINE	1 year	Rs. 4.50
	2 year	Rs. 7.00
	3 year	Rs. 9.00
	Single Copy	Rs. 0.10
Culture and LIFE CULTURAL MONTHLY	1 year	Rs. 6.00
	2 year	Rs. 9.00
	3 year	Rs. 12.00
	Single Copy	Rs. 0.60
soviet Film SCREEN MONTHLY	1 year	Rs. 7.00
	2 year	Rs. 11.00
	3 year	Rs. 14.00
	Single Copy	Rs. 0.75
INTERNATIONAL AFFAIRS FOREIGN AFFAIRS MONTHLY	1 year	Rs. 6.75
	2 year	Rs. 10.00
	3 year	Rs. 13.50
	Single Copy	Rs. 0.75
Sports in the USSR SPORTS MONTHLY	1 year	Rs. 4.00
	2 year	Rs. 6.00
	3 year	Rs. 8.00
	Single Copy	Rs. 0.25
New TIMES POLITICAL WEEKLY	1 year	Rs. 6.00
	2 year	Rs. 9.00
	3 year	Rs. 12.00
	Single Copy	Rs. 0.20
SOVIET LITERATURE LITERARY MONTHLY	1 year	Rs. 6.00
	2 year	Rs. 9.00
	3 year	Rs. 12.00
	Single Copy	Rs. 0.60

Authorised Agents:
Visalaandhra Publishing House
ELURU ROAD CENTRE : : VIJAYAWADA - 2
Visalaandhra Book House
SULTAN BAZAR : : HYDERABAD

కాంగ్రెస్ ఓటమికై ముందుకు సాగిరండి

[3వ పేజీ తరువాయి]

దేశాన్ని వశంగా పెట్టుకోడానికి బెదిరించడానికి అమెరికన్లకు ఇది ధైర్యం తెచ్చిపెట్టింది.

మూడవ ప్రణాళికా కాలంలో వివిధ పద్దుల క్రింద వ్యవసాయానికి రు. 2000 కోట్లు ఖర్చుపెట్టారు. ఇందులో చాలభాగం వృధా ఖర్చయింది. లేదా కాంగ్రెసు అభిమానుల చేతుల్లోకి పోయింది. మన వ్యవసాయం విచ్ఛిన్నస్థితికి వచ్చేటట్లు, వ్యవసాయ కార్మికులు కష్టజీవులైన రైతులు పూర్తి దారిద్ర్యానికి గురియై నాశనమయ్యే స్థితికాంగ్రెస్ రాజ్యం తెచ్చింది.

గత సార్వత్రిక ఎన్నికల నాటినుండి టోకు ధరల సూచి 38 శాతం పెరిగింది. (ఆహార పదార్థాలు 43 శాతం పెరిగాయి) ఇది గత దశాబ్దమంతటిలోనూ ఎక్కువ.

అధికారుల ధరలసూచీ వాస్తవ విషయాలను పాక్షికంగా మాత్రమే తెలియచేస్తుంది. చిల్లర ధరలు ఇంకా ఎక్కువ వేగంగా పెరిగాయి. ముఖ్యంగా ఆహారపదార్థాల ధరలు, ఇతర జీవితావసరాల వస్తువుల ధరలు వేగంగా, పెరిగాయి. గుత్తవ్యాపారుల లాభాలను,వారిసట్టా వ్యాపారాన్ని పెంపొందచేయడానికి ధనికులు మరింత డబ్బు గడించడానికి దోహదకారిగా కాంగ్రెస్ ధరల విధానం రూపొందించబడింది. ఈ విధానానికి అర్థం, ప్రజానీకాన్ని నిర్దాక్షిణ్యంగా దోచుకోవడం అన్నమాట.

పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించడానికి, గుత్తవ్యాపారులను బలిసింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపైన తీవ్రమైన పన్నుల భారాన్ని మోపింది, కేంద్ర సుంకపు పన్నులు కిరోసిన్, పొగాకు, పంచదార మొదలైన వాటిపైన విధించినపన్నులు ప్రజలను దోచుకుంటున్నాయి. ఇవి1950-51లో రు.67 కోట్ల54 లక్షలనుండి, 1966-67 లో రు. 969 కోట్ల 70 లక్షలకు (బడ్జెట్ అంచనా) పెరిగింది. 1965-66 నాటికి అమ్మకం పన్నులు రు. 331 కోట్ల 49 లక్షలకు పెరిగింది.

ఐనప్పటికీ గత ఐదేండ్లలో నూ (1962 ఎన్నికల తర్వాత) కాంగ్రెసు ప్రభుత్వం భారతీయ గుత్త వ్యాపారులకు విదేశీ గుత్త వ్యాపారులకు వందలాది కోట్ల పన్నుల బాకీలను రద్దు చేయడమేగాక, అపారంగా పన్నుల మినహాయింపులు సమకూర్చింది. రిబేట్లిచ్చింది.

కాన్పూరు కోటీశ్వరుడు, కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడూ ఐన రాంరతన్‌గుప్తాకు రు30లక్షలబకాయీనిరద్దుచేశారు. ఈవిషయం తిరిగి విచారించేటట్లు ప్రతిపక్షం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. గుప్తధనాన్ని బైటకు లాగే ఉద్యమాన్ని ప్రభుత్వం ఆపివేసింది. ఆ గుప్తధనం నుండే ఇటీవల కాంగ్రెస్ ఎన్నికల నిధికి డబ్బు ప్రవహించుతూంది.

మన గ్రామాలకు మంచి నీటిని కూడా సప్లయి చేయలేనిస్థితికి వచ్చిందిగతి మాలిన కాంగ్రెస్ మన దేశంలోని 5½ లక్షల గ్రామాలలో నాల్గవ వంతుకు మంచి నీటి సప్లయి అసలు లేనే లేదు. 52 శాతం పట్టణ ప్రజకు తగిన నీటి సప్లయి లేదు, పట్టణాలలో 76 శాతం జనాభాకు మురుగునీరుపోయే సౌకర్యంలేదు.

నిర్లక్ష్యధోరణి

మురికి వాడలింకా అలాగే ఉన్నాయి. వేలాది శ్రామిక ప్రజలను అకాల మరణాలకు గురిచేస్తున్నాయి. శ్రామిక ప్రజలకు ఇండ్లు పూర్తిగా ఒక ప్రక్క నిర్లక్ష్యం చేస్తున్నారు. మరొక ప్రక్క ధనికుల కొత్త భవనాలు సౌధాలూ లేస్తున్నాయి. అనవసర్తలు, అవినీతిపరులు, నిరంకుశులూ ఐన ఉద్యోగులు అనవసరంగా ప్రభుత్వ భవనాలను నిర్మించుచున్నారు.

విద్య కెప్పుడూ తక్కువే. జాతీయాదాయంలో 3 శాతంకంటె తక్కువే విద్యకు ఖర్చు పెడుతున్నారు. తల ఒకటికి విద్యకు ఖర్చు పెట్టే మొత్తం 12 రూపాయలు. ఇది ప్రపంచంలో అన్నిదేశాలకన్నా తక్కువ మొత్తం.

నిరుద్యోగం తగ్గించుతామని వాగ్దానం చేస్తూ కాంగ్రెసు ప్రభుత్వం ప్రారంభమైంది. అందరికీ ఉద్యోగవసతి కల్పించుతామని రాజ్యాంగం వాగ్దానం చేసింది. కానీఅభివృద్ధి అందుకు భిన్నమార్గంలో ఉంది. అందుచేత కాంగ్రెసుపాలనా కాలంపెరిగిన కొలదీ నిరుద్యోగం మరీ పెరుగుతుంది.

ప్రణాళికావిధానం 15 ఏండ్లు కొనసాగిన తర్వాత మన జాతీయాదాయంలో పెరుగుదల రేటు 2½ శాతానికిపడిపోయింది. మనకుపెరుగుతున్న జనాభా ప్రస్తుత జీవనస్థాయికి సరిపడాలంటే, 6 నుంచి 7 ఏడు శాతంవరకు జాతీయాదాయం పెరుగుదల అవసరం. తలసరిఆదాయం వాస్తవంలోతగ్గిపోతున్నది. కాంగ్రెస్ పాలకులు గుత్త వ్యాపారులను నిర్మించిన మాటనిజమే. తాముకూడా లాభపడిన మాటావాస్తవమే. కానిదేశం మాత్రం లాభపడలేదు.

ఆర్థికరంగంలో ఇంత దివాళాకోరుతనాన్ని రుజువుచేసుకొన్న ప్రభుత్వం, బూర్జువా పార్లమెంటరీ ప్రజాతంత్రాన్ని సైతం అనుసరించుతుందని ఆశించ నవసరంలేదు. అందుచేత కాంగ్రెస్ పాలకులు ప్రజాతంత్ర నటనలను వదులుకొని ప్రజాతంత్ర విచ్ఛిన్నకులుగా, ప్రజాతంత్రాన్ని ఉల్లంఘించి విధ్వంసం చేసేవారుగా నిరంకుశులుగా రానురాను బయట పడుతున్నారు.

ప్రజలను భయపెట్టడానికి అత్యవసర చట్టాన్ని సిగ్గులేకుండా అట్టిపెడుతున్నారు. భారత రక్షణచట్టంక్రింద 75,000కు తక్కువగాకుండా ప్రజా ఉద్యమ నాయకులను కార్యకర్తలను ఎప్పుడో ఒకప్పుడు జైళ్ళకు పంపారు. అలాంటి వారిని వందలాదిగా గత ఐదేండ్లలోనే కాల్చిచంపారు. డిసెంబరు 25 న మొరార్జీ దేశాయిసైతం "బ్రిటిష రాజ్యంలోకన్నా స్వతంత్ర భారతదేశంలోనే ఎక్కువ కాల్పులు జరిగాయి" అని అంగీకరించక తప్పలేదు.

మన కార్మికుల, రైతుల, విద్యార్థుల, ఉపాధ్యాయుల రక్తంలో కాంగ్రెస్ పాలకుల చేతులు తడిశాయి. కాంగ్రెస్ పరిపాలనలో పోలీసు కాల్పులు దైనందిన కృత్యమైపోయింది. పైగా, అనేక చోట్ల వామపక్ష రాజకీయ ప్రత్యర్థులపై దాడికి గూండా గ్యాంగులను సంఘటిత పరుస్తున్నారు కాంగ్రెస్ నాయకులు. అధికార మదోన్మత్తులైన కాంగ్రెస్ పాలకులకు న్యాయ పాలనగాని, ప్రజాజీవితమర్యాదలుగాని పాటించవలసిన అవసరం లేదు.

కాంగ్రెస్" పాలకుల ప్రజావ్యతిరేక, ప్రజాతంత్ర వ్యతిరేక ప్రవర్తన, వాస్తవానికి వారి నేరప్రవర్తన భారతదేశంలో ఇప్పుడే పెంపొందుతున్న పార్లమెంటరీ సంస్థలకు అప్పుడే తీవ్ర నష్టం కల్గించింది. వాటిని [illegible] చేసింది. వీరు తమ అస్థిరమైన, [illegible] పాలనకుముసుగుగా పార్లమెంటునూ రాష్ట్ర శాసన సభలను ఉపయోగించు కొంటున్నారు.

ప్రతిపక్షంఅంటే కాంగ్రెసుకు ఎలాంటి గౌరవమూలేదు. ప్రతిపక్ష సభ్యులను తమ కిష్టం వచ్చినప్పుడల్లా, తరచు న్యాయవిరుద్ధంగా కూడా వారు అవమానపరచి శిక్షచేస్తూ ఉంటారు. న్యాయస్థానాలనువారుఅప్రతిష్టపాలు చేస్తున్నారు. భారతదేశ పార్లమెంటరీ విధానానికి ఎక్కువ ప్రమాదం పాలకవర్గ పార్టీయైన కాంగ్రెస్ నుండే వస్తున్నది. ఈ పార్టీయే గనుక అధికారంలో కొనసాగితే త్వరలో పార్లమెంటరీ ప్రజాతంత్రం కళేబరం మాత్రమే మనకు మిగులుతుంది,

కాంగ్రెస్ దుష్పరిపాలన అమెరికా కుట్రలకు, పన్నాగాలకు క్షేత్రాన్ని తయారుచేసి ఉంచింది. సామ్రాజ్యవాద అనుకూలురైన దేశీయ అభివృద్ధి నిరోధకుల పెంపుదలకు కూడా క్షేత్రాన్ని పరిపక్వం చేసింది. ఇందుకు కాంగ్రెస్‌లోనే యస్. కె. పాటిల్, మొరార్జీ దేశాయిలాంటి వారున్నారు. వెలుపల స్వతంత్రపార్టీ, జనసంఘ లున్నాయి.

అమెరికా గూఢచారిశాఖ

ఇదివరకు భారత రాజకీయ రంగంలో ప్రచ్ఛన్నంగా ఉన్న అమెరికా గూఢచారి శాఖకు అది ద్వారం తెరచింది. ఈ అభివృద్ధి నిరోధక శక్తులు వచ్చే ఎన్నికలను దేశాన్ని తయారుగట్టిన మితవాదుల అధీనంలోకి తీసుకురావడానికి ఉపయోగించుకొన చూస్తున్నారనే విషయం ఏమాత్రం రహస్యం కాదు. భారతదేశానికి వ్యతిరేకంగా ప్రచ్ఛన్న హంతకుల కుట్రలో ఎక్కువభాగం కాంగ్రెస్ యొక్క గుత్త వ్యాపార అనుకూల వంతాల వల్ల, పార్లమెంటరీ ప్రజాతంత్రాన్ని దుర్వినియోగం చేయడంవల్ల ప్రోత్సహించబడ్డాయి.

కాంగ్రెసును అధికారంలో ఉంచనీయడం అంటే కాంగ్రెసు లోపల గానీ బయటగానీ ఉన్న మితవాద శక్తులకు దారి సుగమం చేయడమే. అందుచే వచ్చే ఎన్నికలలో వారి ప్రయత్నాలను అణచివేయాలి.

అందుచేత వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు అధికారాన్ని తుదముట్టించాలని పోరాడే ప్రజానీకం ఇస్తున్న నినాదం సరియైనదే. ఈ నినాదంతో ఇదివరకెన్నడూ లేనంతగా పెద్ద ఎత్తున ఎన్నికలలో జన సామాన్యాన్ని సమీకరించడానికి కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నించుచున్నది. దేశాన్ని రక్షించడానికీ దానిని ముందుకు తీసుకు పోడానికి కమ్యూనిస్టుపార్టీ సూచనలను పార్టీ ఎన్నికల ప్రణాళికలోని సూచనలను — మా పార్టీ పాలకవర్గాలతో సాగించే అత్యంత ముఖ్యమైన ఈ పోరాటంలో ప్రజల వద్దకు కొనిపోతుంది. జాతీయ పునర్నిర్మాణానికి స్పష్టమైన ప్రత్యామ్నాయం, ప్రత్యామ్నాయ నాయకత్వం ఈ నాడు మనదేశానికి కావాలి. ఈ రెండిటికీ మాపార్టీవిధానం దారి చూపుతుంది.

మన స్వాతంత్ర్య పోరాటం పూర్తి చేయవలసి ఉన్న కర్తవ్యాలను తప్పకుండా పూర్తి చేయాలంటే, కాంగ్రెస్ అధికారాన్ని కూల్ద్రోయాలి. అందువల్ల బాధితులూ దోపిడీకి గురిఐన వారు లక్షలాది ప్రజలనుంచి జీవిత పతన ఉంచవచ్చు. మానవ గౌరవ పీఠంపై నిల్పవచ్చు. తద్వారా మన ఈ మహాదేశం సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు గాని, దాడులకుగాని గురియై దెబ్బతినకుండా చేయవచ్చు.

ప్రధాన పోరాటం

ప్రజలకు రోత కల్గించిన పాలకవర్గపార్టీ కాంగ్రెస్‌తోపాటు అత్యంత అభివృద్ధి నిరోధక శక్తులను పార్టీలన్నిటినీ కూడా ఓడించాలనడానికి కారణం ఇదే. ఎన్నికలలో కూడా మా ప్రధానపోరాటం అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగానే.

కాంగ్రెస్‌కు మా ప్రత్యామ్నాయం ప్రజాతంత్ర వామపక్షాల ఐక్య సంఘటన, ఇది దేశంలోని చిత్తశుద్ధిగల దేశభక్త, ప్రజాతంత్ర శక్తులన్నిటినీ సమీకరించే జాతీయ కేంద్రం కాగలదు.

ఈ ప్రత్యామ్నాయంలో జనసంఘం, స్వతంత్రపార్టీలకు అలాంటివాటికి ఎలాంటి స్థానమూ లేదు. అవిఅభ్యుదయానికివ్యతిరేకమైనవి. అమెరికాసామ్రాజ్యవాదుల చేతుల్లో అవి తెలిసోతెలియకో సాధనాలు. కాంగ్రెస్ వ్యతిరేక మనోభావాలను ఉపయోగించుకొని ఈశక్తులు గనుక బలాన్ని సంపాదించుకొన్నట్లయితే అది దేశానికి విచారకర దినమౌతుంది. వామపక్ష ఉద్యమానికి విచారకర వ్యాఖ్య అవుతుంది. అందుచే వారి వాగాడంబరాన్ని ఎత్తులను పూర్తిగా నిర్దాక్షిణ్యంగా బహిర్గతం చేయాలి.

విడివాద దృష్టితోగాని, సంకుచిత పాక్షిక దృక్పథంతోగాని మా పార్టీ ఎన్నికల పోరాటంలోకి దిగడంలేదు. అన్ని వేళలా, అన్ని పరిస్థితులలో ప్రజల పోరాటంలో ఐక్యతను నెలకొల్పాలని కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నించుచుంది. ఇందులోనే ప్రజానీక భవిష్యత్తు ఉన్నదని మాకు గాఢంగా తెలుసు.

ఇదే సమయాన మరొక విషయం చెప్ప సాహసించు తున్నాం. మాపార్టీకి కొత్తబలాన్ని చేకూర్చుకొనడం తప్పనిసరిగా అభివృద్ధినీ, ప్రజానీక ఆశయం కోసం నిలబడే వారినీ బలపరుచుతుంది సార్వత్రిక ఎన్నికలలో మనం ఎదుర్కొనే సవాలులో ప్రజాతంత్ర శక్తులన్నింటి యొక్క ఐక్యత అనేది మా నినాదంగా ఉంటుంది.

సరియైన వైఖరిని అవలంబించినట్లయితే, ఇప్పటిదాకా కాంగ్రెసును బలపరచేవారిని అనేకమందిని మనవైపు త్రిప్పుకోగలమని మేం నమ్ముతున్నాం. ఈ కర్తవ్యాన్ని మనం ఎప్పుడూ మనస్సులో ఉంచుకోవాలి.

దురదృష్టవశాత్తూ, మేమెంత హృదయపూర్వకంగా ప్రయత్నాలు చేసినప్పటికీ, దేశవ్యాపితంగానూ, అనేక రాష్ట్రాలలోనూ అన్ని [illegible] ప్రజాతంత్ర కోర్కెల సమగ్ర ఐక్యత సిద్ధించలేదు.

కఠోరమైన ఎన్నికల పోరాటంలోని అనుభవం ప్రజలను అపారంగా విజ్ఞాన వంతులను చేస్తుంది, వారి పోరాట శక్తులను పెంపొంద చేస్తుంది, అన్నిటికన్నా ముఖ్యంగా ఐక్యతా ఆశయానికి కొత్తశక్తి, జవమూ కూర్చుతుంది. సీటు గెలుపొందడానికన్నా ఇది ఏమంత తక్కువ విజయం కాజాలదు

ఐక్యత ఉన్నచోట, ఐక్య సంఘటనను సుస్థిరపరచడానికి, బలపరచడానికీ కమ్యూనిస్టు పార్టీ అకుంఠిత చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. వామపక్ష పార్టీలలోను, ప్రజాతంత్ర శక్తులలోను చీలికలున్నచోట నిరాశతో కూర్చోదు.

వివాద ప్రాంతాన్ని తగ్గించడానికి, ఒడంబడిక ప్రాంతాన్ని విస్తరింప చేయడానికి నిర్విరామంగా మా పార్టీ కృషి చేస్తుంది.

కలిసి దెబ్బ తీయండి

ఏదైనా ఒక పార్టీ చేయి చేయీ కలిపి మా పార్టీతో నడవడానికి తిరస్కరించితే ఆ పార్టీకి మా సూచన ఇది:

"తప్పని సరియైతే మనం విడి విడిగానే నడుద్దాం. కాని కాంగ్రెస్ అధికారానికి వ్యతిరేకంగా, మితవాద అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా కనీసం కలిసి దెబ్బతీద్దాం.

సమగ్రవామ పక్ష పార్టీల ప్రజాతంత్ర శక్తుల ఐక్యత లేకపోవడాన్ని కాంగ్రెసూ, మితవాద అభివృద్ధి నిరోధకపార్టీలూ అవకాశంగా పూర్తిగా ఉపయోగించుకొంటున్నాయి. చీలికల గురించి అనైక్యత గురించీ, వామపక్షాలలోనే ప్రజాతంత్ర శిబిరంలోనే పరస్పరం నేరారోపణలు చేసుకొనడం గురించీ, కోటీశ్వరుల పత్రికలు బాగా ప్రచురిస్తున్నాయంటే ఊరికేకాదు. ప్రజానీకాన్ని గందరగోళపరచి మనో నిబ్బరం చెడగొట్టాలని ప్రయత్నం. ఈ విషయాన్ని అవగాహన చేసుకొని, వాటికి ఎలాంటి ఇంధనాన్ని మనం సరఫరా చేయగూడదు. అనేకచోట్ల మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ చేసే దాడులకు నిందలకు వ్యతిరేకంగా ఆత్మసంరక్షణ చేసుకొంటూనే కమ్యూనిస్టు పార్టీ సంఘర్షణ అంశాలను తగ్గించడానికి వామ, ప్రజాతంత్ర శిబిరానికి మొత్తంగా మంచి వాతావరణాన్ని సృష్టించడానికి, తాత్కాలికచీలికలను లెక్కచేయకుండాఅన్ని విధాలా కృషి చేస్తుంది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీనిగాని, ఏ ఇతర వామపక్షపార్టీనిగాని ప్రజాతంత్ర పార్టీనిగాని, కమ్యూనిస్టుపార్టీ శత్రువుగా చూడదు ఐక్యత లేనంత మాత్రాన దాని అర్థం శత్రుత్వమనిగాదు ఒక వామపక్ష పార్టీపైన మరొక వామపక్షపార్టీ దాడి కేవలం విచ్ఛిన్నత, కాంగ్రెసుకు భౌతికంగా సహాయం చేయడంతప్ప వేరేమీకాదు.

అందుచేత అలాంటి విచ్ఛిన్నవర్గాలను ధైర్యంగానూ సూత్రబద్ధంగానూ ఎదుర్కోవాలని కమ్యూనిస్టుపార్టీ సరిగానే ఆదేశించింది. కాంగ్రెసునూ, మితవాద అభివృద్ధి నిరోధకులనూ ఓడించడానికిసాగించే మన ప్రజల ఎన్నికల పోరాటంలో విడదీయరాని అంతర్భాగంగానే ఈ పని ఉంటుంది. మన వామ ప్రజాతంత్ర శిబిరంలో విచ్ఛిన్న వర్గాలు కాంగ్రెస్ పంచమాంగ దళ వర్గాలే

కాంగ్రెసు వేరుపడిపోవడం, విచ్ఛిత్తిగావడమూ తప్పనిసరిగా మన అవకాశాలను చాలా పెంపొందించాయి. ఇటీవల కాలాలలో జరిగిన అపూర్వ ప్రజా పోరాటాలు కూడా ఇలాగే వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల పోరాట శక్తిని పెంపొందించాయి.

ఏ సార్వత్రిక ఎన్నికలలో కూడా, పోలయిన వోట్లలో కాంగ్రెస్ మెజారిటీని సాధించలేదు. మూడవ సార్వత్రిక ఎన్నికలలో పోలయిన వోట్లలో 45 శాతానికి కొద్దిగా పైగా వచ్చాయి. 1957 లో 47.8 శాతం వచ్చాయి. మొన్నటిసారి (1962) 38 శాతం మాత్రమే కాంగ్రెస్‌కు ఉత్తర ప్రదేశ్‌లో వోట్లు వచ్చాయి.

ఈసారి ఎన్నికలలో కాంగ్రెస్ వోట్లు మరింత తగ్గిపోతాయనీ, పార్లమెంటుకు రాష్ట్ర శాసనసభలకు కాంగ్రెస్‌కు వచ్చే స్థానాలుకూడా తగ్గవచ్చుననీ, కాంగ్రెస్ ఎన్నికల ప్రభువులే అంచనా వేస్తున్నారు. కాని ఇదంతాచూసి మనం ఆత్మ సంతృప్తితో ఉండరాదు. అలా జరిగి పోతుందిలే అని భావించరాదు,

ఇదివరకు ఏ ఎన్నికలలోను లేనంతగా నేడు కాంగ్రెస్ వెనుక పెద్దపెద్ద పెట్టుబడిదారులున్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని వనరులను కాంగ్రెస్ తనఎన్నికల ప్రయోజనాలకోసం ఉపయోగించుకొనుటలోఏమాత్రం సంకోచించక పోవడం మరింత పెరిగింది. అంతేగాక, కుల, మత, తదితర తత్వాలను కూడా బాగా ఉపయోగించుకొనడంలో అది సంకోచించదు.

కాంగ్రెస్ ఇప్పుడున్న నిస్పృహ స్థితిలో అక్రమ పద్ధతులను ఉపయోగించు కొనడంలో వెనుకంజ వేయదు. దేశంలో ఇప్పటికే తయారుచేసి ఉంచిన గూండాగ్యాంగులను ఉపయోగించడంలో కూడా వెనుదీయదు దానికి కోటీశ్వరుల పత్రికలు, కాంగ్రెస్ పోషకులైన టాటాల, బిర్లాల, గోయెంకాల తదితరుల యాజమాన్యాన నడిచే పత్రికలు అండగా వున్నాయి.

తీవ్ర ప్రచారోద్యమం. గట్టి నిర్మాణ కృషిద్వారా ఆధారపడి. 100 కి 100 పాళ్ళు సమీకరించడం మనపని, ప్రజలతో గాఢ సంబంధాలను నెలకొల్పుకోవాలి. మన నిర్మాణాన్ని ఎలా తయారుచేస్తామో, ఎన్నికల రోజుకు ఎలా సన్నాహాలుచేస్తామో దానిపైన ఎక్కువ ఆధారపడి ఉంటుంది.

యువకులను ప్రత్యేకంగా కార్యాచరణలోకి లాగాలి. ప్రజానీకంలో ముందుకు పోయిన సమరశీల భాగాలు మాత్రమేగాక ప్రజానీకమే తమంతకు తాము సాధ్యమైనంత ఎక్కువ చొరవతీసుకోవాలి. దీనిపై ఆధారపడి మన ఎన్నికల ప్రచార ఉద్యమం కొనసాగాలి.

ప్రజా చైతన్యంతో, సంరంభంతో, దృఢమైన నిర్మాణంతో, అపార ధైర్య విశ్వాసాలతో ఎన్నికల సవాలును మనం ఎదుర్కోవాలి. అప్పుడు మనకు విజయం తథ్యం.

(న్యూఏజ్ నుండి)

నారసింహలేహ్యం

బంగారు వంటిది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువను హరించి బలమును, రక్తవృద్ధిని కల్గించును. 20 తు. డబ్బీ రు. 4-50.

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి, చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-75, పోస్టేజి రు. 1-30. మా క్యాటలాగు. క్యాలండరు ఉచితం.

పి.సి.వి. అండ్ కో: ఆయుర్వేదసమాజం. పెరిదేపి, నెల్లూరు జిల్లా.

తెలుగు

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

పేజీలు రు.

1. మార్క్స్, ఎంగిల్స్, మార్క్సిజం —వి. ఐ. లెనిన్ 620 2-70
2. ఆసియా జాగృతి ... 118 0-75
3. సోషలిస్టుభావశాస్త్రంసంస్కృతి ... 96 0-25
4. శాంతియుత సహజీవనం ... 175 0-90

★

పోస్టేజి అదనం: ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్

ADMARK

ANDHRA UNIVERSITY

NOTIFICATION

In modification of this office notification D / 24-10-66 it is hereby notified that the following examinations to be held in March 1967 will commence on the dates mentioned against them. Candidates who have applied for these Examinations should proceed to the respective Centres which they have selected, three days before the commencement of the Examinations and obtain their Hall-tickets in person from the Chief Superintendent of the Centre concerned producing proper Identification Certificates.

Matriculation Oriental titles	13-3-1967
B.A., B.Sc., B.Com., B.Sc. (Home Science) New Regulations)	13-3-1967
Third year B.A., B.Sc. & B.Com. (Revised Regulations)	23-3-1967 (Forenoons)
First year B.A., B.Sc. & B.Com. (Revised Regulations)	20-3-1967 (Afternoons)

Examinations at the end of Second year (Revised Regulations) will follow immediately after the respective First and Third year Examinations are over.

Pre-University	27—3—'67

(BY ORDER)

UNIVERSITY OFFICE,
WALTAIR.

P.V.V. SESHAGIRI,
REGISTRAR.

టైపుమిషన్ సహాయంతో కూర్చిన చిత్రం



BY Kiran.

— కె. సూర్యకిరణ్

చైనా సాంస్కృతిక విప్లవాంతర్యం

(4వ పేజీ తరువాయి)

వేయమంటున్నారు. దాదాపు రాష్ట్ర పట్టణ కమిటీ లన్నిటి పైన యుద్ధం ప్రకటించవలసిందిగా వారిని కోరుతున్నారు. యావద్దేశము ఈ సాంస్కృతిక విప్లవంతో ముంచెత్తబడింది.

షాంఘై, నాంకింగ్‌లలో మేమున్నపుడు పరిస్థితులు అన్నివేళలా చైనా ప్రస్తుత పాలకులకు అనుకూలంగా లేవని మేము గమనించగల్గాం.

పైకిచూచినపుడు షాంఘై, నాంకింగులకు పెకింగ్‌కుమధ్య భేదం కనపడదు. రాజధానీ నగరంలోవలెనే ఈ పట్టణాల్లోకూడా ఇంటిగోడలనిండా రెడ్‌గార్డుల కరపత్రాలు, ప్రకటనలూ ఉన్నాయి. వీధులలో మావో చిత్రపటాలను, మావో రచనలనుండి ఉల్లేఖించిన భాగాలనువ్రాసిన ఎర్రబోర్డులను వేలాడకట్టారు. స్థానిక పార్టీ కమిటీలను అణచివేయాలనే విజ్ఞప్తులతో బాటుగా, నాంకింగ్‌లో మరోరకం ప్రకటనలను కూడా చూశాం. "నాంకింగ్ పార్టీ కమిటీని సంరక్షించుకొందాం. మనల్ని కూల్ద్రోయడాన్ని అనుమతించబోము" అని ఆ విజ్ఞప్తిలో వుంది. షాంఘైలో పార్టీ కమిటీ భవిష్యత్తునుగూర్చిన వివాదం నినాదాలతో విజ్ఞప్తులతో ఆగలేదు,

గత ఆగస్టులో షాంఘై కమ్యూనిస్టు పార్టీ కమిటీ 'రివిజనిస్టు' కమిటీ అని నిందించారు. సెప్టెంబరు నాల్గవతేదీన "రెడ్‌గార్డు"ల దళం పెకింగ్‌నుండి వచ్చి పార్టీ కార్యాలయాలపై దాడి చేశారు, ప్రతిఘటించేవారిపై కర్రలు, సైనిక బెల్టులు, రాళ్లు ఉపయోగించారు. అప్పటి నుండిపరిస్థితి కొంతమారింది, షాంఘైకమిటీని "పూర్తిగా పునర్నిర్మించడానికి" పెకింగ్‌నుండి మరిన్ని దళాలు వస్తున్న మాట నిజమే, కాని షాంఘై పార్టీ నాయకత్వం క్రింద నున్న స్థానిక "రెడ్‌గార్డ్" సంస్థలు మరింత దృఢ నిశ్చయంతో ప్రతిఘటించు తున్నాయి. "షాంఘై ద్రోహుల" "తుక్కు తలకాయలను నరికి పారవేస్తాము"ని పెకింగ్ "విప్లవ విద్యార్థులు" కరపత్రాలు పంచిపెట్టారు. షాంఘై "రెడ్‌గార్డులు" దానికి సమాధానంగా పెకింగ్ "రెడ్‌గార్డు" లుపయోగించిన భాషనే ఉపయోగించారు. పెకింగ్‌నుండి వచ్చిన కొత్తవారిని "దేశద్రిమ్మరు"లనీ, "రౌడీమూకా"లనీ, వారి దౌర్జన్యకాండను అణచి పార్టీ కమిటీలను రక్షించవలెనని షాంఘై 'రెడ్‌గార్డులు' అన్నారు, బాహాబాహీ యుద్ధాలుకూడా జరిగాయి. షాంఘై వీధులలో ఒకచోట రక్తపు మరకలతో నిండిన 'రెడ్‌గార్డు' దుస్తులను ప్రదర్శించారు. దానిని మేం చూశాం. పెకింగ్, షాంఘై 'రెడ్‌గార్డు' ల మధ్య పోరాటంలో బాగా దెబ్బలుతిన్న వ్యక్తి దుస్తులవి; తరచుగా షాంఘైవారిదే పైచేయి. క్లిష్ట సమయంలో స్థానిక ఫ్యాక్టరీల కార్మికులు వారిని బలపరుస్తూ ఉంటారు. ఐనా పెకింగ్ "రెడ్‌గార్డులు" వెనుకాడలేదు. ఇటీవల వారు షాంఘై "రెడ్‌గార్డుల" లో కొంతమందిని తమ వైపు త్రిప్పుకోగల్గారు. పార్టీ కమిటీపై ఉన్మత్త ప్రచారోద్యమం కొనసాగించుతూనే ఉన్నారు.

అలాంటి గందరగోళ పరిస్థితులు ఇతర పట్టణాలలో కూడా కొనసాగుతూ ఉన్నాయి. పెకింగ్ "రెడ్‌గార్డు" పత్రిక హూంగ్‌చీ వావో అనే పత్రిక నవంబర్ 11 న ఇలా వ్రాసింది.

"దేశమంతటా మేము ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ ప్రతిఘటన అనేక రూపాలు దాల్చింది. ఏమైనా ప్రతిప్రాంతంలోనూ ఆ ప్రతిఘటన కనపడుతూనే వుంది."

"సాంస్కృతిక విప్లవం" అంతా దాని ప్రదర్శకులూహించిన విధంగా, సవ్యంగా ఏమీ సాగిపోవడంలేదు.

'రెడ్ గార్డు'ల నిర్మాణ స్వరూపం

అక్కడక్కడా కొంతవరకు అపజయాలు సంభవించినా 'రెడ్ గార్డు'లు బాగానే పని చేస్తున్నారనీ, మావోసేటుంగ్‌కు రహస్యంగా గాని, బహిరంగంగా గాని ప్రత్యర్థులైనవారిని పార్టీ నుంచి ప్రభుత్వ కార్యాలయాల నుంచి తొలగించుతున్నారని పెకింగ్ నాయకులు నమ్ముతున్నారు,

ఇటీవల సంవత్సరాలలో చైనా స్కూలు విద్యార్థులకిచ్చే తర్ఫీదంతా మావోసేటుంగ్ పట్ల విధేయతను ప్రదర్శించడం, ఆయన సూచనలన్నిటినీ నోరుమూసుకొని తలదాల్చడం. ఈ తర్ఫీదు మూడవ ఏటనుండే ప్రారంభమౌతుంది.

పెకింగ్‌లో జౌళిమిల్లు (నం. 2) నడుపుతున్న కిండర్‌గార్టెన్‌కు వెళ్ళాం. చిన్న చిన్న పిల్లలు బెంచీలమీద కూర్చుని తమ ఉపాధ్యాయుడు చెప్పే వాక్యాలను క్రింది విధంగా వల్లెవేస్తున్నారు:

"చైర్మన్ మావోనుండి మనం నేర్చుకోవాలి. మావోకు తగిన శిష్యులం కావాలి. చైతన్యమంతా కుడిచిపెట్టాలి" ఉపాధ్యాయుడు సైగ చేయగానే వాళ్ళు చప్పట్లుకొట్టి ఈ క్రింది వాక్యాలను వల్లించారు:

"చైర్మన్ మావో మా హృదయాల్లోని ఎర్రసూర్యుడు."

"అమ్మా నాన్నా మాకు ప్రియమైన వారే కాని చైర్మన్ మావోకంటే ప్రియతమమైన వారు ఇంకెవరూలేరు"

ఈ పిల్లలకు ఇతర పాటలుగాని నీతికథలుగానివచ్చా? రావనిఆఉపాధ్యాయుడుచెప్పాడు. చైర్మన్ మావో పాటలనే వారు పాడతారు. వారికితరకథలు "అవసరంలేదు"అనిఆయన అన్నాడు, ఈకథలనేకం భూస్వామ్యసాహిత్యంపై ఆధారపడి ఉంటాయనీ, పిల్లలు మంచిగా, నీతిపరులుగా, సద్వర్తన కలవారుగా కష్టపడే వారుగా ఉండాలని ఆ కథలు నీతిని ప్రబోధించుతాయనీ, ప్రజల జ్ఞానంఎంతో వాటిలో ఇమిడివున్నదనీ మేము అన్నాం. దానితో ఆ ఉపాధ్యాయుడు చిరాకుపడి ఇలాఅన్నాడు;

"ప్రజల ఈ జ్ఞానం ఎవడిక్కావాలి? ప్రపంచంలో ఉన్న జ్ఞానం ఒకటే ఒకటి, అది మా మహానాయకుడు మావో ప్రసాదించే జ్ఞానం: మేము బోధించవలసిందా జ్ఞానాన్ని మాత్రమే..."

మాకు చూపించిన మరోమూడు కిండర్‌గార్టెన్లలో పరిస్థితి కూడా ఇలాగేఉంది. హాంగ్‌చౌ సమీపంలో తేయాకు క్షేత్రంలో మూడేండ్ల పిల్లలు ఉపాధ్యాయుడు పాడేపాటను వల్లిస్తున్నారు, మావోసేటుంగ్‌కు అంకితం చేసిన ఆ పాట పేరు "తూర్పు ఎర్రగా ఉంది" షాంఘై శివారులోని చాంగ్నింగ్‌లోని కిండర్‌గార్టెన్‌లో పిల్లలు మావోసేటుంగ్ పుస్తకాలను పైకి ఎత్తి పట్టుకొని ఇలా పాడటం ప్రారంభించారు,

"ఎర్రసూర్యుడుదయించాడు తూర్పున
ఐ, హై, ఎర్రని సూర్యుడు
మావో రచనలు అమూల్య ఖజానాభవనం
ఐ, హై, అమూల్య ఖజానాభవనం
మావో రచనలు దేదీప్యకాంతిని
విరజిమ్మును
ఐ, హై, దేదీప్యకాంతి"

పెకింగ్ సమీపంలోని లోమెన్ హిల్స్ కమ్యూన్‌లో నాల్గేండ్ల పిల్లలు పిడికిలి బిగించి సమష్టిగానం చేస్తున్నారు. వారు పాడిన పాట భావం ఇది:

"మావో సేటుంగ్ భావనలు సమకాలీన పరిస్థితులకు సైద్ధాంతిక పునాది. దుష్ట ముఠాలతో పోరాడటానికి [illegible] ఉపయోగించుతాం. కాగితపు పులులైన అమెరికన్ సామ్రాజ్య వాదమూ, ఆధునిక రివిజనిజమూ నశించుగాక: చైర్మన్ మావోను మనం సంరక్షించుదాం. సాంస్కృతిక విప్లవంలో మేము అగ్రభాగాన ఉండగోరుతున్నాం. ఐతే ఇది ఏదో కీర్తికోసమో స్వార్థప్రయోజనం కోసమో కాదు."

స్కూలు పిల్లలంతా (1 వ తరగతి నుండి ఆరవ తరగతివరకూ) మావో రచనలనుండి ఉల్లేఖించిన కొన్ని భాగాలను వల్లించవలసి ఉంటుంది, 7 వ తరగతి నుండి, కాలేజీల వరకు యూనివర్సిటీలలో లాగానేచదువులకు స్వస్తి చెప్పబడింది. "సాంస్కృతిక విప్లవం"లో పాల్గొనేందుకు వీలుగా ఈ విద్యార్థుల చదువులకు స్వస్తిచెప్పించారు. "మావో రచనలనుండి ఉల్లేఖించిన భాగాలసంపుటి"ని బాలబాలికలందరికీ ఇస్తారు, ఇతరవిషయాలతోపాటు ఈ గ్రంథం నుండి మావో భావనలను బట్టీ పెట్టాలి. ప్రతిరోజూ ఉదయమూ, ఇంకా రోజూలో అనేకసార్లు ఈ గ్రంథ భాగాలను చదువుతారు, ఏ సందర్భంలో ఏ సమయంలో మావో సూక్తిని దేనిని చదవాలో కూడా సూచనలను అచ్చువేసి వారికిచ్చారు. రైళ్లలో బస్సుల్లో థియేటర్లలో సినిమా హాల్లలో సర్కస్‌లో ఆట ప్రారంభించే ముందూ ఒక అంకానికీ మరో అంకానికీ మధ్యకూడా ఈ "విప్లవ విద్యార్థులు" వాటిని చదువుతూ ఉంటారు. నిద్రపోయేముందు ఈ పుస్తకాన్ని తెరచి మావో సూక్తిని రాగయుక్తంగా పాడతారు. "ఎల్లవేళలా" ఆచరించవలసిన నాల్గు నిబంధనలకుకట్టుబడిజీవించాలని, దానిని ప్రధానంగా వారు దృష్టిలో పెట్టుకోవాలని విద్యార్థులకు చెప్పారు. "ఎల్లవేళలా" ఆచరించవలసినవంటూ చెప్పిన నిబంధనలివి: "మావో సేటుంగ్ సూక్తులపుస్తకాన్ని ఎల్లవేళలా నీ చేతిలో ఉంచుకో, చైర్మన్ మావో సూక్తులు ఎల్లవేళలా నీ పెదాలపైన ఉండాలి, చైర్మన్ మావో భావాలను మీ హృదయంలో ఎల్లవేళలా ఉంచుకోవాలి. చైర్మన్ మావో సూచనలను అనుసరించి ఎల్లవేళలా ప్రవర్తించు."

'రెడ్‌గార్డు'లలోచేర్చుకోడానికి ముఖ్యమైన షరతు మావోసేటుంగ్‌ను గ్రుడ్డిగా పైవిధంగా ఆరాధించాలి. "రెడ్ గార్డు"లతో అనేక మందితో మాట్లాడినదానిని బట్టీ, వారి ప్రవచనలను బట్టీ నే నభిప్రాయపడిందేమిటంటే "రెడ్‌గార్డుల"లో సభ్యత్వానికిముఖ్య అవసరం "సిద్ధాంత ప్రవర్తన". అంటే చైర్మన్ మావోభావాలను సంపూర్తిగాఆమోదించడం,

ప్రతి స్కూలులోనూ, అనేక ఫ్యాక్టరీలలోను, కార్యాలయాల్లోను 'రెడ్‌గార్డు' సంఘాలలో ఈ భావాలను నూరిపోయడం కొనసాగుతూంది. ప్రతి రెడ్‌గార్డు సంస్థకూ ఒక కమిటీ ఉంటుంది, ఐతే ఈ కమిటీలను ఏర్పరచడంలోగాని నడపడంలోగానీ, రద్దు చేయడంలోగాని కమ్యూనిస్టుపార్టీ సంస్థల కెట్టి సంబంధమూలేదని పెకింగ్‌లోని జౌళి మిల్లు (నం. 2) వద్ద మాకుచెప్పారు.

షాంఘైలో ప్రధాన వీధి ఐన నాంకింగ్ రోడ్‌లో 'రెడ్‌గార్డు'లకు ఇచ్చిన ఆదేశాల జాబితా ప్రదర్శించబడింది. అందులో తమ స్వంత వార్తాపత్రికలను వారే ప్రచురించి సర్క్యులేట్ చేసుకోవచ్చుననిఉంది. ప్రజల మీటింగులు సమావేశపరచుకోవచ్చుననీ, ర్యాలీలు ఏర్పాటు చేసుకోవచ్చుననీ, ఊరేగింపులు జరపవచ్చుననీ, సైనిక తర్ఫీదు (రైఫుల్, బాయొనెట్, చేతిబాంబులు విసరడం వగైరా) పొందవచ్చుననీ ఉంది. వాస్తవానికి ఇందులో కొన్ని [illegible] 'రెడ్‌గార్డు' యూనిట్‌లను "దళాలనీ"(డిటాచ్‌మెంట్సు) "రెజిమెంటు"లనీ పిలుస్తున్నారు. ఇవి దాదాపు అర్ధ సైనిక సంస్థలుగా తయారయ్యాయి. "రెడ్ గార్డు లు" తమ ప్రతిపక్షుల 'తలకాయలు ఎగరగొడతా'మనీ. వాళ్ళ 'గొంతులు పిసికేస్తా'మనీ, "వారిని నేలమీద పడేసి చచ్చేవరకూ కాలరాచి వేస్తామనీ" బెదరించుతున్నారు. "దౌర్జన్యకాండ" అవసరమనీ "పెద్ద పెద్ద హత్యలూ, మూకుమ్మడి ఘాతుకాండలూ' అవసరమని వారంటున్నారు,

చిత్తశుద్ధిగల కమ్యూనిస్టుల పైన దేశభక్తుల పైనేగాక, చైనా ప్రజలకు మిత్రదేశమైన సోవియట్ యూనియన్ పైన కూడా ద్వేషం రెచ్చగొట్టబడుతున్నదని ఇటీవల చైనాకు వెళ్ళిన వారెవరైనా గ్రహించగలరు,

— (న్యూటైమ్సు నుండి)

ఎం. ఎల్. ఏ.

(5వ పేజీ తరువాయి)

న్నారే? మీకు నేను చేయగలిగిన సహాయమేదయినా వుంటే చెప్పండి.

ఓపెన్ కాలరు కుర్రాడు: ఈ రోజు పత్రికలో మీ స్టేట్‌మెంటు చూశామండీ!

మిస్టర్ నేర్: అలాగా? ఏలా వుందంటారు?

అదే కుర్రాడు: ఎక్కడ చూసినా మా విద్యార్థులు మీ స్టేట్‌మెంటును గురించే ముచ్చటించుకుంటున్నారండీ! అది చదివిన తరువాత చాలా ఉత్సాహపడుతున్నారండీ,

మిస్టర్ నేర్: మీ మిత్రులు ఓటు ఎవరికిద్దామనుకుంటున్నారు?

అదే కుర్రాడు: నిన్నటివరకూ వున్న పరిస్థితి వేరనుకోండి. కాని, నిజం చెప్పాలంటే, యీ రోజు మీ స్టేట్‌మెంటు చదివిన తరువాత సెవెన్టీ ఫైవ్ పర్సెంటు మీ వైపుకే మొగ్గారనుకోండి: మా విద్యార్థులందరూ వెంటనే ఒకచోట సమావేశమయ్యారు. ఎక్కువ మంది మిమ్మల్నే బలపరుస్తున్నారండీ.

మిస్టర్ నేర్: (సంతోషంతో) నేను వ్రాసినవాటిల్లో అసత్యం మాత్రం లేదున్నవండీ! వయసుతోపాటు మనసుగూడా ముసలిదయిపోయినవాళ్లు, యువకులకు ఏలా ప్రాతినిధ్యం వహించగలరు: యువకులకు మంచి నాయకత్వం కావాలి. శరీరం ముసలిదయినా, ఆలోచనలు ముసలివి కానటువంటి నాయకత్వం కావాలి. సంస్కరణకుభయపడనటువంటి నాయకత్వం కావాలి. అవసరమయిన మార్పులు తీసుకొని రావడానికి సొంత స్వార్థం లేనట్టి నటువంటి నాయకత్వం కావాలి.

అదే కుర్రాడు: మేము మా కాలేజీలో కూడా కొన్ని మార్పులు తీసుకురావాలని కోరుతున్నామండీ: కాని కమిటీవారు మా మాట వినిపించుకోవడమే లేదండీ;

మిస్టర్ నేర్: మీరు తగిన ఆందోళన జరిపి వుండవలసింది!

అదే కుర్రాడు: మేము స్ట్రయిక్ కూడా చేశామండీ.

మిస్టర్ నేర్: అక్కడే పొరపాటు చేశారు. మీరు కోరిన కోర్కెలేమిటి?

అదే కుర్రాడు: మేము ప్రస్తుతం వున్న ప్రిన్సిపాలును మార్చమన్నామండీ: ఆయన సరిగా బోధించడమూలేదు, సక్రమంగా పరిపాలన సాగించడమూలేదు. తుమ్మితే జరిమానా అంటాడు. దగ్గితే జరిమానా అంటాడు. ఆదేమంటే బయటకు నెట్టిస్తాడు. మా విద్యార్థులపట్ల ఆ ప్రిన్సిపాలు వ్యవహారంగానీ, వారి అనుచరుల వ్యవహారంగానీ చాలా అవమానకరంగా వుంటున్నదండీ!

మిస్టర్‌నేర్: (కొంచెం నిరుత్సాహంగా) అయితే మీకు కావలసిందేమిటి?

ఇద్దరూ: మాకు యోగ్యుడయిన ప్రిన్సిపాలు కావాలండీ!

మిస్టర్‌నేర్: (పూడిపోయిన గొంతుకతో) మీ కోర్కె సబబుగానే వుంది. కాని మీరు సమ్మె చేయకుండా చట్ట సమ్మతమయిన పద్ధతినేదయినా అవలంబించి వుండవలసింది. అలాచేస్తే బాగుండేది. ఆ కమిటీ

(మిగతా 6వ పేజీలో)

సాహితీస్రవంతి

ఎం. ఎల్. ఏ.

[వ్యంగ్య నాటిక]

★

మూలం: ఉపేంద్రనాథ్ 'అశ్క్'
అనువాదం: శ్రీ పోలు శేషగిరిరావు, ఎం. ఏ.

[ఎడంవైపు గోడ ప్రక్కగా ఒక పెద్ద టేబులు వుంటుంది. దానిమీద వరుసగా పుస్తకాలు పేర్చివుంటాయి. టేబులుమీద ఆ చివరా యీ చివరా రెండు ట్రేలు వుంటాయి. ఒక ట్రేలో అవసరమయిన కాగితా లుంటాయి. మరో ట్రేలో వార్తా పత్రిక లుంటాయి. వాటి మధ్యలో ఒకటి స్వర్ణ గజం చదరంగల గాజు పలక వుంటుంది. దానిక్రింద అనేక కాగితాలు అణిగి పడి వుంటాయి. గాజు పలక పుస్తకాల వరుసకూ మధ్య పెన్‌ట్రేతోవున్న ఇంకు స్టాండ్ వుంటుంది. ఆ గాజుపలక మీద అటూ యిటూ రెండు కలాలు పడి వుంటాయి.

టేబులుకు యిటువైపుగా ఒక సోఫా వుంటుంది, దానికి దగ్గరగా కుడివైపున ఒక పెద్ద స్టూల్ వుంటుంది. దానిమీద టెలిఫోను వుంటుంది. స్టూలుకు కుడివైపుగా వున్న ఒక పెద్ద బల్లమీద పరుపూ, దుప్పటీ పరచి వుంటాయి. మధ్యలో స్టూలుమీద వున్న ఫోనును అటు బల్లమీదనుంచీ, యిటు సోఫా మీదినుంచీ సులభంగా అందుకోవచ్చును. ఆ బల్లకు దగ్గరగా ఒక యాష్‌ట్రే కూడా వుంటుంది. ఎడంవైపు గోడప్రక్కగా ఒక బెంచీ, కొన్ని కుర్చీలూ పడివుంటాయి. ఎడమవైపుగోడకు రెండుకిటికీలుకూడా వుంటాయి. వాటి మధ్యగా గోడమీద ఒక కేలెండర్ వ్రేలాడుతూవుంటుంది. వరండాలోనికి వెళ్ళడానికి వీలుగా కుడివైపు గోడకు వున్న వాకిలి తెరచి వుంటుంది.

తెర లేవగానే మిస్టర్ సేట్ సోఫాలో కూలబడి వార్తాపత్రిక చూస్తూ కన్పిస్తారు.]

(టెలిఫోన్ బెల్ మ్రోగుతుంది)

(మిస్టర్ సేట్ పత్రిక ట్రేలో పడేసి టెలిఫోన్ అందుకుంటారు)

మిస్టర్ సేట్: హలో!

(కొంచెం బిగ్గరగా) హలో!

అవునవును, నేనే మాట్లాడుతున్నాను ఘనశ్యాం దాస్‌గారా? మీరా!.... మంచిది మంచిది! హరిజనసంఘం సెక్రెటరీగారా. బలారామ్‌జీ, మీరా! నమస్తే, నమస్తే? (కొంచెంనవ్వుతూ) సంగతు లేమిటి స్వామీ? నిన్నటి మీటింగు యెలావుందంటారు?

మంచిది, మంచిది? నా ఉపన్యాసం విన్న తరువాత వాతావరణం పూర్తిగా మారిపోయిందంటారా? హరిజను లందరూ నా పక్షనే వున్నారా? నన్నే బలపరుస్తున్నారా? సంతోషం. సంతోషం! చాలా సంతోషమండీ! అందరికీ నా వందనాలు అందజేయండి!

చాలా బాగుంది! మీరు చాలా బాగా సెలవిచ్చారు? యథార్థం యథాతథంగా సెలవిచ్చారు! చూడండీ! నిజంగా నేను నా జీవితమంతా పీడిత ప్రజలను ఉద్ధరించడానికే వినియోగించాను. మన సమాజంలో అట్టడుగున బడి అణగిపోతున్నవారిని పైకెత్తుకొని రావడానికే పాటు బడ్డాను. అందుకు చిన్న చిన్న పిల్లల విషయంలో గూడా నేను యెంతో శ్రద్ధ చూపుతూ, శ్రమపడుతూ వున్నాను. మన యిళ్ళల్లో యీ పనిపిల్లల పరిస్థితి యెంతశోచనీయంగావుందో చూడండి! వాళ్ళను పెంచుతున్న పద్ధతులుగానీ, వాళ్ళకు విద్యా బుద్ధులు గరపుతున్న విధానాలుగానీ యెంతనాటుగా, యెంత మోటుగా వున్నాయో చూడండి! వాళ్ళ ఆరోగ్యంసంగతి అసలు పట్టించుకోనేపట్టించుకోరు. వాళ్ళను అర్థం లేని నిర్బంధంలోవుంచి, అనవసరంగా ఒత్తిడిపెట్టి, వట్టి పనికి పందలుగా తయారు చేస్తున్నారు. వాళ్ళు పెద్దవాళ్ళయ్యే సరికి యెందుకూ పనికిరాకుండాపోతున్నారు. అవునంటారా? వాళ్ళను......

(చిన్నకుర్రాడు బలరామ్ లోపలికి వస్తాడు)

బలరామ్: నాన్నగారూ! నాన్నగారూ! మమ్మల్ని తరణాలకు...

మిస్టర్ సేట్: (ఫోనులో మాట్లాడుతూనే వుంటాడు. కాని స్వరం కొంచెం హెచ్చుతుంది.) అవునవును. నేను చెపుతున్నాను వినండి! నిజంగా నేను బాల బాలికలకోసం. వారి చదువు సంధ్యలకోసం. వారి ఆరోగ్యం కోసం. వారి వినోదంకోసం...

బలరామ్: (కొంచెం దగ్గరగా వచ్చి మిస్టర్ సేట్‌గారి చొక్కా అంచు పట్టుకొని గుంజుతూ) నాన్నగారూ,...

మిస్టర్ సేట్: (ఫోను అవతల పెట్టి కోపంతో) ఆగరా దౌర్భాగ్యుడా! ఆగు. నేను ఫోనులో మాట్లాడుతుంటే కన్పించడం లేదా? (బలరామ్ ఏడుస్తూ వుంటాడు).

మిస్టర్ సేట్: (ఫోనులో) క్షమించండి! (ఫోనులో) క్షమించండి! కొంచెం ఆగండి! ఇక్కడ కొంచెం గందరగోళంగా వుంది. పిల్లలు గోల చేస్తున్నారు. ఓ క్షణంలో మళ్ళీ మాట్లాడతాను. (మళ్ళీ ఫోను అవతల పెడతాడు.)

మిస్టర్ సేట్: (పిల్లవాడితో) ఒరేయ్ వెధవా! యిక్కడనుంచి వెళ్ళిపోతావా లేదా! అలా పందిలాగా గీ పెడతా వేంటురా? దౌర్భాగ్యుడా! (వాడి చెవులు పట్టుకొని మెలి పెడుతూ వాకిట్లోకి యీడ్చుకొనిపోతాడు. ఆ పిల్లవాడు ఆ వాకిట్లోనే చతికిలబడి యేడుస్తూ వుంటాడు.)

మిస్టర్ సేట్: (నౌకరును పిలుస్తాడు.) ఒరేయ్ రామ్‌లఖన్, ఓ రామ్‌లఖన్!

రామ్‌లఖన్: (బయటనుంచే) వస్తున్నా బాబుగోరూ! (పరిగెత్తుకుంటూ లోపలికి వస్తాడు.)

రామ్‌లఖన్: (రొప్పుతూ) అయ్యగోరూ, బాబుగోరూ!

మిస్టర్ సేట్: (నౌకరును కూడా పట్టుకొని బాదుతూ) ఓరి [illegible]! అలా వెధవలాగా [illegible] దున్నపోతులాగా వున్నావు. ఆ మాత్రం తెలి[illegible] రానిచ్చావురా? ఎందుకురానిచ్చావంటే మాట్లాడ వేమిటిరా మాదర్చోద్!

రామ్‌లఖన్: నన్నెందుకు కొడతారు బాబు గోరూ? అబ్బాయిగోరిని తీసుకుపోతున్నాగా! (బలరామ్‌ను చేతులు పట్టుకొని గదిలోనుంచి తీసుకుపోతుంటాడు.)

మిస్టర్ సేట్ — ఒరేయ్ విను! యెవ్వరినీ యిక్కడకు రానివ్వకు. ఎవరయినా వస్తే ముందుగా నాకు తెలియజేయాలి. తెలిసిందా? లేకపోతే నీ తాట వలిచేస్తాను, జాగ్రత్త! (నౌకరునూ, పిల్లవాణ్ణీ బయటకు నెట్టి గభాలున తలుపు వేసుకుంటాడు.)

మిస్టర్ సేట్: మూర్ఖుడు. అనవసరంగా నా టైమ్ పాడుచేశాడు. (ఫోను అందుకొని కొంచెం కర్కశంగా) హలో... (స్వరంలో వినయం తెచ్చిపెట్టుకొని) మంచిది. మంచిది! మీరింకా వున్నారా? (స్వరాన్ని అదుపులో పెట్టుకొని) నేను చెప్తున్నాను వినండి! మన యిళ్ళల్లోగానీ, బళ్ళల్లోగానీ, పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం వేసినట్టుగా, ముక్కుపచ్చలారని ఆ పసి బిడ్డలమీద పెద్దవాళ్ళు జరుపుతున్న అత్యాచారాలకు విరుద్ధంగా నిలబడి, ఆందోళన జరుపుతున్నవాణ్ణి మనప్రాంతంలో కల్లా నేను ఒక్కణ్ణే ననుకోండి! మన పాఠశాలల్లో కూడా ఆ పసిబిడ్డలను కొట్టకుండా, తిట్టకుండా, శారీరకంగానూ, మానసికంగానూ బాధించకుండా, గోడకుర్చీలు వేయించకుండా, గుంజీళ్ళు తీయించకుండా! ఈ పాత పద్ధతులను అరికట్టడానికి ఆందోళన సాగిస్తున్న వాణ్ణి నేనొక్కణ్ణే ననుకోండి!

పదుల పంచన పడుండి, పరాయివాళ్ళకు పనిపాటలు చేసిపెడుతూ, పస్తులతో కాలం గడుపుతూ, యజమానుల దౌర్జన్యాలకు గురవుతున్న నౌకర్లుఅనేకమంది వున్నారు. నిరపరాధులైన ఆ నౌకర్లపై జరుపుతున్న అత్యాచారాన్నీ, వారికి జరుగుతున్న అన్యాయాన్ని సమూలంగా రూపుమాపే వుద్దేశ్యంతోనే నేను నౌకర్ల సంఘాన్ని స్థాపించాను. అంతే కాదండోయ్! అచ్చమయిన బ్రాహ్మణ్ణయివుండి కూడా హరిజనుల పక్షంగా నిలబడ్డాను చూడండి! వారి కోర్కెలను సాధించడంకోసం, వారి హక్కులను కాపాడటంకోసం విసుగూ విరామం లేకుండా పాటుపడుతున్నాననుకోండి! ఆ పరమేశ్వరుడు మేలుచేస్తే, ఆ తిరుపతి వెంకటేశ్వరుడు కరుణిస్తే, ఆ శాసన సభలోకి అడుగు పెడితే యిక అప్పుడు...

(తలుపు తెరచుకుంటుంది.)

రామ్‌లఖన్: (వాకిట్లో నుండా తొంగి చూచి) బాబుగోరూ! పాకీ మనిషి...

మిస్టర్ సేట్: (ఫోనులో మాట్లాడుతూనే) నేను అక్కడకూడా హరిజనులకు సేవ చేస్తాను. మీరు హరిజనసభలో యీ విషయం వెల్లడించండి!

రామ్‌లఖన్: (కొంచెం లోపలికి వచ్చి) బాబుగోరూ......

మిస్టర్ సేట్: (కోపంతో ఫోనులోనే) వుండరా మూర్ఖుడా (ఫోనులోనే) సారీ, కాదు కాదు! మిమ్మల్ని కాదండీ! మా నౌకరును అంటున్నాను. (నిగ్రహించుకుంటూ సౌమ్యంగా నవ్వుతూ) అవును, అయితే మీరు ప్రచారం చేయండి! నేను అసెంబ్లీలో హరిజనుల హక్కులకోసం ఆందోళన జరుపుతానని చెప్పండి వాళ్ళ నందరినీ నా తరఫున ప్రచారం చేయమని చెప్పండి. నాకే ఓటివ్వమని చెప్పండి.

సరేనా ... ఏమంటారూ? ... మంచిది. మంచిది. నేను తప్పకుండా మీటింగుకు రావడానికి ప్రయత్నిస్తాను. ఏమి చేసేదండీ! తీరిక దొరకటం లేదు.

... హి - హి - హి ......(నవ్వుతూ) మంచిది మంచిది! నమస్కారం!

(ఫోను అవతల పెట్టి నౌకరుతో)

మిస్టర్ సేట్: ఒరేయ్, నీతో యిటు రావద్దని చెప్పలేదా?

రామ్‌లఖన్: యెవురన్నా వొస్తే ముందుగా మీతో సెప్పమన్నారు గదండీ? పాకీ మనిషి జీతం అడుగుతుందండీ!

మిస్టర్ సేట్: (కోపంతో) దానితో వచ్చే నెల రమ్మని చెప్పరా! నా కిప్పుడు తీరిక లేదు, వెళ్ళిపో! ఎవ్వరినీ రానివ్వకు!

పాకీమనిషి: (వాకిలి ప్రక్కగా నిలబడి) మీకేమండీ మా రాజులు! ఐశ్వర్యంలో మునిగితేలుతుంటారు. రెండు నెలల నుంచి ఒక్క పైసా యివ్వారుకాదు.

మిస్టర్ సేట్: చెప్పేశానుగా, వెళ్ళిపో! ఇప్పుడు నాకు తీరిక లేదు. (భగవానులు ప్రవేశిస్తాడు).

భగవానులు: బాబుగారూ, నమస్కారం!

మిస్టర్ సేట్: ఇప్పుడొచ్చా వెందుకు భగవానులూ?

భగవానులు: బాబుగారూ, నా లెక్క చూడండి!

మిస్టర్ సేట్: (నిర్లక్ష్యంగా) ఒరేయ్, చూస్తూనేవున్నావు గదరా! ఈ యెన్నికల మూలాన తీరికే దొరకడంలేదు. కొన్నాళ్ళు ఆగరా, తరవాత చూద్దాం!

భగవానులు: బాబుగారూ, యిక ఒక్క గడియకూడా ఆగను. మీరు నా లెక్క సరిపెట్టాల్సిందే!

మిస్టర్ సేట్: (కొంచెం బిగ్గరగా) కొన్నాళ్ళాగమని చెప్పానుగదరా? ఇక్కడ నాకు ఊపిరాడటం లేదు. నీవేమో 'లెక్క, లెక్క' అని గోలపెడతావు!

భగవానులు: మీ యింట్లో చాకిరి చేస్తే యెవరింటికి వెళ్ళి అడుక్కోమంటారండీ?

మిస్టర్ సేట్: మొన్ననేగదరా రెండు రూపాయలు పట్టుకెళ్ళావు?

భగవానులు: ఆ రెండు రూపాయలు ఇంకా యెక్కడున్నాయండీ! ఒక రూపాయి దారిలోనే కోమటికి సమర్పించుకున్నాను, ఒక రూపాయి వుంటే, యేదోరకంగా దానితోనే యీ పూట దాకా గడుపుతూ వచ్చాను.

మిస్టర్ సేట్ — (జేబులోనుంచి ఒక రూపాయి తీసి నేలమీద పారేసి) అయితే యీ రూపాయి తీసుకొని వెళ్ళు!

భగవానులు — ఈ రూపాయి నా కెందుకండీ! ఒక రూపాయీ, రెండు రూపాయలూ నేను అసలు తీసుకోను. మీరు నా లెక్కంతా చూడాల్సిందే! నా డబ్బంతా యివ్వాల్సిందే! మూడు నెలల నుంచి నాకు జీతం యివ్వకుండా మీ దగ్గరే అట్టిపెట్టుకున్నారు. ఇట్లా ఒకటీ, అరా యిస్తుంటే యెన్నాళ్ళు గడుస్తుందండీ? నాకూ పెళ్ళాం బిడ్డలున్నారు. వాళ్ళకు తిండీ, బట్టా కావాలి. నాకు మీరిచ్చే జీతం మాత్రం యెంతండీ? మాకిచ్చే నెల జీతం మీరొక రోజు కాఫీకి ఖర్చుపెట్టినంతవుండదు!...

మిస్టర్ సేట్: (కోపంతో) ఏమిటిరా నీవు వాగేది? చెప్పేశానుగదా? ఇప్పటికీ ఈ రూపాయి తీసుకొనివెళ్ళు! తరువాత చూద్దాం!

భగవానులు: నా జీతం నాకుపారేయండి! అందాకా మనం కదిలేదే లేదు. ఈరోజు నా డబ్బంతా తీసుకొని పోవాల్సిందే!

మిస్టర్ సేట్: (మరింత కోపంతో లేచి) ఏమన్నావురా? ఈ రోజు నీ డబ్బంతా తీసుకుపోవాల్సిందే? తీసుకొనిపోదువుగాని వుండు! అసలు నేను యివ్వనే యివ్వను వెళ్ళు! ఒక్క నయాపైసకూడా యివ్వను వెళ్ళు. వెళ్ళి నీ బాబుతో చెప్పుకో! నీకు దిక్కున్నచోట చెప్పుకో! కావాలంటే పోలీసుస్టేషనుకు కూడా రిపోర్టు చేసుకో! మూర్ఖుడా! పురుగులాగా పడి వుండేవాడికి యెంత పొగరెక్కిందిరా? నీ సంగతి నాకు తెలియదనుకున్నావురా? ఓరి గాడిదా? పందికొక్కులాగా అందినదల్లా మెక్కేవాడివి గదరా? పప్పులోనూ, ఉప్పులోనూ, ఊరగాయల్లోనూ, కూరగాయల్లోనూ యెన్ని డబ్బులు కొట్టేశావో నాకు తెలియదనుకున్నావురా? బజారునుంచి యేసరుకు తెస్తున్నా డబ్బులు మిగిల్చేవాడివి గదరా? ఇంతచేసినా నిన్ను ఒక్కమాట అన్నానటరా? ఇప్పుడెల్లా అదిరి పడతావటరా? సరేవెళ్ళు! ఇక్కడనుంచి తక్షణం వెళ్ళిపో! వెళ్ళి కోర్టులోదావా వేసుకో! నీమీద దొంగతనం కేసుపెట్టి, నీ చేత [illegible] ఆ గోదావరి నీళ్ళు త్రాగించకపోతే చూడు మరి నా తడాఖా!

భగవానులు: నిజమే బాబుగారూ! పేదవాడు యెంత నమ్మకంగా పనిచేసినా చివరకు వాణ్ణి 'దొంగ' అనే అంటారు. కలవాళ్ళు యెంతమంది కడుపు కొట్టినా, యెంతమంది కళ్ళల్లో కారం కొట్టినా యెన్నివేలు కాజేసినా, వాళ్ళను అనేవాళ్ళు వుండరు. చందాల పేరు పెట్టి యెన్నివేలు వసూలు చేసుకున్నా, వాళ్ళను......

మిస్టర్ సేట్: (నిప్పులు త్రొక్కిన కోతిలాగా లేచి) నీవు యిక్కడనుంచి కదులుతావా లేదురా? (నౌకరును కేకవేస్తాడు.) ఒరేయ్ రామ్‌లఖన్, రామ్‌లఖన్!

రామ్‌లఖన్: అయ్యగోరూ, బాబుగోరూ! (పరుగెత్తుకుంటూ లోపలికివస్తాడు)

మిస్టర్ సేట్: ముందు వీణ్ణి బయటకు నెట్టరా!

రామ్‌లఖన్: (ఆశ్చర్యపోతూ వున్న ఆ భగవానులవంకా సేటువంకా చూచి అదిరి పోయి, అతణ్ణి నఖశిఖపర్యంతం తేరిపార జూస్తూ) తణ్ణేనేనా బయట్కునెట్టేది? ఈయన మనిద్దరినీ యీడ్చి పారేత్తాడు బాబు గోరూ!...

మిస్టర్ సేట్: (రామ్‌లఖన్‌ను ప్రక్కకు నెట్టి) నీచేత యేమవుతుందిరా ఇంకా? (మిస్టర్ సేట్ భగవానులను పట్టుకొని బాదుతాడు. విసురుగా అతణ్ణి బయటకు నెట్టేస్తూ)

మిస్టర్ సేట్: వెళ్ళరా పంది! వెళ్ళు! వెళ్ళిపో యిక్కడనుంచి!

భగవానులు: కొట్టండి బాబుగారూ, కొట్టండి! మా జీతపురాళ్ళు మింగుకొని మీరు లక్షాధికారులు కాబోతారు!

(మిస్టర్ సేట్ అతణ్ణి బయటకు నెట్టి విసురుగా తలుపు వేసుకుంటాడు.)

మిస్టర్ సేట్: (రామ్‌లఖన్‌తో) ఇంకా నీవెందుకురా స్తంభంలాగా యిక్కడ నిలబడ్డావ్? వెళ్ళిపో అవతలికి!

(రామ్‌లఖన్ భయపడుతూ వెళ్ళిపోతాడు.)

మిస్టర్ సేట్: (పరుపువేసివున్న ఆ బల్లమీద నడుం వాలుస్తూ) పనికిమాలిన వెధవ, పరమ మూర్ఖుడు! ఎంతపొగరెక్కిందిరా! (మళ్ళీ లేచి గదిలో అటూయిటూ తిరుగుతూ వుంటాడు. బెల్‌నొక్కి నౌకరును పిలుస్తాడు)

మిస్టర్ సేట్: రామ్‌లఖన్. రామ్‌లఖన్!

రామ్‌లఖన్: (బయటనుంచివస్తూ) వస్తున్నా బాబుగోరూ! (లోపలికి వస్తాడు.)

మిస్టర్ సేట్ — ఇంకా పత్రిక రాలేదటరా?

రామ్‌లఖన్: వచ్చింది బాబుగోరూ! పెద బాబుగోరు చదువుతూవుంటారు. ఇప్పుడే తెచ్చిత్తా బాబుగారూ!

మిస్టర్ సేట్: ముందుఇక్కడికెందుకు తీసుకు రాలేదురా? పత్రికను ముందుగా యిక్కడికి తెచ్చివ్వమని యెన్నిసార్లు చెప్పాలిరా? వెళ్ళు త్వరగా తీసుకొనిరా! (రామ్‌లఖన్ పరుగెత్తుకుంటూ వెళ్ళిపోతాడు.)

మిస్టర్ సేట్: (అటూయిటూ తిరుగుతూ తనలోతాను అనుకుంటాడు) నాస్టేట్‌మెంటు యెంత గంభీరంగావుంది. విద్యార్థుల్లో గొప్ప సంచలనం బయలుదేరింది. అందరూ నన్నే బలపరుస్తున్నారు. (టెలిఫోన్ బెల్ వినపడుతుంది, గబగబా ఫోను అందుకుంటాడు. ఫోనులో నెమ్మదిగా)

మిస్టర్ సేట్: హలో! (కొంచెం బిగ్గరగా) హలో! ...... ఎవరుస్వామీ? ... లేబర్ యూనియన్ సెక్రటరీగారా? మంచిది, మంచిది నమస్తే! నమస్తే! ఏమిటండీ విశేషాలూ? మీ ప్రాంతంలోవాతావరణంయెలావుందంటారు?

ఏమిటీ? అందరూ నాకే ఓటిద్దా మనుకుంటున్నారా? యెంత సంతోషం! యెంత సంతోషం! నేను మీ మేలు మరచి పోలేనండి! మీకుయెంతోకృతజ్ఞుడనైవుంటానండి! నన్ను గురించి మీరు నిశ్చింతగావుండవచ్చునండి! నేను చెప్పేదొకటి చేసేదొకటి కాదండోయ్! ఏది చెపుతానో అదే చేస్తాను. ఏదిచేస్తానో అదే చెపుతాను. మీరు నా యెలెక్షన్ మానిఫెస్టో చదవలేదా? నేనుఎం.ఎల్.ఏ. నయితేయ్, అసెంబ్లీకి వెళ్ళటంతోనే అన్నిటికన్నముందు మీ సమస్యనే తీసుకుంటాను. కార్మికుల కష్టాలుపోగొట్టే వరకూ నిద్రపోను. శ్రమజీవులను ఉద్ధరించడంకోసం వారి స్థితిని బాగుపరచడంకోసం, వారికి విద్యా వైద్య సౌకర్యాలు కల్పించడంకోసం. వారి జీవితాలకు శాంతి సౌఖ్యాలు సమకూర్చటం కోసం నా శక్తివంచన లేకుండా కృషిచేస్తాను. కార్మికుల హక్కులను కాపాడే బిల్లును కూడా శాసనసభలో ప్రవేశపెడతాను.

ఏమిటీ? అవునవును, ఆ విషయం గూడా నేను మరచిపోలేదండోయ్! ఈ రోజుల్లో శ్రమజీవులు యెన్ని బాధలు పడుతున్నారో నాకు తెలుసు. ఈ పెట్టుబడిదారులు నిర్దాక్షిణ్యంగా నిరుపేదలైన కార్మికుల పొట్టగొడుతున్నారు, అనేక నెలలుగా వారికి జీతా లివ్వకుండా, ఆకలితో మాడ్చి చంపుతున్నారు. ఈ పెట్టుబడిదారులందరూ కారులో నుంచి కాలు క్రిందపెట్టరు. పెద్ద పెద్ద హోటళ్ళలో హాయిగా విందులు ఆరగిస్తూ వుంటారు. కాని రాత్రింబగళ్ళు చెమటోడ్చి పని చేసే ఆ కార్మికులు కూలిడబ్బులు అడగ్గానే, డబ్బు లేదని, వ్యాపారం మందగించిందని, నష్టం వచ్చిందని, నానా వంకలూ పెట్టి వారి కడుపు కొడుతుంటారు. నేను ఎం. ఎల్. ఏ. నయిన తరువాత అసెంబ్లీకి వెళ్ళి కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులన్నీ ప్రభుత్వమే విచారించాలనీ, గర్భదరిద్రులయిన కార్మికుల జీతాలను మూడు నెలల కన్న మించి వుంచుకున్న యజమానులమీద కేసులు పెట్టి వారిని ప్రభుత్వం శిక్షించాలనీ ఒకబిల్లు ప్రవేశపెడతాను.

అవునండోయ్! మీరు కోరిన యీ కోర్కె చాలా బాగుగా వుంది. నేను ఎం. ఎల్. ఏ. నయిన తరువాత అసెంబ్లీకి వెళ్ళి మీ డిమాండును పూర్తిగా బలపరుస్తాను, వారానికి 42 గంటలు పని వుండాలని కోరడం చాలా సమంజసంగా వుందండీ! రోజల్లా పని చేయమంటే యెలా చేయగలరు చెప్పండీ? ఆఖరుకు మనిషికీ పశువుకూ తేడా అంటూవుండాలిగదా? రోజుకు పదమూడు గంటలు పని చేస్తున్నారంటే మాటలా? అలా చేసి వాళ్ళు ఎన్నాళ్ళు బ్రతుకుతారు చెప్పండి! పని చేయడానికి కూడా పరిమితి అంటూవుండాలి గదండీ!

(నెమ్మదిగా తలుపు తెరచుకుంటుంది. ఎడిటర్ లోపలికి ప్రవేశిస్తాడు.)

(ఎడిటర్ బక్కపల్చగా వుంటాడు. కళ్ళకు మొద్దు అద్దాల జోడు వుంటుంది. గవదలు జారిపోయి వుంటాయి. అనేక రోజులనుంచి పని భారంతో క్రుంగిపోతున్నట్లుగా కన్పిస్తుంటాడు.)

(నెమ్మదిగా తలుపువేసినిలబడేవుంటాడు).

మిస్టర్ సేట్: (ఎడిటర్‌తో) మీరుకూర్చోండి (ఫోనులో) మా ఎడిటర్‌గారు వచ్చారండీ! మంచిది, మంచిది! సాయంత్రం మీటింగు వుందంటారా? నేను తప్పకుండా వస్తానండీ! ఇంకేమయినా విశేషాలు వున్నాయా? సరే. మంచిది, మంచిది, నమస్కారం! (ఫోను అవతల పెడతాడు)

మిస్టర్ సేట్: (ఎడిటర్‌తో) నిలబడేవున్నారేమండీ? కూర్చోండి!

ఎడిటర్—అ...ఏమీ లేదండీ! (నెమ్మదిగా బల్లమీద కూర్చుంటాడు. ఇంతలో రామ్‌లఖన్ పత్రిక తీసుకొని వస్తాడు.)

రామ్‌లఖన్—పెదబాబుగోరు యివ్వ లేదండీ! నేనే బలవంతంగా లాక్కొచ్చాను బాబుగోరూ!

మిస్టర్ సేట్—(పత్రిక తీసుకొని) సరే! అవతలకు వెళ్ళు! బయట వరండాలో కూర్చో! (కుర్చీని బల్ల దగ్గరకు జరుపుకొని కూర్చుంటాడు. కాళ్ళు బల్లకు తన్నిపెట్టి పత్రిక చదువుతూ వుంటారు)

ఎడిటర్: నేను...నేను...!

మిస్టర్ సేట్: (పత్రిక చూసి) సంగతేమిటో సెలవియ్యండి?

ఎడిటర్: (నీళ్ళు నములుతూ) సంగతేమిటంటే...నేను...నా...నా కళ్ళు బాగా దెబ్బతిని పోయాయండీ!

మిస్టర్ సేట్: అయితే మీరు డాక్టరుకు చూపించి వుండవలసిందీ! చెప్పండి! డాక్టరు మందుల పేర ఒకచీటి వ్రాసిచ్చి వుంటారా?

ఎడిటర్: అదికాదండీ (ఉమ్మిని దిగమింగుతూ) అసలు సంగతేమిటండీ, నా కళ్ళు యింతభారాన్ని మోయలేక పోతున్నాయండీ! మీకు తెలియనిదేముందండీ! రోజూ పగలు పన్నెండు గంటలకు వస్తున్నాను. ఇప్పుడు పదకొండున్నరకే వస్తున్నాను. సాయంత్రం ఆరు, ఏడుగంటలకు యింటికి వెళ్ళిపోతున్నాను. మళ్ళీ రాత్రి తొమ్మిది గంటలకు వస్తే, ఆ తరువాత యింటికి వెళ్ళే సరికి రాత్రి ఒంటి గంట అవుతుంది. అప్పుడప్పుడు రెండూ మూడు కూడా అవుతుంది.

మిస్టర్ సేట్: అయితే అంతసేపు కూర్చోకుండా త్వరగా పని ముగించుకొనివెళ్ళండి...

ఎడిటర్: పని చాలా యెక్కువగావుందండీ! త్వరగా ముగించుకొని వెళ్ళడానికి మేము మాత్రం యెంతమందిమి వున్నామండీ? నేను వున్నాను, నాకు తోడు మరో యిద్దరువున్నారు. వారిద్దరూ ఒక వ్యాసం వ్రాయలేరు. ఒక వ్యాసాన్ని సరిగా అనువదించలేరు. పత్రిక ఏ పరిస్థితిలోనూ ఎనిమిది పేజీలకు తగ్గకూడదంటారు. ఆదరాబాదరాగా పనిపూర్తి చేయకుంటే యేదయినా వార్త మిగిలిపోవచ్చును. అప్పుడు మీరు కోపపడతారు...

మిస్టర్ సేట్: అవునవును, వార్తలు మాత్రం మిగిలిపోగూడదు.

ఎడిటర్: అదీగాక మీటింగుల్లోమీరిచ్చిన ఉపన్యాసాల రిపోర్టులు వచ్చేవరకూ యెదురు చూస్తూ వుండాలి. వాటినన్నిటినీ దిద్ది సరి చేసేసరికి రాత్రి రెండుగంటలవుతుంది. ఈ పరిస్థితిలో యింకా ముందుగా యెలా వెళ్ళగలమో మీరే చెప్పండి?

మిస్టర్ సేట్: అయితే మీరనేదేమిటీ?

ఎడిటర్: మీతో యిదివరకే మనవిచేసుకున్నాను గదండీ? నాకు తోడు మరో యెడిటర్‌ను కూడా నియమిస్తే బాగుంటుంది. పగలు ఆయన వస్తుంటాడు. రాత్రిపూట నేను వస్తుంటాను. వారానికొకసారి మా డ్యూటీకూడా మారుస్తుంటూ వుంటాము. అందుచేతన...

మిస్టర్ సేట్: అది అసంభవమని యిదివరకే చెప్పాను గదండీ! మరో యెడిటర్‌ను నియమించడం సాధ్యంకాదు. అది అనవసరం. పత్రిక లాసులో నడుస్తున్నసంగతి మీకు తెలియనిదేగదా? మరో యెడిటరు జీతాన్ని మనమెక్కడ మోయగలం? వచ్చే నెలనుంచి మీకే మరో అయిదురూపాయలు పెంచుతాను లెండి!

ఎడిటర్: నా ఆరోగ్యంకూడా అంత బాగాలేదండీ! రోజూ పన్నెండుగంటలు, పదమూడు గంటలు విశ్రాంతికూడా లేకుండా యీ కష్టం పనిచేయలేనండీ!

మిస్టర్ సేట్: ఎవరో మూర్ఖులు మాట్లాడినట్లుగా మీరు మాట్లాడుతారేమండీ? ఆరు మాసాలకు అయిదురూపాయల ఇంక్రిమెంటు ఆఖరుకు గవర్నమెంటు కూడా యివ్వడం లేదు గదండీ! మీరు పని మానేయాలనుకుంటే సంతోషంగా మానేయండి! ఒకరేమిటి? కావాలంటే కావలసినంత మంది ఎడిటర్లు దొరుకుతారు! కాని ...

(రామ్‌లఖన్ లోపలికి వస్తాడు.)

రామ్‌లఖన్: బయట యిద్దరు కుర్రోళ్ళు నిలబడివున్నారు బాబుగోరూ! మిమ్మల్ని సూడాలంటున్నారు.

మిస్టర్ సేట్: ఎవరయి వుంటారు?

రామ్‌లఖన్: యెవరో స్టూడెంటులంట బాబుగోరూ!

మిస్టర్ సేట్: వెళ్ళి లోనికి పిల్చుకొనిరా! (ఎడిటర్‌తో) ఈరోజు పత్రికలో పడిన నా స్టేట్‌మెంటు కాలేజీ కుర్రాళ్ళమీద బాగా పనిచేసిందనుకుంటాను?

ఎడిటర్: (ముఖం బిగదీసుకొని) తప్పకుండా పనిచేసి వుంటుంది.

మిస్టర్ సేట్: అందులో నేను విద్యార్థుల కోర్కెలను బలపరిచాను. విద్యార్థిసంఘం విశ్వవిద్యాలయం ముందుంచిన కోర్కెలన్నిటినీ బాగా సమర్థించాను,

[ఇద్దరు కాలేజీ కుర్రాళ్ళు ప్రవేశిస్తారు. ఇద్దరూ సూటులో వుంటారు. ఒక కుర్రాడికి 'టై' వుంటుంది. రెండో కుర్రాడు ఓపెన్ కాలర్‌షర్టు తగిలించుకొని వుంటాడు.]

ఇద్దరూ: నమస్తే సేట్‌జీ!

మిస్టర్ సేట్: నమస్తే కూర్చోండి!

(ఇద్దరూ బెంచీమీద కూర్చుంటారు)

మిస్టర్ సేట్: ఏదో పనిమీద వచ్చినట్లు

(మిగతా 4 వ పేజీలో)

పాత్రలు:

మిస్టర్ సేట్ :- ఒకదినపత్రిక యజమాని, శాసనసభకుపోటీ చేస్తున్న అభ్యర్థి.
రామ్‌లఖన్ :- వారి నౌకరు.
భగవానులు :- వారి వంటవాడు.
ఇద్దరు కాలేజీ విద్యార్థులు.
ఎడిటర్.
శ్రీమతి సేట్.
చిన్న కుర్రాడు బలరామ్.
సమయం—ఉదయం 8 గంటలు.
స్థలం—మిస్టర్ సేట్‌గారి బంగళాలో డ్రాయింగ్ రూమ్.

కాంగ్రెసుకు ఓటీయవద్దయ్యా!

శ్రీ

కల్లకపటాలేని - సిద్దయ్యా - యీ
కాంగ్రెసును నమ్మిచెడ - వద్దయ్యా॥

గాంధియాశయములను - గంగలో గలుపవై
చిదిముడుల బెంచారు - సిద్దయ్యా - వారి
యడుగు జాడల నడువ - వద్దయ్యా॥

తరతరాలుగనున్న - నిరుపేదరికమునే
చిరతరము జేశారు - సిద్దయ్యా - వారి
దరిజేరి మోసపో - వద్దయ్యా॥

సంఘాన మునులంబు - సంభవించిందేమొ
నడివీధి పాలైరి - సిద్దయ్యా - వట్టి
నగుబాటు సంఘమిక - వద్దయ్యా॥

ఉప్పు పప్పుకునారు - ఉపవసించిన వారు
శిసులను బెంచారు - సిద్దయ్యా - నీకు
సిగ్గున్న ఓటీయ - వద్దయ్యా॥

కంట్రాక్టరు హస్త - కంకణంబుగ నిల్చు
గణపతులు వస్తారు - సిద్దయ్యా - యింటి
గడపెక్కిరానీయ - వద్దయ్యా॥

పర్మిట్లనుండెట్టి - పట్టిరోయ్ లంచాలు
లంచగొండుల సేవ - సిద్దయ్యా - మనకు
లజ్జాకరముగాన వద్దయ్యా॥

పాడిపంటలకోడ - బరగు నీ దేశాన
కూటికరువును గూర్చె - సిద్దయ్యా - వారి
ఓటిచ్చి భంగపో - వద్దయ్యా॥

కూటికుండ దొకడు - కోటికుండు నొకడు
హెచ్చుతగ్గులు గూర్చు - సిద్దయ్యా - కొండ
ముచ్చులీగద్దెపై - వద్దయ్యా॥

దేశాన్ని అప్పులన్ - దేల్చి పన్నుల బెంచి
ప్రజల నెత్తురు పీల్చె - సిద్దయ్యా - వారి
ప్రస్తావనను మనకు - వద్దయ్యా॥

బంజరు పంచుమని - బాహాటముగ జెప్పి
తొంటచేయిజూపె - సిద్దయ్యా - అట్టి
తొత్తులే మనకింక - వద్దయ్యా॥

మద్యపానమురద్దు - మనకు శాసించారు
బ్రాంది సేవించారు - సిద్దయ్యా - పెట్టి
బడుగు కాంగ్రెసువారు - వద్దయ్యా॥

చెమటోడ్చి పనిసేయు - శ్రమజీవుల నదల్చి
దెత్తమాడించేటి - సిద్దయ్యా - పైని
పెత్తనపు కాంగ్రెసిక - వద్దయ్యా॥

దొరతనములో బ్లాకు - దొడ్డగా జరిగింది
అరికట్టలేరాయె - సిద్దయ్యా - వట్టి
యసమర్థులకు ఓటు - వద్దయ్యా॥

తల్లి గర్భమునుండి - తరలివచ్చెడితీరు
మనుజులందరిదొకటి - సిద్దయ్యా - జాతి
మతభేద కాంగ్రెసిక - వద్దయ్యా॥

పదవి వ్యామోహాన - పల్లెలందునపోరు
గూరుకుదురువారలో - సిద్దయ్యా - కుట్ర
దారులకు ఓటీయ వద్దయ్యా॥

సంచులాదిగ ధనము-నుంచి నీముంగిటను
వలనొడ్డి లాగెదరు-సిద్దయ్యా-మనను
చలియించి ఓటీయ-వద్దయ్యా॥

మందితోవచ్చి నిను-బందిదొడ్డినిబెట్టి
చీకాకుజేయుదురు-సిద్దయ్యా-భయద
రాకాసులకు వెరవ-వద్దయ్యా॥

తేనెపూసిన కత్తి-తెలియుమజ్ఞానుడా
అయిదేళ్ళచిదిసీకు-సిద్దయ్యా-తప్ప
దభిమానమునుజూప - వద్దయ్యా॥

వంటింటికుందేలు-వలె చిక్కె నీచేత
సాధించరా కక్ష-సిద్దయ్యా-బడుగు
సంఘంపు పోతింక-వద్దయ్యా॥

రోసంబు నీకున్న-మీసంబుదువ్వరా
కాంగ్రెసును దించరా-సిద్దయ్యా-వెర్రి
కాంక్షలోబడి ప్రగ్గవద్దయా॥

కాంగ్రెసయ్యల తీరు-కడకు నీ కన్నీరు
ప్రతిఫలంబని యెంచు-సిద్దయ్యా-నీవు
పతితేక ఓటీయ-వద్దయ్యా॥



సోల్ సెల్లింగ్ ఏజంట్లు
నాగి సేల్సు కార్పొరేషను.
177, జగన్నాథ్ శంకర్ సేఠ్ రోడ్, బొంబాయి-4 బిఆర్
TELEGU

ప్రధాన మంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి

ఇది సాధారణమైన విజ్ఞప్తి కాదు

"వెనువెంటనే రెండవసారిగా ఇప్పుడు ఏర్పడిన ఘోరమైన అనావృష్టి పరిస్థితులవల్ల లక్షలాది మన దేశ ప్రజల శ్రేయస్సుకు విఘాతం కలుగుతున్నది. వారి జీవితాలకు పెద్ద విపత్తు కలుగుతున్నది...

"అనావృష్టి ప్రాంతాలలోను, కొరతఏర్పడిన ప్రాంతాలలోను బాధలకు గురిఅవుతున్న ప్రజలకు భారీయెత్తున సహాయం చేయవలసిందని ప్రతి వ్యక్తికీ నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

"నగదు రూపంలోగానీ, వస్తు రూపంలోగానీ చెక్కులను, విరాళాలను ప్రధాన మంత్రి కరువు సహాయక నిధి, క్యాబినెట్ సెక్రటేరియట్ రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ - 4 కు పంపవచ్చు."

ఇందిరా గాంధీ, ప్రధాన మంత్రి

ప్రధాన మంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి

DA66/F-2

ప్రధాన మంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి

'పిన్ని' లో అన్యోన్యానురాగాల సన్నివేశంలో భార్యా భర్తలుగా దేవిక, రేలంగి

సోవియట్ లో ఆయాపాత్రలకు తగిన రీతిగా నటుల

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

('పదండి ముందుకు' చిత్రాన్ని సోవియట్ చలన చిత్రోత్సవాలలో ప్రదర్శించిన సందర్భంగా అక్కడకు వెళ్ళిన ముగ్గురిలో: శ్రీ గుమ్మడి, శ్రీ మధుసూదనరావులతో విశాలాంధ్ర విలేకరి గోష్ఠిని గత రెండు వారాలలో ప్రచురించాము. ఇప్పుడు మూడవ వ్యక్తి శ్రీమతి జమునతో జరిపిన గోష్ఠిని ప్రచురిస్తున్నాము —సం)

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

ప్రశ్న: మీ సోవియట్ సందర్శన ఎలా వుంది?

జవాబు: మంచు కురవడంవల్ల మాస్కో విమానాశ్రయం మూసివేశారు. అందువల్ల లెనిన్‌గ్రాడ్‌లో దిగాము. అక్కడకూడా అదే సమస్య ఎదురై లండన్ వెళ్ళవలసివచ్చింది. ఆ రోజు అక్కడ వుండి, వెళ్ళాము. ఈ ఆలస్యంవల్ల చలనచిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొనలేకపోయాము. మాస్కోలో గాని, ఇతరచోట్లగాని మాకు నటీనటులు, దర్శకులు, తదితరులు స్వాగతమిచ్చారు. మరునాడు మాస్కో బోల్షాయ్ థియేటర్ ప్రక్కనకట్టిన కొత్త నాటకశాలలో "లైలా-మజ్నూ" చిత్రం చూపించారు.

ప్రశ్న: సోవియట్ చలన చిత్రాలను గురించి మీరేమి చెబుతారు?

జవాబు: బాకు, యారవాన్‌లలో మేము చూసిన చిత్రాలు చాలబాగున్నాయి. ఫొటోగ్రఫీగాని, దర్శకత్వంగాని, చెప్పలేం తగ్గవు. కథ ఎంతో సింపుల్‌గా వుంటుంది! ఒక చిత్రంలో చిన్నపిల్లలు నటించారు. పల్లెటూరునుంచి హుషారైన ఒక చిన్నమ్మాయి పట్టణానికి తీసుకురావడం ఆ పాపను సర్కస్‌లో పెట్టడం, తర్వాత ఆ అమ్మాయికి ఒక పెద్దింటిపాపతో పరిచయం జరుగుతుంది. ఆ పెద్దింటి అమ్మాయికోసం యీ చిన్నపాప ప్రాణాలర్పిస్తుంది. ఈచిత్రాన్ని చాలచక్కగా నిర్మించారు, చిన్నపిల్లలు అద్భుతంగా నటించారు.

ప్రశ్న: సోవియట్ చిత్రాలలో నటీనటులను ఎన్నికచేసుకోవడంలో దేనికి ప్రాముఖ్యత నిస్తారు?

జవాబు: సోవియట్ దేశంలో కథలోని పాత్రకు ఎక్కువ విలువ నిస్తారు. ఆ పాత్రకు తగిన వ్యక్తులనే ఎన్నుకుంటారు. అంతేగాని బాగా పేరుగాంచినతారలనిగాని, అనుభవజ్ఞులనిగాని ప్రాధాన్యమివ్వలేదు. మన పరిశ్రమలో లాగ పలానా వ్యక్తులను తీసికోమని సిఫారసు లేమి వుండవు. ఒక ఉదాహరణ చెబుతాను. 'యుద్ధము-శాంతి' చిత్రంలో నటాషాపాత్రను లూద్మిలా అనే ఒకకొత్త నటిచేత తీసినారు. ఈమె ఇంతవరకు ఏ చిత్రంలోను నటించలేదు. లూద్మిలా కన్నా పేరుగాంచిన, అనుభవం కలిగినవారు చాలామంది వున్నారు. అయినప్పటికీ సోవియట్ నాటకరంగం నుండి లూద్మిలాను ఆపాత్రకు ఎన్నిక చేసుకోవటంలో వారు పాత్రకు తగినవారినే ఎన్నుకుంటారనేది విదితమవుతున్నది.

ప్రశ్న: సోవియట్ సినిమా పరిశ్రమ ప్రభుత్వ యాజమాన్యం క్రిందనున్నది గదా, దానిపైన మీ అభిప్రాయం ఏమిటి?

జవాబు: నా దృష్టిలో అది చాలా మంచి పద్ధతే అనుకుంటాను. దానివల్ల చాలప్రయోజనాలున్నాయి. బాధ్యతలన్నీ ప్రభుత్వమే తీసుకున్నప్పుడు, నటీనటులకుగాని, దర్శకులకుగాని ఏ విధమైన బాధలు లేకుండా వారిబాధ్యతలను సక్రమంగా నిర్వహించగలుగుతారు. అంతేకాకుండా సినీ పరిశ్రమకు అవసరమైన అన్ని సౌకర్యాలు లభిస్తున్నప్పుడు సోవియట్ సినీ పరిశ్రమ ఎన్నో కొత్త కొత్త ప్రయోగాలు చేయగలుగుతున్నారు. సహజంగా ఎంతనిచ్చినప్పటికీ అవి సినీ పరిశ్రమకు, కళాకారులకు అనుకూలమైనవి. ఉత్తమమైన చిత్రాలనిర్మాణానికి అనువైనది.

ప్రశ్న: సోవియట్ సినీ పరిశ్రమలో మేకప్ విషయంలో, మనకన్నా అధునిక పద్ధతులేమైనా పాటిస్తున్నారా?

జవాబు: ఈ విషయంలో వారు చాలా అభివృద్ధి చెందారు. మన తెలుగు సినిమాల్లో ఒక పురుషవేషం మేకప్ వేయాలంటే కొన్ని గంటలు పడుతుంది. ఇంత సేపు మేకప్‌తో వుండి, తర్వాత షూటింగు అయి, మేకప్ తీసేసరికి శరీరం కూడా దెబ్బ తింటుంది. కాని సోవియట్ దేశంలో అలా కాదు. వాళ్ళు ప్లాస్టిక్ ముఖాలుపయోగించడంవల్ల శరీరానికి ఏ హాని లేకపోవడమేగాక, మేకప్ త్వరగా అవుతుంది. ఈ విషయంలో వారు బాగా అభివృద్ధి సాధించారనే చెప్పాలి.

ప్రశ్న: సినీ కళాకారులను చూస్తే మన దేశంలో లాగా గుంపులు గూడుతారా?

జవాబు: సోవియట్ యూనియన్‌లో సినిమా కళాకారులను చూసి ప్రజలు ఏమీ ఎగబడరు. వారికి అదేమీ ప్రత్యేకత అనిపించదు. అందువల్ల మేము చూడదగ్గ ప్రాంతాలకు సరదాగా నడచి వెళ్ళే అవకాశం కలిగింది. అదే మన దేశంలోఅయితే అంత స్వేచ్ఛగా వెళ్ళలేము. కాని కొన్నిచోట్ల అక్కడ కూడా జనం కొద్దిమంది వచ్చారు. అది కేవలం భారతీయ కళాకారులవడం. అందుచే మేము భారతీయ సంప్రదాయ ప్రకారం చీరధరించి ఉండడంవల్ల, వారికి చూడడానికి చాలా సరదాగా వుంది. అయితే మన జనంలాగా వారు మొరటుగా ప్రవర్తించరు. చాల మర్యాదగా తోసుకోకుండా నిలబడి చూస్తారు. అంతేగాని, అదే సోవియట్ సినీ కళాకారులైతే అసలు వారికి సర్వ సామాన్యమే.

ప్రశ్న: భారతీయ చిత్రాలు చూస్తున్నప్పుడు సోవియట్ ప్రేక్షకులలో చలనం ఎలా వుంటుందో గమనించారా?

జవాబు: భారతీయ చిత్రాలంటే వారి కెంత అభిమానమో ఒక్క ఉదాహరణ చెప్తాను. మా చిత్రం "పదండి ముందుకు" మా కోర్కెపై మాస్కోలో ప్రదర్శించబడినప్పుడు, రాత్రి 8 గంటలకు పలానా చిత్ర ప్రదర్శన వుందని సాయంత్రం 6 గంటలకు రేడియో ప్రకటన యిచ్చారు. జనం రారేమోనని నాకు చాల నిరాశగా వుండేది. కాని ఆ రెండు గంటలోనే వేయిమందివచ్చి హాలు నిండిపోయింది. నేను చాల ఆశ్చర్యపోయాను. దీనినిబట్టి మన చిత్రాల మీద వారికున్న అభిమానం తెలుసుకోగలం. ప్రేక్షకులతో కలిసి "పదండి ముందుకు" హిందీచిత్రం "ఆహ్" చూశారు. వారికి మన సంగీతం, నృత్యాలు అంటే చాల యిష్టం. దుఃఖ సన్నివేశాల్లో మనలాగే వారు ముఖ్యంగా స్త్రీలు కంటతడి పెడతారు.

ప్రశ్న: సోవియట్ యూనియన్‌లో చిన్న పిల్లలను గురించి మీరేమి చెబుతారు?

జవాబు: సోవియట్ ప్రభుత్వం చిన్న పిల్లల విషయమై తీసుకుంటున్న జాగ్రత్త వారికి కల్పించిన వసతులు కళ్ళార చూడవలసినదే. ఎంతో శ్రమకోర్చి పెంచుతారు పిల్లల్ని! చిన్నపిల్లలు తీసిన చలన చిత్రాన్ని చూశాము. ఆ సన్నివేశాలు ఎంతో చక్కగా చిత్రించారు. ఆ పిల్లలు నటించడంగాని వారు తీసిన షాట్స్‌గాని చూసి, ఇన్ని చిత్రాల్ని నటించిన మేము తలవంచుకోవలసి వచ్చిందనుకోండి! మరో సంఘటన. యారవాన్‌లో చిన్నపిల్లలకు సంగీత నాటకశాల వుంది. అక్కడ బాలబాలికలు ఒక ప్రదర్శన యిచ్చారు.

ఆ చిన్నపిల్లలు ఎంతో స్వేచ్ఛగా స్టేజిమీదకు వచ్చారు. ఒక 6 ఏండ్ల అమ్మాయి పియానో వాయించడానికి వచ్చింది. దానంతఎత్తు కూడా లేదు. అదిఅందకపోయేసరికి వెంటనేప్రక్కనున్న పుస్తకాలు తెచ్చి కుర్చీపైన వేసుకొని కూర్చుంది. నిజంగా సోవియట్ చిన్నపిల్లలు చేస్తున్న యీ పనులు చూస్తున్నప్పుడు మేమెంతో ముగ్ధులమై ఆనంద బాష్పాలు రాల్చామనుకోండి!

ప్రశ్న: లెనిన్‌గ్రాడ్‌లో మీరుచూసిన వాటిపై మీ అనుభూతి ఏమిటి?

జవాబు: లెనిన్‌గ్రాడ్‌లో హెర్మిటేజ్ మ్యూజియం. జర్మన్‌యుద్ధంలో నశించిపోయిన సైనికుల గ్రేవ్‌యార్డు చూశాము. నిజంగా హెర్మిటేజ్ మ్యూజియం చూడవలసిందే గాని, వర్ణింప నలవిగానిది. బంగారుతో చేయబడిన వస్తువులన్ని భాగానికి తీసికెళ్ళారు. మనం ఏదో పెద్దఅభివృద్ధి చెందా మనుకుంటాము. కాని కొన్ని వందల సంవత్సరాల క్రితమే వుంగరంలో గడియారం, చేతికర్రలో గడియారం, బంగారంతో చేసిన గుర్రపు జీను, బంగారు స్తంభాలు, అనేక రకాల ఆభరణాలూ, పూర్వ తన రాజులు వాడినవే అవన్నీ అక్కడ వుంచారు. నిజంగా ఆ వస్తుప్రదర్శన విధానాన్ని ఏరా చూడవలసిందే, తర్వాత గ్రేవ్ యార్డుకు వెళ్ళాము. అక్కడ సైనికుల, సామాన్య ప్రజలు చనిపోతూ వ్రాసిన ఉత్తరాలను, వారి చేతిలోని వస్తువులను అలాగే ఒక మ్యూజియంలాగా ఏర్పరచారు. ఒక చిన్న పాప చనిపోతూ వ్రాసిన ఉత్తరం చదివి చెప్పారు. ఆపాపపాఠశాలనుంచి ఇంటికి పోతూ, జర్మన్ బాంబులకు గురై చనిపోయింది. ఆమె తన తల్లికి వ్రాసిన ఉత్తరంలో - "అమ్మా నేను చనిపోతున్నాను. నీవుఎక్కడున్నావో, చనిపోయే ముందు నిన్ను చూడలేకపోతున్నాను" అని వుంది. అది విన్నప్పుడు మాకు నిజంగా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయనుకోండి! ఇలాంటి బాధలు అనుభవించిన వారికి స్వాతంత్ర్య విలువంటే ఏమిటో బాగా తెలుసు. కాని మన దేశంలో స్వాతంత్ర్యం విలువను రోజురోజుకు దిగజార్చి వేస్తున్నారు.

ప్రశ్న: సోవియట్ దేశంలో భారతీయ భాషలు నేర్చుకున్న వారిని కలిశారా?

జవాబు: సోవియట్ ప్రజలకు చాలమందికి భారతీయ భాషలు వచ్చు. కాని భాషను నేర్చినా అంతే వారి మాతృభాషలకు అంత విలువ నిస్తారు. హిందీ, తమిళం, తెలుగు నేర్చుకొన్నవారు ఎంత చక్కగా మాట్లాడుతారు. శ్రీ ఉప్పల లక్ష్మణరావుగారి యింటికి వెళ్ళినప్పుడు తెలుగు నేర్చుకొని అనువాదం చేస్తున్న ఒక మహిళను కలిశాము. ఆమె తెలుగు మాట్లాడుతుంటే మనం సిగ్గుపడాలి. అంత చక్కగా మాటాడింది. మరో ఏడు మందికూడా తెలుగు నేర్చుకుంటున్నారు. మాస్కోలో మన తెలుగు విద్యార్థులను కూడా కలిశాము.

ప్రశ్న: సోవియట్ సందర్శన తర్వాత కొన్ని ఇతర రాజ్యాలకు వెళ్ళారు కదా, వాటి విషయం కూడా వివరిస్తారా?

జవాబు: సోవియట్ తరువాత లండన్, రోమ్, ప్యారిస్, కైరో (లెబనాన్)లకు వెళ్ళాము. కాని సోవియట్ దేశంలో భారతీయులకు లభించిన ఆప్యాయత, గౌరవం మరెక్కడా కనిపించదు, లండన్‌లో మరీ మనచే పాలింపబడిన వారన్న చులకనతనం చూపుతారు.

ప్రశ్న: మీకు చాలా శ్రమ కలిగించాను. సోవియట్ సందర్శనలో మిమ్ము బాగా ఆకర్షించిన విషయమేమి?

జవాబు: చిన్నపిల్లల అభివృద్ధిలో సోవియట్ దేశం తీసికుంటున్న శ్రద్ధ, భారతీయులపై వారికున్న అభిమానం, ముఖ్యంగా సోవియట్ దేశంలో మహిళలకు యిస్తున్న గౌరవం, ఆదరాభిమానాలు.


'నిర్దోషి' లో కమలగా సావిత్రి, ఆనంద్‌గా రామారావు, రాజేశ్వరిగా మిక్కిలినేని

సినిమా

మేకప్ ఆర్టిస్టు బాధ్యతలు-2

మేకప్ ఆర్టు, సీరియస్ ఆర్టు. మేకప్ ఆర్టిస్టు బాధ్యతతో పనిచేస్తేనే జయప్రదమౌతుంది. అందు తీర్చిదిద్దే పాత్రను ఒక క్రమ పద్ధతిలో చేస్తేనే తనబాధ్యతను నిర్వహించినవాడౌతాడు. క్రమ పద్ధతి అంటే ఏమిటి? నూటికి నూరుపాళ్ళు కాకపోయినా కనీసం నూటికి ఏబది పాళ్ళయినా సక్రమముగా జరగాలని అర్థము. నూటికి ఏబదిపాళ్ళు జరిగితే ఈ రోజులలో చాలు. ఈ ఏబది పాళ్ళు మంచి సంస్థనుబట్టి జరుగుతున్నాయి. సంస్థ చిన్నదయితే నూటికి పది వంతులు కూడా జరుగదు. అందువలన ఈనాడు మంచి సంస్థ అయితే మేకప్ ఆర్టిస్టుకు మంచిపేరు వస్తుంది. అమంచి సంస్థ అతనికి ఒకటానిక్ లాంటిది.

"గోపాలుడు - భూపాలుడు"లో జయలలిత, రామారావు

"సినిమా మేకప్ అనగా "యూజ్ మేకప్ టు లుక్ నాచురల్" అనే సిద్ధాంతాన్ని అర్థం చేసుకొని మేకప్ చేసినప్పుడే మేకప్ ఆర్టిస్టు విజయం సాధించ గలుగుతాడు. సినిమా మేకప్ విజయంకావడానికి ఫొటోగ్రఫీలోని కంటిన్యూటీ ముఖ్యం.

మేకప్ ఆర్టిస్టు ఫొటోగ్రఫీ గురించి తెలుసుకోవడం అవసరం, అనగా ఆధునిక కెమెరా, ఫిలిం, లైటింగ్ విలువ మేకప్‌కు ఎంతవరకు సహాయపడునో కెమెరామేన్ సహకారముతో తెలుసుకోవాలి.

మేకప్ ఆర్టిస్టుకు నిజమైనపరీక్ష కంటిన్యూటీ నిర్వహించడం. అంటే ఏమిటి? చిత్ర నిర్మాణం ఒక్కరోజులో పూర్తిఅయ్యేపని కాదు. చాలారోజులు పడుతుంది. అనగా ఒక్క కాల్‌షీట్లో సన్నివేశం పూర్తి కాలేదనుకోండి. మరునాడు అదే సన్నివేశం చిత్రీకరించవలసి వస్తుంది, అలాంటప్పుడు ఈనాడు చేసుకున్న మేకప్‌ను మరునాటి షూటింగ్‌కు కంటిన్యూటీ చేయవలసివుంటుంది. ఆ రెండురోజుల మేకప్పులోనూ ఏ కొద్దిపాటి తేడా లేకుండా చూడడం మేకప్ ఆర్టిస్టు బాధ్యత. ఈ బాధ్యతను నిర్వహించాలంటే మేకప్ ఆర్టిస్టు మేకప్ స్లిప్పును జాగ్రత్త పరచుకోవాలి.

కొన్ని సమయాలలో సినిమా రంగంలో కంటిన్యూయిటీ దెబ్బ తింటూ ఉంటుంది. దీనికంతా కారణం మేకప్ ఆర్టిస్టు అవుతాడు. తప్పంతా మేకప్ ఆర్టిస్టుమీద త్రోసివేయ బడుతుంది. అయితే సినిమారంగంలో తెర వెనుక జరిగే లోపాలను అవకతవకలను తెలుసుకుందాం.

ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలంటే మేకప్ ఆర్టిస్టుకు అందరి సహకారం, ప్రత్యేకంగా తార సహకారం ముఖ్యం. అయితే కొన్ని సమయాలలో తారల సహకారం దొరకదు. కారణం తారలు చాలా తీరికలేక ఉన్నందువలన మేకప్‌రూమ్‌కు ఆలస్యముగా వస్తారు. కొన్ని గంటలలో జరగవలసిన మేకప్‌ను కొన్నినిమిషాలలో చేసుకోవడం జరుగుతుంది. ఆలస్యానికి కారణం ఒకరైతే, నిర్మాత దర్శకుల కోపతాపాలకు మేకప్ ఆర్టిస్టు గురిఅవుతాడు. అనగా నిర్మాత దగ్గరనుండి ప్రొడక్షన్‌లో ఉన్న వారందరు మేకప్ ఆర్టిస్టును తొందరచేస్తారు. అంతేగాని తార ఆలస్యాన్ని గురించి ఆలోచించరు. కాల్‌షీట్ ఆలస్యమౌతుంది అనే భయంతో మేకప్ కంటిన్యూయిటీగాని, మేకప్ పనితనంగాని ఏమి ఆలోచించరు. చిత్రం విడుదల అయిన తర్వాత ప్రేక్షకులు తెరవెనుక జరిగిన ఈ లోపాలు తెలియక మేకప్ బాగా లేదని, ఫొటోగ్రఫీ బాగాలేదని తేల్చేస్తారు.

ఈనాడు క్యారక్టరు మేకప్‌కు ఎన్నో క్రొత్తపద్ధతులు వచ్చాయి. క్యారక్టరు మేకప్ చాలా క్లిష్టమైన పని. క్యారక్టరు మేకప్ సాధారణ మేకప్‌ల కన్నా చాల కష్టమైనది. ఆ మేకప్‌కు చాలా గంటలు పట్టుతుంది. తారలు ఆలస్యముగా వస్తే పని జరుగదు. క్యారక్టరు మేకప్ సహాయముతో నటుడు తన స్వరూపాన్ని మార్చివేసుకోవడం జరుగుతుంది చేసుకున్న మార్పులు అతి సహజముగా ఉండాలి. అనగా ముడత గీతలను నల్లని గీతలుగా గీసుకోరాదు. షేడింగ్ రూపములో ఉండాలి.

తొలిపూతరంగు నెం. 27 ముఖానికంతా రాసుకోవాలి. తర్వాత ఎముకభాగాన్నంతా నెం 25 ద్వారా ఏర్పరచుకోవాలి. గుంట భాగాన్నంతా నెం. 31 ద్వారా ఏర్పరచుకోవాలి ఇవన్నీ షేడింగురూపంలోనే ఉండాలి. ఇదంతా అతిసహజముగా కనబడాలంటే కొన్ని గంటలుపడుతుంది. ఈ విధముగా రూపాన్ని సృష్టించుకున్న తర్వాత, అవసరమయితే గడ్డం, మీసాలు, విగ్‌లు అతికించడం ఉంటుంది, ఇవి కూడా అతి శ్రమతో కూడుకున్నపని. గడ్డాలు, మీసాలు విగ్‌లు కంటిన్యూయిటీలో అతి జాగ్రత్త చూపాలి. క్యారక్టరు మేకప్ ఈనాడు లేటెక్స్ మేకప్ (రబ్బరు) ద్వారా కావలసిన రూపాన్ని ఏర్పరచుతున్నారు. ఈ మేకప్ చేయుటకు కనీసం ఆరు గంటలు పడుతుంది. ఇది మేకప్ కళలో అధునికమైనది. మేకప్ ఆర్టిస్టు నటునకు ఇరువురికీ శ్రమతోకూడుకున్నపని-ఇద్దరు బాధ్యతతో ప్రవర్తించినప్పుడే ఈ కళకు న్యాయం గలుగుతుంది.

(ఈ వ్యాసం మొదటిభాగం 25-12-66 సంచికలో ప్రచురించ బడింది — సం॥)

ఫిలింయుగ్ వారి రంగులచిత్రం 'ఆయేదిన్ బహార్ కె'లో ఆశాపరేఖ్, ధర్మేంద్ర

జోహార్ ఇన్ కాశ్మీర్

ఇటీవల పాకిస్తానీ చొరబాటు దారుల మూలంగా ప్రశాంతమయిన కాశ్మీర్ ప్రజల జీవనం ఎలాంటి అవాంతరాలను ఎదుర్కొనిందో తెలిపేందుకు తానే రచయితగా, నిర్మాతగా, కథకునిగా, దర్శకునిగా ఐ. ఎస్. జోహార్, 'జోహార్ ఇన్ కాశ్మీర్' చిత్రాన్ని తీశారు.

'జోహార్ ఇన్ కాశ్మీర్'లో సోనియా సాహ్ని

పకీర్ వేషాల్లోవచ్చిన నలుగురు దౌర్జన్య కారుల మూలంగా కాశ్మీర్‌లో ఒక కుటుంబం కాల్చివేయబడింది. ఆ కుటుంబంలోని సల్మా (సోనియా) అనే యువతి అపహరించబడింది. సల్మా ప్రియుడు అన్వర్ ప్రతీకారంకొరకు 'ఆజాద్ కాశ్మీర్'లో ప్రవేశించి సాహసంతో సల్మాను, ఆమె నపహరించిన మౌలాఖాన్‌ను తెలివిగా పోరాటమున తండ్రి కొడుకుల మూలంగానే మౌలాఖాన్ మరణించాడు. అన్వర్ ప్రతిన అలా నెరవేరింది.

హిందీలోని ప్రఖ్యాత నటీనటుల నటనను అనుకరిస్తూ, కొత్తనటుడు శాంతారామ్ నుంచి తమాషాచేశాడు. కాశ్మీర్ యువతిగా సోనియా అందంగావుంది. సంగీతం బాగుంది.

హమ్ కహాఁ జా రహే హైఁ

పరపరిపాలన అంతమయి స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు కావచ్చింది. కాని జాతి జీవనంలో మామూలు ప్రమాణాలు కూడ పడిపోయాయి, కర్కశ సాధారణమైన నిజాయితీ కూడాకోల్పోయింది, లాభ తృష్ణ పెరిగింది. ప్రతి పదార్థంలోను కల్తీ చేయబడుతున్నవి. ఫలితంగా ప్రజలు అనారోగ్యానికి, అకాల మృత్యువుకు గురిఅవుతున్నారు. కడకు రోగనివారకమయిన మందులు కూడా కల్తీకి దూరంగా వుండటంలేదు, విద్యార్థుల్లో క్రమశిక్షణ నమ్రతలు తగ్గాయి. వారిలోనూ కొంత కలిగిన కుటుంబాలలోనూ పాశ్చాత్యానుకరణలు హెచ్చాయి. ఇది విద్యార్థుల లోపం మాత్రమేనా? లేక విద్యా విధానమూ, మొత్తం పరిస్థితులూ అందుకు కారణమా? ఇదంతా చూస్తుంటే 'మనం ఎక్కడికి వెళ్తున్నాం' (హమ్ కహాఁ జా రహే హైఁ) అని సంశయం కలుగుతుంది.

దీనిపైనే శ్రీ నితిన్‌బోస్ ఈ చిత్రాన్ని తీశారు, ఎన్నుకొన్న అంశం బాగుంది. అందరినీ కలవరపరచేదికూడా. కాని విద్యార్థుల క్రమశిక్షణారాహిత్యాన్ని కేవలం ఉపాధ్యాయుని ఓర్పు సద్బుద్ధి తో పరిష్కరించగలరా? అత్యధికమయిన ఫీజులు, నిరుద్యోగభీతి, విద్యావిధానంలోని లోపాలుసరిచేయబడవద్దా?

అలాగే 'సోషలిజం' వంటి పెద్ద పెద్ద ఎత్తుల సంగతి అట్లుంచి, ప్రభుత్వ యంత్రాంగం మామూలు నిజాయితీతో నడిస్తే శేఠ్‌లు దొంగవర్తకులు లొంగరా? ఇవ్వకుంటే కల్తీలను చాలవరకు అరికట్ట వచ్చుగదా? ఉద్యోగ వర్గంలోని అవినీతే కల్తీలను చూసీ చూడనట్లు చేయిస్తూందని కదా ప్రజలంటున్నారు? ఈ చిత్రంలోని దొంగవ్యాపారి, తనకొడుకు మృతితో మనసుమారి, తానై నేరం ఒప్పుకొన్నందువల్లనే కేసు ఎవరికైనా, గానిచట్టరీత్యా నేరనిరూపణ ఎంతకష్టమో తెలిసివచ్చింది గదా?

ఏమైనా ఇలాంటి అంశంపైన ఇలా ఒక చిత్రం రావటం బాగానేవుంది.

తెలుగునటుడు హరనాథ్ నటించిన చిత్రమిది. విద్యార్థినిగా సీమా అందంగా నటించింది. ముఖ్యంగా ఉపాధ్యాయునిగా అభిభట్టాచార్య నటన బాగుంది.

—యశోధర

దస్ లాఖ్

సంజయ్, బబితా, హెలెన్, ప్రాణ్, ఓంప్రకాష్, రమేష్‌దేవ్, సీమ, నీరూరాయ్, మాస్టర్ రిషిక్ మొదలగువారితో దర్శక నిర్మాత దేవేంద్ర గోయల్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన "దస్‌లాఖ్" హిందీ చిత్రం త్వరలోనే వెరైటీ పిక్చర్స్ వారిద్వారా విడుదల కానుంది. రచన భక్తి. పాటలు ప్రేమ్‌ధవన్, సంగీతం: రవి.

బూతులు - నీతులు

రచయిత

కోసూరు పున్నయ్య భాగవతార్

మనకీ మనకీ రాజీ
వినకుంటే నువు మాజీ
కమ్యూనిస్టును నేనే!
నేనే! నేనే నేనే!....

నా నోట్లో నీ వ్రేలు
నీ కంట్లో నా వ్రేలు
సుత్తి కొడవలి నాదే!
నువు చెప్పేదిక చేదే ...

ఒప్పా గిప్పా తేవోయ్!
పొట్టదిగో! యిక పూదెయ్!
తింటాం రారా రండీ
తిరిగిపోతే, ఒట్టండీ....

సైంధవ పట్టం నాదే!
చీలకమంటే బాధే!
పడింది జెళ్ళను నేనే!
బయటను నేనెపుడు లేనే?...

కొంగల మల్లయ నేనే!
లేస్తే మనిషిని గానే!
నటుడిప్పుల నాపేరే!
లేదు నీకూడు పేరే ...

కాంగ్రెసుతోకలు మీరే!
కాదను మీతో పోరే,
తగువులు పెంచను నోరే
బూతులు నీతులు జోరే....

దిల్ నే ఫిర్ యాద్ కియా

అశోక్, అంజాద్ అనే ఇద్దరు స్నేహితులు ఇద్దరు అమ్మాయిలను ప్రేమించారు. కాని వారికి ఎన్నో చిక్కులు ఎదురైనాయి, చివరకు అంజాద్ షబ్నంను పెళ్ళిచేసుకొన్నాడు. అశోక్ ఆశాను తీసుకొని పట్నం వస్తూ రైలు ప్రమాదానికి లోనైనాడు. ఆశా ఏమైందో తెలియదు [illegible]. అశోక్‌ను అంజాద్ తన ఇంటికి తీసుకువెళ్తాడు, షబ్నం చిత్రం చూసి ఆశా ఆశా అని పలవరిస్తాడు. అంజాద్ అప్పుడు చేసిన త్యాగమేమిటి? చివరకు అశోక్ ఏమైనాడు అన్నదే రావల్ ఫిలిమ్స్ వారు నూతన్, ధర్మేంద్ర, రెహమాన్, బి. ఎస్. జోహార్, జీవన్‌కళ, ముంతాజ్, జెలాబోస్, రణధీర్, సుందర్ మొదలగువారితో ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం "దిల్ నే ఫిర్ యాద్ కియా" జనవరి 13న ఆంధ్ర ప్రదేశ్‌లోని నాలుగు ముఖ్య కేంద్రాలలో శ్రీనివాసు ఫిలిమ్స్ వారిద్వారా విడుదల కానుంది. కథకుడు, స్క్రీన్‌ప్లే: జి. ఎల్. సంగీతం: సోనిక్ ఓమీ, దర్శకుడు: జి.ఎల్. రావల్.

ఆయేదిన్ బహార్ కె

ఫిల్మ్‌యుగ్ వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం ఉత్తర హిందూస్థానంలో ఇప్పుడు ఉధృతంగా నడుస్తున్న తాజా చిత్రమిది.

ఈ చిత్రంలో ఆశాపరేఖ్, ధర్మేంద్ర, బలరాజ్ సహానీ, నజీర్, సులోచన, రాజేంద్రనాథ్, మొదలగువారు నటించారు, లక్ష్మీకాంత్-ప్యారేలాల్ సంగీతం, రఘునాథ్ ఝలానీ దర్శకత్వం.

ఈ చిత్రాన్ని ఆంధ్రలో [illegible]ఫిలింస్ వారు రంజాన్ - సంక్రాంతి పండుగలకు విడుదల చేస్తున్నారు.

"ది ట్రెయిన్"

అవి నాజీసైన్యంతలు ఫ్రాన్సును పరిపాలిస్తున్న రోజులు. అప్పట్లో 40 కోట్ల రూపాయల విలువ గల కళాత్మకమైన పెయింటింగులను నాజీలు ఒక ప్రత్యేకమైన ట్రెయిన్‌లో కొనిపోయే ప్రయత్నాలను ఎలా వమ్ము చేసింది. కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించే అద్భుత చిత్రం "ది ట్రెయిన్"

[illegible] ఫ్రాన్సులోని వైర్స్ అనే ప్రదేశాన్ని ప్రత్యేకంగా ఎన్నుకుని అక్కడ 4 ఇంజనులు 40వేగన్లు 7 భవంతులు మొదలు పెగా రైల్వేలైను 4 టన్నుల 70 టన్నుల పైగా యుద్ధపరికరాలు మొదలగునవి వినియోగించబడి ఆకాశంఎత్తుకు ప్రేల్చగా ఒకేసారి 7 కెమేరాలు ఆ దృశ్యాన్ని చిత్రీకరించాయి.

జూల్స్ బ్రెకెన్ నిర్మాణంలో, జాన్ ఫ్రాంకెన్‌హైమర్ దర్శకత్వంలో, బర్టలంకాస్టర్‌పాల్, స్కొఫీల్డు జీన్, మోరేయులు అద్భుతంగా నటించారు.

ఈ చిత్రం రంజాన్, సంక్రాంతి పండుగలకు విజయవాడ నవరంగ్‌లో ప్రత్యేకాయక.

ఎన్నికల ప్రచారంలో డబ్బును విపరీతంగా ఖర్చుపెట్టే పద్ధతికి స్వస్తిచెప్పాలని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ వివిధ రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

'అర్ధరాత్రి'లో భారతి, జగ్గయ్య

'కంచుకోట' లో నాయికా ద్వయం దేవిక, సావిత్రి

ఎం - ఎల్ - ఏ

(4 వ పేజీ తరువాయి)

వారితో సంప్రదింపులు జరిపి యీసమస్యను పరిష్కరించుకోవలసింది.

ఆదేశ్వరరావు: ఆ ప్రయత్నాలన్నీ చేసి చేసి విసిగిపోయామండీ!

మిసర్ సేఠ్: అలాగా?

'టై' కట్టుకున్న కుర్రాడు: ఈ సమస్య కూడా యీ నాటిదికాదండీ! ఎన్నో సంవత్సరాలనుంచి మా విద్యార్థులు యీ ప్రిన్సిపాలు పట్ల అసంతృప్తిని వెల్లడిస్తూనే వచ్చారు. కానీ కాలేజి నిర్వాహకులు లక్ష్యపెట్టడం లేదు. ఆ కమిటీవారికి అనేక విజ్ఞప్తులు సమర్పించుకున్నాము. అయినా వారికి చీమ కుట్టినట్టుకూడా లేదు. చివరకు విసుగెత్తి మేము సమ్మె కూడా చేశాము, కాని ఆ కమిటీలో వున్నవారు చాలా మొండిఘటాలండీ! ప్రెస్ అంతా వారి చెప్పుచేతుల్లోనే నడుస్తున్నదండీ! ప్రెస్ మాకు వ్యతిరేకంగా అబద్ధాలు కూడా ప్రచారం చేస్తున్నది. మేము పంపుతున్న వాస్తవమయిన ప్రకటనలను అచ్చువేయటం లేదండీ. విద్యార్థులకు అవసరమయిన సహాయం చేస్తానని, విద్యార్థుల హక్కులను కాపాడే బాధ్యత వహిస్తానని, మీరు యీ రోజు ప్రకటించిన స్టేట్‌మెంటులో సెలవిచ్చారు గదండీ, అందుచేత మిమ్మల్ని చూడాలనివచ్చామండీ.

మిసర్ సేఠ్: (పరధ్యానంగా) నేను ఏ సేవ చేయడానికి యెప్పుడూ సిద్ధమేనండీ. వీరు మా ఎడిటర్‌గారు. రేపు ఆఫీసులో వీరిని చూడండి! మీ స్టేట్‌మెంట్ వీరి చేతికివ్వండి వీరు సమంజసంగా వుందని భావిస్తే తప్పకుండా అచ్చువేస్తారు.

ఇద్దరూ: (లేస్తూ) సరే మంచిదండీ! రేపు మేము ఎడిటర్‌గారిని కలుసుకుంటాము. నమస్కారమండీ!

మిస్టర్ సేఠ్:
ఎడిటర్: నమస్కారం!

(కాలేజికుర్రాళ్ళు యిద్దరూ నిష్క్రమిస్తారు)

మిస్టర్ సేఠ్: (ఎడిటర్‌తో) ఒకవేళ వీరిద్దరూ రేపు ఆఫీసుకువస్తే కొంపదీసి వీరి స్టేట్‌మెంటును అచ్చువేసేవు! అటువంటి పిచ్చిపని చేయవద్దు. ఆ ప్రిన్సిపాల్‌గారు మన కృపాపాత్రులు. ఆ కమిటీవారు మన మిత్రులు.

ఎడిటర్: (ముఖంముడుచుకొని) సరే మంచిదండీ!

మిస్టర్ సేఠ్: పని చూసి మీరు భయపడకండీ! కొన్నాళ్ళపాటు పని వత్తిడిగానే వుంటుందనుకోండి: అంతమాత్రాన యేం కొంప మునిగిపోతుందయ్యా! నేను యీ పత్రికను ప్రారంభించినప్పుడు రోజుకు పదిహేను గంటలు, పదహారుగంటలు పని చేసేవాణ్ణి. ఎన్నికలు అయిపోయిన తరువాత యేదో ఒక యేర్పాటు చేస్తాను లేవయ్యా!

ఎడిటర్: (దీర్ఘంగా నిట్టూర్చి) సరే మంచిదండీ!

(మిస్టర్ సేఠ్ వార్తాపత్రిక చూస్తూ ఉంటాడు. విసురుగా తలుపు తెరచుకుంటుంది. శ్రీమతి సేఠ్, బలరామ్‌ను వెంటబెట్టుకొని కొంగలాగా ప్రవేశిస్తుంది.)

శ్రీమతిసేఠ్: ఇదిగో నేను చెబుతున్నాను వినండి! మీరు పిల్లల్ని ప్రేమించడంకూడా నేర్చుకోవాలండీ! ఎప్పుడు చూసినా మనమనలాడుతూ వుంటారు. వాళ్ళు దగ్గర కొస్తేసరి గుడ్లురిమి చూస్తారు. అనవసరంగా వాళ్ళను దబాయిస్తారు, బెదిరిస్తారు. ఆ పిల్లలు మన పిల్లలుకానట్లు, ఎవరోపరాయి పిల్లలన్నట్లుగా వాళ్ళనుహడలగొట్టిపారేస్తారు. పాపం వీడు యీరోజు యేమినేరం చేశాడని అలాబాదారు? చూడండి, వీడిచెవులు యెర్రగా కందిపోయాయి! అంతచేటు మెలి పెట్టుకుంటారటండీ?

మిస్టర్‌సేఠ్: (పత్రిక చూస్తూనే) ఎన్నాళ్ళున్నా నీకు మాట్లాడే పద్ధతే తెలియదు. ముందు నీవు నోరు మూసుకొని మాట్లాడకుండా అవతలికి వెళ్ళవే! నీ సోది వినడానికి నాకిప్పుడు తీరిక లేదు.

శ్రీమతిసేఠ్: నా సోది వినడానికి మీకు ఒకప్పుడు తీరిక దొరుకుతుందేమిటి? బాదటానికి, చెవులు పిండటానికి అయితే ఆ తీరిక యెక్కడనుంచి దొరుకుతుందో? పొద్దుటినుంచి వీణ్ణి వెతుకుతూనే వున్నాను. గంటనుండి పెరడంతా యెన్నిసార్లు కేకలు వేసినా పలకనే పలకడు, ఇల్లంతా వెతికాను. ఆఖరుకు చూస్తే ఆ కప్పపైన దాగుని కిటికీలోంచి వెక్కిరిస్తూ గడుపుతున్నాడు. ఇంతకూ వాడు చేసిన నేర మేమిటంటారు?

మిస్టర్ సేఠ్: (కోపంతో పత్రికను బల్లమీద విసిరికొడతాడు) ఏమిటే వాగుతున్నావ్? వీళ్ళను యిక్కడికి రానివ్వకుండా చూసుకోమని యెన్నిసార్లు చెప్పాను, పొద్దున్నే తయారవుతారు విసిగించడానికి! వీళ్ళ గోలతో నా తల పగిలిపోతుందనుకో!

(శ్రీమతి సేఠ్ పసివాడయిన బలరామ్‌ను ఆ చెంపా, యీ చెంపా వాయిస్తుంది. వాడు బావురుమని యేడుస్తూ వుంటాడు.)

శ్రీమతిసేఠ్: ఈ గదిలోకి రావద్దని యెన్నిసార్లు చెప్పాలిరా? ఈయన మీ తండ్రి గారురా బాబూ, మీ పాలిటి యముడు! మీకు పరమశత్రువు! ఓటర్ల బిడ్డలనయితే ప్రాణం లేచివచ్చినట్లు ప్రేమిస్తాడు. ఆప్యాయంగా వాళ్ళ తలమీద చేయి వేసి నిమురుతాడు. వాళ్ళ ఆరోగ్యం కోసం, వాళ్ళ వినోదంకోసం అసెంబ్లీలో బిల్లులు ప్యాసు చేయిస్తారు. వారి ఔన్నత్యంకోసం పాటుపడతానని ఉపన్యాసాలు దంచుతూ తిరుగుతారు. ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గాని కెక్కుతానన్నట్లు, తనబిడ్డలను ప్రేమించలేనివాడు ఊళ్ళో వాళ్ళబిడ్డలను ఉద్ధరిస్తాడట!

(బలరామ్‌ను మళ్ళీ కొడుతుంది.)

శ్రీమతి సేఠ్: ఈ గదిలోకి రావద్దని ఎన్నిసార్లు చెప్పాలిరా? నేను నౌకరునిచ్చి తిరణాలకు పంపిస్తానని చెప్పాను గదరా! (డగ్గుత్తికతో) లేకపోతే నేనే స్వయంగా తీసుకువెళ్ళేదాన్నిగదా? ప్రొద్దున్నే యిక్కడికెందుకొచ్చావురా? దెబ్బలు తినడానికా? చెవులుపిండించుకోడానికా?

మిస్టర్ సేఠ్: (కోపంతో భార్యను బయటికిగెంటుతూ) ఇదిగో నేనుచెపుతున్నాను విను! వీణ్ణి కొట్టదలచుకుంటే అవతలకు తీసుకువెళ్ళి నీ యిష్టం వచ్చినట్లు కొట్టు! ఇక్కడెందుకు తిరణాలుచేస్తావు? ఎవరయినా వస్తే పరువేమయినా వుంటుందీ? ఈ గదిలోకి రావద్దని యెన్నిసార్లు చెప్పాలి? లోపలికి వెళ్ళి నోరుమూసుకొని పడుండు!

[శ్రీమతి సేఠ్ కదలకుండా నిలబడే వుంటుంది]

శ్రీమతి సేఠ్: లోపలికివెళ్ళి పడుండటానికి మీరు ఎప్పుడయినా లోపలికి వస్తేనా? మీరు లోపలికి రావడమంటే యేదో పాపం చేసినట్లేగదా? భోజనం గూడా యీ గదిలోనే చేయండి! ఆ టెలిఫోనుగూడా తలక్రిందనే పెట్టుకొని నిద్రపోండి! ప్రొద్దుగూకులు వచ్చే పోయేవాళ్ళతోనేసరిపుచ్చుతుంటూ వుండండి! మీ చదువులేమో, మీ వ్రాతలేమో, మీ ఆలోచనేమో తప్ప, మాసంగతి అసలు పట్టించుకుంటేగదా? మేము యే విషయమయినా చెప్పాలనుకుంటే యెవరితో చెప్పమంటారు? ఎప్పుడు చెప్పమంటారు?

మిస్టర్‌సేఠ్: నేనేదో వాడి తలకాయ పగలగొట్టినట్లుగా అలా గొంతు చించుకుంటావెందుకు? కొంచెం వాడి చెవి మెలి పెట్టానో లేదో, అప్పుడే మిన్ను విరిగిమీద పడినట్లు వచ్చిపడింది!

శ్రీమతిసేఠ్: వాడి తలకాయ కూడా పగలగొట్టాలనివుంటే ఆబుద్ధి కూడా తీర్చుకోండి! అందుకూడా తీరిక లేకపోతే చెప్పండి! ఆ పని కూడా నేనే చేస్తాను!

(పిచ్చెత్తినట్లుగా ఆ పిల్లవాడి తల పట్టుకొని ఆ బల్లకేసి కొడుతుంది. వాడు గిలగిలా కొట్టుకుంటూ వుంటాడు. మిస్టర్‌సేఠ్ లేచి కోపంతో బల్ల గ్రుద్దుతూ)

మిస్టర్‌సేఠ్: నీకు నిజంగానే పిచ్చెక్కిందనుకుంటాను. ముందు యిక్కడ నుండి వెళ్ళిపోతావా లేదా? వీణ్ణికొట్టదలచుకుంటే అవతలకు తీసుకువెళ్ళికొట్టు! వీడి తలకాయ పగలగొట్టదలచుకుంటే లోపలకు తీసుకువెళ్ళి పగలగొట్టు! నీ వాగుడు వినలేకనే యీ గదిలోకివచ్చి కూర్చున్నాను. ఇక్కడకూడా వచ్చి కేకలు పెడుతున్నావు! నేను ఈ గదిలోనుంచికూడా లేచి వెళ్ళిపోవాలనా నీ కోరిక? చెప్పవే! యిక్కడనుంచి కూడా వెళ్ళిపొమ్మంటావా?

శ్రీమతిసేఠ్: (ఏడుస్తూ) మీ రెందుకు వెళ్ళిపోతారులెండి! మేమే వెళ్ళిపోతాం! (గద్గద కంఠంతో నౌకరును పిలుస్తుంది.)

శ్రీమతిసేఠ్: రామ్‌లఖన్, రామ్‌లఖన్

రామ్‌లఖన్: వత్తుండా నమ్మగోరూ! (అంటూ ప్రవేశిస్తాడు.)

శ్రీమతి సేఠ్: ఒరేయ్, వెళ్ళి టాంగా తీసుకొనిరారా! నేనుపుట్టింకివెళ్ళిపోతాను.

(బలరామ్‌ను వెంటబెట్టుకొని తలుపు తటీమని వేసి, విసురుగా వెళ్ళిపోతుంది)

మిస్టర్‌సేఠ్: ఎన్నిసార్లుచెప్పినా అసలు దీనికి బుద్ధిలేదు. పట్టిమూర్ఖురాలు!

(ఈజీచైర్‌లో కూలబడి, కాళ్ళుబల్లకు తన్ని పెట్టి పత్రికచూస్తూ వుంటాడు. టెలిఫోన్ బెల్ వినిపిస్తుంది.)

మిస్టర్ సేఠ్: (అక్కడనుంచే ఫోను అందుకొని కర్కశంగా) హలో, హలో! కాదు, కాదు! యిది 3812, రాంగ్‌నంబర్. (విసుగుతో ఫోను అవతలపెట్టి) ఇడియట్స్!

(మళ్ళీ టెలిఫోన్ బెల్ మ్రోగుతుంది.)

మిస్టర్‌సేఠ్: (మరింతకర్కశంగా) హలో హలో! ఎవరూ? శ్రీమతి సరళాదేవిగారా? (లేచి నిలుచుంటాడు. ముఖంలో మృదుత్వమూ, స్వరంలో మాధుర్యమూ తెచ్చిపెట్టుకుంటాడు) క్షమించండి! నేను కొంచెం చికాకుతో వున్నాను. ఏమిటండీ విశేషాలు? క్షేమంగా వున్నారా? (దీర్ఘంగా నిట్టూర్చి) మీ దయవల్ల క్షేమంగానే వున్నానండీ! మీ మహిళా సభవారు యేమని తీర్మానించుకున్నారండీ? మీ ఓట్లు నాకేనయినా పడతా యంటారా?

అలాగా? సంతోషం! సంతోషం, చాలా సంతోషమండీ! మీ ఋణం తీర్చుకోలేనండీ! మీకు నేనెంతో కృతజ్ఞుణ్ణి వుంటాను! నిజం చెప్తున్నాను నమ్మండీ! నాకే [illegible] లేకుండా స్త్రీల హక్కులను కాపాడటానికే కృషిచేస్తున్నాను. మహిళల హక్కులను రక్షించడానికి కంకణం కట్టుకున్నాను. ఈ విషయంలో, ప్రస్తుతం పోటీ చేస్తున్న అభ్యర్థులలో, మీకు నాకన్నా మంచి వారు ఒక్కరూ కూడా కనిపించరనుకోండి ......హి, హి, హి. (తెరపడిపోతుంది)

హానోయ్‌కి రష్యా పంపే సరఫరాలకు చైనా ఆటంకాలు

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ మహాసభలో విమర్శ

పారిస్, జనవరి 4

ఉత్తర వియత్నామ్ కోసం సోవియట్ యూనియన్ పంపే సరఫరాలకు చైనా అవరోధాలు కల్పించినదని ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ 18 వ మహాసభలో పార్టీ ప్రధాన కార్యదర్శి వాల్డెక్ రోషె ఆరోపించారు. చైనా కల్పించిన చిక్కులవల్ల సోవియట్ యూనియన్ తన సరఫరాలను అదనపు వ్యయంతో కూడిన విమాన రవాణా ద్వారా పంపవలసి వస్తున్నదని ఆయన వివరించారు.

ఉత్తర వియత్నామ్ కమ్యూనిస్టుపార్టీ, దక్షిణ వియత్నామ్ జాతీయ విమోచన సంఘటన ప్రతినిధివర్గం సమక్షంలో వాల్డెక్ రోషే, చైనాపైన ఈ నిర్దిష్ట ఆరోపణ చేశారు.

వియత్నామ్ యుద్ధాన్ని అమెరికా విస్తరింపచేయడం మొదలుపెట్టిన తరువాత సోవియట్ నుంచి ఉత్తర వియత్నామ్ రైళ్ళ ద్వారా రవాణా చేయబడుతున్న సరఫరాలకు చైనా ఆటంకాలు కల్పించినదని ఆయన అన్నారు.

సోవియట్ సౌహార్ద ప్రతినిధి వర్గాన్ని పరిచయం చేసిన వెంటనే, వియత్నామ్ సౌహార్ద ప్రతినిధి వర్గాలను మహాసభకు పరిచయం చేయగానే, 800 మంది ప్రతినిధులు మిన్నుముట్టే హర్షధ్వానాలు చేశారు. ఈ మహాసభకు చైనా ప్రతినిధి వర్గం హాజరుకాలేదు.

వాల్డెక్ రోషె ఈ మహాసభకు సమర్పించిన నివేదికలో చైనా నాయకులు మార్క్సిజానికి లెనినిజానికి తిలోదకాలిచ్చారని, నిజమైన రివిజనిస్టులు వారేనని, వారు మార్క్సిజం-లెనినిజానికి దూరమై, మావో యిజాన్ని చేపట్టారని విమర్శించారు.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ మహాసభకు 45 దేశాల నుంచి సౌహార్ద ప్రతినిధివర్గాలు హాజరవుతున్నాయి.

విముక్తి సంఘటన స్వతంత్ర ప్రతిపత్తి

న్యూయార్క్, జనవరి 5

దక్షిణ వియత్నామ్ వ్యవహారాలు ఏవైనా వుంటే, వాటిపై జాతీయవిముక్తి సంఘటనతో మాత్రమే అమెరికా చర్చించవలసి వుంటుందని, దక్షిణ వియత్నామ్ తరఫున మాట్లాడే అధికారం తమదేనని హానోయ్‌లోని దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన శాశ్వత ప్రతినిధి ఎన్ గుయెన్ వాన్ తాన్ "న్యూయార్క్ టైమ్స్" ప్రత్యేక విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూలో వక్కాణించారు.

"దక్షిణ వియత్నామ్ తరఫున ఉత్తర వియత్నామ్ మాట్లాడజాలదు" అని ఆయన అన్నారు. దక్షిణ వియత్నామ్‌ను గురించి ఎవరైనా ఏదైనా మాట్లాడదల్చుకుంటే, దక్షిణ వియత్నామ్ జాతీయవిముక్తిసంఘటనతోనే చర్చించాలని ఆయన అన్నారు

ఉత్తర, దక్షిణ వియత్నామ్‌ల పునరేకీకరణ గురించి తాము తొందరపడబోవటంలేదని, అది నెమ్మదిగా మాత్రమే జరుగుతుందని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నామ్ సోషలిస్టు శిబిరంలో వున్నదని, కాగా, దక్షిణ వియత్నామ్ తటస్థ రాజ్యంగా వుండాలని తమ సంఘటన కోరుతున్నదని ఆయన వివరించారు.

'ముందడుగు'

ఉత్తర వియత్నాం ప్రధాని ప్రకటనపట్ల భారత్ ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 6

వియత్నాం యుద్ధాన్నిముగించే సమస్యపై ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్‌వాన్ డాంగ్ యీ వారం చేసిన ప్రకటన "ఒక ముందడుగు" అని భారత ప్రభుత్వ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ వ్యాఖ్యానించారు.

"ఇది ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుదాడుల విరమణకు, అన్ని విభాగాల కార్యకలాపాల నిలిపివేతకు, వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారానికి త్రోవతీయగలదు" అనిభారత ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆయన చెప్పారు.

ఉత్తరవియత్నాం ప్రధాని న్యూయార్క్ టైమ్స్ విలేకరికిచ్చిన తాజా యింటర్వ్యూలో వియత్నాం యుద్ధ విరమణకు తీసుకోవలసిన చర్యలను పేర్కొన్నారు.

చైనా నాయకులతో చర్చలు జరపాలని పోప్‌పాల్ ఆసక్తి

వాటికన్‌సిటీ, జనవరి 6

ప్రజా చైనా నాయకులతో శాంతి సంభాషణలు జరపాలనే ఆసక్తి తనకు వున్నదని పోప్‌పాల్ ఈ రోజు చెప్పారు.

చైనాపట్ల కేథలిక్ చర్చికి అపార సానుభూతి వున్నదని ఆయన ప్రకటించారు.

చైనా ప్రజలతో సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలనే కోర్కె కేథలిక్ చర్చికి గలదని అన్నారు.

చైనా కేథలిక్ చర్చి ఎన్నో ఆవాంతరాలను ఎదుర్కొంటున్నదని, మత [illegible] ఇటీవల జరిగిన వాటికన్ [illegible] తెలిపారు.

శాంతికి చిహ్నమైన తాష్కెంట్ ప్రకటన

హైదరాబాద్‌లో సోవియట్ శాస్త్రవేత్త ఫెడోసేవ్ ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 7

తాష్కెంటు ప్రకటన అంతర్జాతీయ సమస్యల శాంతియుత పరిష్కారానికి మహత్తరమైన నిదర్శనమని, మాస్కో ఉత్తమ శాస్త్ర అధ్యయన సంస్థకు చెందిన, ప్రొఫెసర్ జీ. యన్. ఫెడోసేవ్ నేడిక్కడ అన్నారు.

హైదరాబాద్‌లో జరుగుతున్న భారతీయ సైన్సు కాంగ్రెస్‌కు హాజరైన సోవియట్ ప్రతినిధివర్గ గౌరవార్థం ఇండో-సోవియట్ సాంస్కృతిక సంస్థ ఆంధ్ర ప్రదేశ్ శాఖవారు యేర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ, తాష్కెంటు ప్రకటన సోవియట్ యూనియన్‌లో వున్న తమకేగాక, అనేక యితర దేశాలకుకూడా శాంతిచిహ్నంగా నెలకొన్నదని అన్నారు.

గత 20 సంవత్సరాలుగా, సోవియట్ ప్రతినిధివర్గం, భారతీయ సైన్సు కాంగ్రెస్‌కు హాజరవుతూ వస్తున్నదనీ, ఉభయ దేశాల మధ్య స్నేహసంబంధాలను అభివృద్ధి చేయడానికి వీలుగా, భారత-సోవియట్ శాస్త్రవిజ్ఞాన సహకారాన్ని యేర్పాటు చేశారని ఆయన అన్నారు.

అంతకుముందు, రాష్ట్ర ఇండో-సోవియట్ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు, ఉస్మానియా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ డి. యస్. రెడ్డి, ఫెడోసేవ్, ఆయన ప్రతినిధివర్గానికి, స్వాగతం చెబుతూ, ఉభయదేశాలను కలిపే స్నేహ సహకార గొలుసులో యీ శాస్త్రజ్ఞుల భారత్ పర్యటన మరొక సంధాన అని అభివర్ణించారు.

శ్రీ రెడ్డి తన ప్రసంగంలో ఇలా అన్నారు: ఆంధ్ర ప్రదేశ్ ఇండో - సోవియట్ సాంస్కృతిక సంఘ సంస్థ చరిత్రలో ఇది చారిత్మకమైన సంఘటన.

ఇక్కడ జరుగుతున్న భారతీయ సైన్సు కాంగ్రెస్ 54 వ మహాసభలో పాల్గొని, తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలుపడానికి సుదూరమైన సోవియట్ యూనియన్‌నుండి స్నేహయాత్ర చేయవచ్చిన సోవియట్ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పడంపట్ల నాకెంతో సంతోషంగా వున్నది.

ఉభయ ప్రభుత్వాల మధ్యనేకాక ఉభయ దేశాల ప్రజల మధ్య కూడా స్నేహసంబంధాలు నెలకొనడం చెప్పుకోదగ్గ విషయమని, ఆయన అన్నారు.

సైన్సుమహాసభను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేస్తూ స్వదేశీ ఉద్యమం ప్రాముఖ్యతను గురించి వివరించారనీ ఈ ఉద్యమమే ఆర్థిక స్వావలంబనకు దోహదం చేయగలదని శ్రీ రెడ్డి అన్నారు. అప్పుడే రాజకీయ స్వాతంత్ర్యం పొందగలమని అన్నారు.

దీనివల్లనే సోవియట్ యూనియన్ ఇప్పటి స్థితికి రాగలిగిందని అన్నారు. భారతదేశానికి సోవియట్ యూనియన్ అపారమైన సహాయం చేసిందన్నారు. భిలాయ్, బొకారో కర్మాగారాలు, పాండరీపోర్ ఎలక్ట్రికల్ కర్మాగారం, హైదరాబాద్‌లోని సింథటిక్‌డ్రగ్స్ ప్రాజెక్టు యిందుకు, సోవియట్ యూనియన్ సహాయానికి గుర్తించదగిన చిహ్నాలేగాక, భారత ఆర్థిక స్వాతంత్ర్య ప్రగతికి కూడా నిదర్శనాలని అన్నారు.

మూడు అమెరికా విమానాల కూల్చివేత

హాంగ్‌కాంగ్, జనవరి 7

ఉత్తర వియత్నాంపై దాడిచేయడానికి వెళ్ళిన మూడు అమెరికా విమానాలను నేడు ఉత్తర వియత్నాం సైనికులు కూల్చివేశారనీ, పెక్కుమంది అమెరికన్ పైలట్లను ఖైదీ చేశారని చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

థాన్‌హో రాష్ట్రంలో రెండు విమానాలు, హాటాయ్ రాష్ట్రంలో ఒక విమానం కూల్చివేయబడినట్లు ఆ వార్త తెల్పుతున్నది.

అమెరికా విమానాశ్రయంపై గెరిల్లాల మెరుపుదాడి

హెలికాప్టర్ల విధ్వంసం

సైగాన్, జనవరి 7

[illegible] కొద్దిమైళ్ళ దూరంలో వున్న సోక్‌ట్రాంగ్ వద్దగల అమెరికా విమానాశ్రయంపై దక్షిణవియత్నాం జాతీయ విముక్తి సేనలు నేడు తెల్లవారుజామున దాడి జరిపాయి.

కాగా విముక్తి సేనలు అమెరికా [illegible] లోనికి చొచ్చుకొని [illegible] భవనాలను, [illegible], తేలికపాటి విమానాలను ధ్వంసం చేశాయి.

సైగాన్‌కు దక్షిణంగా 240 మైళ్ళ దూరంలో వున్న ఈ అమెరికా విమానాశ్రయంపై వియత్నాం జాతీయ విముక్తి సేనలు పెద్ద ఎత్తున దాడి జరపటం ఇది రెండవసారి. 1966 నవంబరు 7 న ఇదే స్థావరంపై విముక్తి సేనలు దాడి జరి[illegible] అమె

(మిగతా 2 వ పేజీ)

తాష్కెంట్ ప్రకటన సుహృద్భావం

పునరుజ్జీవింప చేయాలని శ్రీ చాగ్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 6

తాష్కెంట్ ప్రకటన సుహృద్భావాన్ని పునరుజ్జీవింపచేయడానికి, అన్ని ప్రయత్నాలు చేయాలని, జనవరి 10 న రానున్న తాష్కెంటు ప్రకటన ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా ఒక సందేశం యిస్తూ పిలుపు నిచ్చారు.

తాష్కెంటు ప్రకటన ఆధారంగా భారత దేశం తీసుకొన్న చర్యలను గురించి వివరిస్తూ రెండుదేశాల ఐక్య స్నేహాన్ని ఏకపక్షంగా తీసుకొని రాలేమనీ, వ్యక్తుల మధ్య స్నేహ సహకారాలు కావాలని ఆయన అన్నారు.

తాష్కెంటు ప్రకటన వార్షికోత్సవం సందర్భంగా, భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం యీ సందేశాన్ని కరపత్రంగా వేస్తున్నది.

శ్రీచాగ్లా తమసందేశంలో ఇలా అన్నారు: "తాష్కెంట్ ప్రకటనలో రాజనీతితో పాటు సత్వం గూడా వున్నది. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, భారత మాజీ ప్రధాని శాస్త్రిని, తాష్కెంట్ ఆహ్వానించి, ఉభయ దేశాల మధ్యవున్న అఘాతాన్ని పూడ్చడానికి, సాయుధ సంఘర్షణకు, అసమానానికి కారణమైన యీ అఘాతాన్ని అంతం చేయడానికి సోవియట్ యూనియన్ కృషి చేసింది.

శాంతిని సుస్థిరం చేయాలనీ, భారత ఉపఖండంలో, రెండు యిరుగుపొరుగు దేశాల మధ్య స్నేహసంబంధాలు యేర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు కల్పించాలని సోవియట్ యూనియన్ ప్రయత్నించింది.

ఈ ఒప్పందం కుదుర్చుకోవడంలో శాస్త్రి ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించారు. దానివల్ల భారతదేశంలో చెడుఫలితాలు రావచ్చునన్న విషయం ఆయనకు తెలుసు. ఉభయదేశాల మధ్య శాశ్వతమైన శాంతి కావాలని చివరకు ప్రజలు వాంఛిస్తారని గూడా ఆయనకు తెలుసు.

ఒప్పందం కుదిరిన నాటినుండి, దీని షరతులను భారతదేశం విధేయపూర్వకంగా అమలుజరుపుతున్నది. పాకిస్తాన్ అధికారులతోనూ, మంత్రులతోనూ సమావేశాలు జరుపడానికి, అనేక ప్రయత్నాలు చేసింది.

ఇండో-పాకిస్తాన్ సంఘర్షణ ఫలితంగా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి, ఉభయ దేశాల ప్రజలమధ్య సంబంధాలు పెంపొందించడానికి, భారత దేశం ప్రయత్నాలు చేసింది.

'కృష్ణారావ్ కమిషన్‌కు తాత్కాలిక భృతి పెంచే హక్కు ఉన్నది'

వైద్య ఉద్యోగులసంఘ నాయకులు డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 7

ఉద్యోగులు కోరుతున్న విధంగా తాత్కాలిక భృతి సిఫారసుచేసే అధికారం శ్రీ కృష్ణారావ్ కమిషన్‌కు వుంది. అని ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు డాక్టరు రాజబహదూర్‌గౌడ్ నేడిక్కడ విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో వివరించారు.

వేతనాల పునఃపరిశీలన ఆయన పరిశీలనాంశాల్లో ఒకటి గనుకనూ నివేదిక సమర్పణ గడువు పెంచడం జరిగింది గనుకనూ, ఉద్యోగుల కోర్కెలు న్యాయసమ్మతమైనవే అవుతుంది, ప్రభుత్వం కోరేటట్లయితే తాత్కాలిక నివేదిక యిస్తానని శ్రీ కృష్ణారావు చెప్పడం, ఆయన అధికారానికే భంగం అది ఆయన బాధ్యతల్ని విస్మరింపడమే అవుతుంది.

న్యాయశాస్త్ర పారీణుడైన ఆయనకు తన అధికారాలగురించి బాగా తెలిసివుంటుంది. అని శ్రీ గౌడ్ అన్నారు.

"తాత్కాలిక నివేదిక సమర్పణకు నేను సిద్ధమే"

ఏకసభ్య కమిషన్ సభ్యులు శ్రీ కృష్ణారావు వెల్లడి

హైదరాబాద్, జనవరి 6

ప్రభుత్వం కోరిన ఎడంలో తాత్కాలిక నివేదికను కొద్ది రోజులలోనే సమర్పించగలనని వేతనాల కమీషనర్ శ్రీ యస్. డి. కృష్ణారావు నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

వేతనాల కమీషన్‌కు నివేదించిన అంశాల దృష్ట్యా తానీ సమస్యపై చొరవతీసుకొనే అధికారంలేదని ఆయన అన్నారు. "అయినప్పటికి రెండు మాసాలక్రితమే తానుముఖ్యమంత్రిని కల్సుకొని పెరుగుతున్న ధరల దృష్ట్యా అలవెన్సులను సవరించవలసిన ఆవశ్యకతను గురించి తెల్పానని అన్నారు. అయితే ముఖ్యమంత్రి ప్రభుత్వంవద్ద ధనం లేదని అన్నారని శ్రీకృష్ణారావు వెల్లడించారు.

వేతనాల కమీషన్ పనికి మాలినదిగా తయారైందని యన్. జి. వోలు భావిస్తున్నారని పత్రికావిలేకరులు అనగా "అందుకు నేను వారిని నిందించను వారు చాల కష్టాల్లో వున్నారు. కమీషన్ నిర్వహించేపాత్ర సలహాదారు నిర్వహించే పాత్ర మాత్రమే అని ఆయన అన్నారు.

గతంలో మాదిరి వేతనాల కమీషన్ తాత్కాలిక నివేదికను సమర్పించటంలో జాప్యం చేయలేదని అన్నారు. నిజానికి ఇచ్చిన గడువు కన్నా కొన్ని వారాలుముందుగానే నివేదికలు సమర్పించటం జరిగిందని ఆయన చెప్పారు.

కమీషన్ సమగ్రమైన నివేదికను సమర్పించవలసి వుందని, ఇది చాలా వ్యయప్రయాసలతో కూడిన పని అని ఆయన అన్నారు, నివేదికలో అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించి, వివిధ తరగతులకు చెందిన ఉద్యోగుల వేతనాలను నిర్ణయించవలసి వుందని అన్నారు. స్థానిక సంస్థలలోని ఉద్యోగాలతో కలిసి ఉద్యోగులలో మొత్తం 2500 తరగతులు ఉన్నాయన్నారు. 135 రకాల వేతనాల స్కేళ్ళు ఉన్నాయన్నారు. పని భారాన్ని ప్రాతిపదికగా తీసుకొని వేతనాల స్కేళ్ళను నిర్ణయించేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు, మారిన విధానం ప్రకారం ఉద్యోగార్హతలు మారుతాయని అప్పుడు విభిన్న దానినిబట్టి వేతనాల స్కేళ్ళు కూడా మారుతాయని అన్నారు. వేతనాల నిర్ణయం కొన్నిసూత్రాలకు కట్టుబడి న్యాయసమ్మతంగా కట్టుబడి వుండాలని శ్రీ కృష్ణారావు అన్నారు.

జూన్ నెలలోగా నివేదిక పూర్తికాగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

వేతనాలస్కేళ్ళను భత్యాలను జాతీయ ప్రాతిపదికపై నిర్ణయించాలన్న ఎన్.జి.వోల కోర్కెను కమిషన్ పరిశీలిస్తుందా అన్న పత్రికా విలేకరుల ప్రశ్నకు సమాధానంగా, అలవెన్సుల గురించి గజేంద్ర గడ్కర్ కమిషన్ కొన్ని సూత్రాలను రూపొందించనున్నదని, ఆ నివేదిక కోసం ఎదురు చూడవలసి వుందని ఆయన అన్నారు.

నివేదికను తయారు చేసేందుకు అవసరమైనసమాచారంలభ్యంకావటంలేదని అందుకు అనువైన గ్రంథాలయం లేదని ఆయన అన్నారు. కొన్ని పాత గ్రంథాలు నివేదికలు సైతం లభ్యంకావటంలేదు అని ఆయన చెప్పారు. కమిషన్ మొట్ట మొదట వేతన వ్యవస్థను గురించి పరిశీలించి, ఆ తర్వాత ప్రభుత్వ శాఖలతో సహా పని పరిస్థితులకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తుందని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిరవధిక సమ్మె

యన్.జి.ఓ. నాయకుని హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 6

వేతనాలను పెంచాలనే తమ కోర్కెపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యింకా నిర్లక్ష్య వైఖరినే అవలంబించితే రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, నిరవధిక సమ్మె గురించి ఆలోచించక తప్పదని రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగుల అఖిలభారత సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు నేడు హెచ్చరించారు.

కేంద్రప్రభుత్వం అనుసరించిన విధానాల ప్రత్యక్షఫలితమే ధరల పెరుగుదల అని ఆయన స్పష్టంచేశారు. అటువంటప్పుడు రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగుల విషయంలో తన బాధ్యత లేదని కేంద్రం అనటం విచిత్రమని విమర్శించారు.

ఉద్యోగుల కనీస వేతనాలను తీర్చడానికి కూడా తమవద్ద నిధులులేవని రాష్ట్ర ప్రభుత్వాలు విచార వదనంతో చెబుతున్నవని అన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, నిర్లక్ష్యవైఖరిని మానుకొనేటట్లు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేయగలరని, అలా గనుక చేయకపోతే స్తంభించి పోయేది రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమేనని శ్రీరాములు స్పష్టం చేశారు.

జనవరి 10 న రాష్ట్ర ఉద్యోగులసంఘాల అఖిలభారత సమాఖ్య నాగపూర్‌లో సమావేశ మవుతున్నదని తెలిపారు.

పోరాటాన్ని కొనసాగించటమే మన కర్తవ్యం

శ్రీ పి. శ్రీరామమూర్తి ఉద్ఘాటన

విజయవాడ, జనవరి 7

ప్రభుత్వోద్యోగుల పని నిలుపుదల ఉద్యమం సందర్భంగా నేటి సాయంత్రం యిక్కడి రైస్‌మిల్లర్స్ హాలులో జరిగిన సభకు శాసన మండలి సభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తి అధ్యక్షత వహించుతూ పోరాటాన్ని యింతటితో నిలుపుదల చేసే సమస్యలేదని, సమస్యలు పరిష్కార మయ్యేంతవరకు పోరాటం కొనసాగింపు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమైక్యంగా పోరాటాన్ని సాగించాలని ఉద్ఘాటించారు.

ప్రభుత్వం యిటీవల ప్రతి రోజు బెదిరింపులు చేసినప్పటికీ, బెదిరింపులకు లొంగకుండా నేటి పని నిలుపుదల కార్యక్రమాన్ని జయప్రదం చేయటంలోనే ఉద్యోగుల పోరాట దీక్ష వ్యక్తమవుతున్నదని తెలిపారు.

ఎప్పుడు ముందుండని గుజరాత్ ప్రభుత్వం ఈసారి ముందుగా ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి పూనుకున్నప్పటికీ ఆంధ్ర ప్రభుత్వం ఇంతవరకూ కదలకపోవటం విచిత్రంగా వుందని ఆయన విమర్శించారు.

డిసెంబరు 21 నాటి ప్రదర్శనను పోలీసు ఆజ్ఞలను ధిక్కరించి శ్రీ కృష్ణ నడిపారని, ఆయనపై పోలీసులు చర్యలు తీసుకొనడానికి తయారయినట్లు తెలుస్తున్నదని, ఆయనకు యే విపత్తు జరిగినా ఈ పట్టణంలో 7 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు అండగా నిలబడి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలని శ్రీ శ్రీరామమూర్తి విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో ఎన్. జి. ఓ. సంఘ అధ్యక్షులు శ్రీ నాగేంద్రరావు, టీచర్సు గిల్డు అధ్యక్షులు శ్రీ. ధర్మారావు మున్సిపల్ టీచర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ [illegible], 4 వ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ పి. వీరాస్వామి, మున్సిపల్, మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ రామారావు, పశుసంవర్థకశాఖ డ్రైవర్ల సంఘ అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణ, శ్రీ కె. వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

సభా ప్రారంభంలో సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ చంద్రమౌళి ప్రసంగిస్తూ పని నిలుపుదల ఉద్యమాన్ని జయప్రదంచేసిన ఉద్యోగులను, ఉపాధ్యాయులను, నాల్గవతరగతి ఉద్యోగులను, జీపు డ్రైవర్లను అభినందించారు.

శ్రీ సుబ్బారావు తాను రచించిన ఎన్. జి. వో. గీతాన్ని పాడారు. (వి. వి.)

వైద్య ఉద్యోగుల ప్రదర్శనలు

సనత్‌నగర్‌లో 'ఇంటక్' రౌడీల దుశ్చర్యలు

హైదరాబాద్, జనవరి 6

జనవరి 5న 'పని నిలుపుదల' ఉద్యమాన్ని సాగించిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలను బలపరుస్తూ హైదరాబాద్‌లోని వైద్య ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారని హైదరాబాద్ వైద్యఉద్యోగుల సంఘం ప్రతినిధి శ్రీ రామచందర్ ప్రకటించారు.

అన్ని ఆసుపత్రుల ముందు ప్రదర్శనలు, బహిరంగ సభలు జరిపారు. ఈ సభలలో శ్రీ తులు హబిబుల్లా మహ్మద్ ఉస్మాన్ రాజమల్లయ్యగార్లు ప్రసంగించారు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖల పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులతోపాటు, ఐక్యకార్యాచరణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలన్నీ ముందుకు రావాలని శ్రీరామచందర్ విజ్ఞప్తిచేశారు.

ఐ. ఎన్. టి. యు. సి. రౌడీల దుశ్చర్యలు

సనత్‌నగర్‌లోని ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి వైద్య ఉద్యోగుల ప్రదర్శనపై ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన రౌడీమూక తప్ప తాగి దాడిచేశారని ఆయన ప్రకటించారు.

వైద్య ఉద్యోగుల సంఘ కోశాధికారి శ్రీ వెంకటేశ్‌ను ఆ రౌడీలు తీవ్రంగా గాయపరచారు. ఆయనను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చవలసివచ్చిందని శ్రీ రామచందర్ తన ప్రకటనలో వివరించారు.

జియోఫిజికల్ సంఘ అధ్యక్షులుగా డాక్టరు భగవంతం ఎన్నిక

హైదరాబాద్, జనవరి 7

రక్షణ మంత్రిత్వశాఖ విజ్ఞానశాస్త్ర సలహాదారు డాక్టరు ఎస్. భగవంతం 1967 - 68 మధ్య కాలానికి 'ఇండియన్ జియోఫిజికల్ యూనియన్' అధ్యక్షులుగా నేడు ఎన్నికయ్యారు. (వి. వి.)

6వ ఆంధ్రప్రదేశ్ బాల్ బాడ్మింటన్ పోటీలు

జనవరి 23 నుండి 26 వరకు గుంటూరులో

గుంటూరు, జనవరి 7

శ్రీ మాజేటి గురవయ్య మెమోరియల్ రోలింగ్ ట్రోఫీ 6 వ ఆంధ్రప్రదేశ్ బాల్ బాడ్మింటన్ పోటీలు (1967) జనవరి 23 నుండి 26 వరకు గుంటూరులో జరగనున్నవి.

ఆంధ్రరాష్ట్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ అనుబంధ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర బాల్ బాడ్మింటన్ క్లబ్ గుంటూరు వారు ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

భోజన గృహ వసతులతోసహా రుసుము-స్థానిక టీములకు, బాడ్మింటన్ ఫైవ్స్ రు. 6, డబుల్స్ రు 4, ఇతర ప్రాంతాల టీములకు ఫైవ్స్ రు. 15, డబుల్స్ రు. 10

ప్రవేశ పత్రాలను జనవరి 17 వ తేదీ లోపల పంపవలెను. 18 వ తేదీ డ్రా వేయబడుతుంది.

అన్ని వివరములకు జి. రామారావు (కార్యదర్శి) యస్. వి. బి బి. క్లబ్, 10/2 అరండల్‌పేట - గుంటూరు 2.

కృష్ణాజిల్లా ఆటలు ప్రారంభం

విజయవాడ, జనవరి 7

కృష్ణాజిల్లా ఆటలు నిన్న మధ్యాహ్నం మూడుగంటలకు విజయవాడలోని పేకిట్ గ్రౌండ్స్‌లో ప్రారంభమైనవి.

భారత్‌పై సోవియట్ విజయం

కోయంబత్తూరు, జనవరి 7

నిన్న ఇక్కడ జరిగిన టేబుల్ టెన్నిస్ టెస్ట్ మ్యాచ్‌లో సోవియట్‌యూనియన్ భారతపై విజయం సాధించింది.

పురుషుల పోటీలో 3-1 గేములలోను, స్త్రీల పోటీలలో 3-0 గేములతోను సోవియట్ విజయం సాధించింది.

ఫలితాల వివరాలు: స్త్రీల పోటీ సింగిల్స్ (1) వి. జెను, (సోవియట్) 21-8, 21-9 స్కోరుతో కుమారి శైలీవార్డ్‌మాన్ (భారత్)ను ఓడించింది. (2) ఎ. బెల్లా (సోవియట్) కుమారి ఉషాసుందర్‌రాజ్ (నేషనల్ ఛాంపియన్)ను 21-19, 21-10 స్కోరుతో ఓడించింది

స్త్రీలపోటీ (డబుల్స్)-ఎ బెల్లా, జెను (సోవియట్)లు 21-16, 20-21, 21-16 స్కోరుతో కుమారి ఉషా సుందర్‌రాజ్. కుమారి శైలీవార్డ్‌మాన్‌లను ఓడించారు.

పురుషులపోటీ(సింగిల్స్)-ఎం.రోమాల్డు (సోవియట్)ను 16-21, 13-21 స్కోరుతో వి. యం. మర్చంట్ (సోవియట్)ను ఓడించారు.

యన్. నికోలాయ్ (సోవియట్) ఫరూక్ ఖోదైజీ(నేషనల్ ఛాంపియన్) 21-11,21-17 స్కోరుతో ఓడించి విజయం సాధించారు.

పురుషుల డబుల్స్: నికోలాయ్, రొమాల్డు వి. యం. మర్చంట్, ఖోదైజీలను 21-18, 21-14 స్కోరుతో ఓడించారు.

పురుషుల రివర్స్ సింగిల్స్: రొమాల్డు (సోవియట్) 21-17, 13-21, 21-18 స్కోరుతో ఖోదైజీని ఓడించారు.

లాన్ ఫైనల్‌కు చేరిక

న్యూఢిల్లీ, జనవరి 7

జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రేమ్‌జిత్‌లాల్ 6-3, 7-5, 2-6, 0-6, 6-2 స్కోరుతో జైదీప్ ముఖర్జీని ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు.

83 పరుగులకు ఆస్ట్రేలియా జట్టు ఆలౌట్

రెండవ ఇన్నింగ్స్ ప్రారంభం

జలంధర్, జనవరి 7

ఇక్కడ ఆస్ట్రేలియన్‌పాఠశాల బాలురకు, భారతీయ పాఠశాల బాలురకు (ఉత్తర మండలం) జరుగుతున్న క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియన్‌జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 83 పరుగులకు మొత్తం అవుటయ్యారు.

భారతీయ బాలురజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 227 పరుగులు చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఆస్ట్రేలియన్ బాలుర జట్టు నేడు తన రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి మధ్యాహ్నం విరామ సమయానికి 2 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేశారు.

ఇండోనేషియాలో చాగ్లా పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 6

జనవరి 28 వ తేదీనుంచి విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా మూడు లేక నాల్గు రోజులపాటు ఇండోనేషియాలో పర్యటిస్తారు. అయితే ఇంకా తేదీలు నిర్ణయంకాలేదు.

కొంతకాలం క్రితం ఇండోనేషియా విదేశాంగమంత్రి మాలిక్ మనదేశంలో పర్యటించి వెళ్ళారు.

టెలిగ్రాఫిస్టులకు పూర్తి సహకారం

కార్యక్రమం రూపొందిస్తున్నట్లు శ్రీ నాయర్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 6

వేతనాలు పెంచాలన్న తమ డిమాండ్ అంగీకరించబడేంత వరకు టెలిగ్రాఫిక్ ఉద్యోగులు దేశవ్యాపితంగా నిబంధనమేరకే పని ఉద్యమాన్ని కొనసాగించగలరని, అఖిలభారత, టెలిగ్రాఫిక్ ఉద్యోగుల యూనియన్ మూడవ తరగతి, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్.యస్. నాయర్ నేడిక్కడ చెప్పారు.

మామూలు టెలిగ్రాములు, టెలిగ్రాఫ్ ఆఫీసులలో బుక్ చేయబడటం లేదన్న విషయం, ఉద్యమం విజయవంతంగా సాగుతుందన దానికి నిదర్శనమని ఆయన అన్నారు.

ప్రస్తుతం పాటిస్తున్న నిబంధనల మేరకు పని ఉద్యమాన్ని బలపరస్తూ, తంతి తపాలా ఉద్యోగులు సంయుక్త కార్యాచరణను పాటించే విషయమై ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారని అన్నారు.

మద్రాసు నూనెశుద్ధి ఫ్యాక్టరీ నిర్మాణం పని ప్రారంభం

మద్రాసు, జనవరి 6

మద్రాసు నూనెశుద్ధి కర్మాగారం, ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణం పనికి ప్రధాని ఇందిరాగాంధి యీరోజు శంకుస్థాపన చేశారు.

దేశ పారిశ్రామికాభివృద్ధి, స్వయం సమృద్ధి సాధనలో ఈ పథకాలు మైలురాళ్ళ వంటివని ఈ సందర్భంలో ఇందిరాగాంధి అన్నారు.

ఇరాన్, అమెరికా ఆయిల్ కంపెనీల సహకారంతో మద్రాసు నూనెశుద్ధికర్మాగారం నిర్మింపబడుతూంది. దీని ఉత్పత్తి శక్తి 25 లక్షల టన్నులు.

ఎరువుల కంపెనీ కూడా అమెరికా సహకారంతో నిర్మింపబడుతుంది. దీని ఉత్పత్తి శక్తి 5 లక్షల టన్నులు వుంటుంది. ఈ రెండు పథకాలకు సుమారు 90 కోట్లు ఖర్చవుతుంది.

ఈ సందర్భంలో జరిగిన సభకు కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ అలగేశన్ అధ్యక్షత వహించారు. ఢిల్లీలోని అమెరికా, ఇరాన్, రాయబారులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

ఈ ఫ్యాక్టరీల ఉత్పత్తులవల్ల యావత్తు జాతికి మేలు జరుగుతుందని అన్నారు.

ఇటువంటి పథకాలు అమలుజరుపుతుంటే భారత దేశం పురోగమించటం లేదని ఎవరయినా ఎలా అనగలరు? అని ఇందిరాగాంధీ చెప్పారు.

పెట్రోలియమ్ ఉత్పత్తుల విషయంలో భారతదేశం యిప్పుడు స్వయం సమృద్ధిని సాధించిందని అన్నారు.

ఈ ఫ్యాక్టరీ నమూనాలను భారతీయ నిపుణులు రూపొందించారు. 1971 నాటికి భారత విద్యుత్ పరికరాల విషయంలోనూ, కీలకమయిన రసాయన పరిశ్రమల విషయంలోనూ స్వయం సమృద్ధిని సాధించగలమని అన్నారు.

ఇందిరాగాంధీతో కామరాజ్, టి. టి. కె. ల చర్చలు

మద్రాసు, జనవరి 6

ప్రధాని ఇందిరాగాంధి యీరోజు మద్రాసు రావటంతోనే కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ నాడార్, మాజీ ఆర్థిక మంత్రి శ్రీటి. టి.కృష్ణమాచారితో కలిసివెళ్ళి సంభాషణలు జరిపారు. ఈ సంభాషణలు అరగంటపైగా జరిగాయి.

టి.టి.కె. భవిష్యత్ గురించి ఈ చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసే విధంగా మాజీ ఆర్థిక మంత్రిని ఒప్పించడానికి యత్నిస్తానని, కామరాజ్ ఇటీవల ప్రకటించారు. అందుకనుగుణంగా ఆయన మద్రాస్ రావటంతోనే టి. టి. కె. తో సుదీర్ఘచర్చలు జరిపారు.

జైపూర్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి

న్యూఢిల్లీ, జనవరి 6

జైపూర్ లోక్‌సభ స్థానంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థిని మహారాణి గాయత్రిదేవికి వ్యతిరేకంగా ఒకవైద్యకళాశాల ప్రిన్సిపాల్‌ను కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిగా నియమించించింది. ఆయన పేరు కాస్లీవాల్.

శ్రీ కాస్లీవాల్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ప్రకటించారు.

భారత్ - జెక్ వాణిజ్య కమిటీల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 6

ఉభయదేశాల మధ్యనున్న ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలను సమీక్షించటానికి జనవరి 16 నుండి 6 రోజులపాటు ఢిల్లీలో భారత్ - జెకోస్లొవేకియా కమిటీల సమావేశం జరగనున్నది.

ఇండియన్ ఎయిర్‌ఫోర్సుకు రిక్రూట్‌మెంటు

ఇండియన్ ఎయిర్ ఫోర్సుకు రిక్రూట్‌మెంటు జరుపబడుతుంది. వయస్సు, చేరనాటికి 16-20 సంవత్సరములమధ్య ఉండాలి.

అర్హత: మెట్రిక్యులేషన్, లేదా దానికి సమాన పరీక్ష, సాంకేతిక వృత్తులలో సైన్సు, లెక్కలు తప్పక చదివి ఉండాలి. శరీర దారుఢ్యం: ఎత్తు 5'; ఎదురు రొమ్ము 30", పెంచినప్పుడు 32"; బరువు 105 పౌ॥ తగ్గకుండాను ఉండాలి. దృష్టి, వినబడుట, మామూలు ఆరోగ్యం బాగా ఉండాలి. సెలక్షన్: రిక్రూటింగ్ ఆఫీసులో యిచ్చిన టెస్టులో పాస్ కావాలి.

అర్హత కలిగిన అభ్యర్థులు దిగువ తెలియ పర్చబడిన ఒరిజినల్ సర్టిఫికేట్లతో, స్వంత ఖర్చులతో ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీస్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ - బేగంపేటకు ప్రతి సోమవారం ఉదయము గం॥ 7-30 లకు హాజరు కావాలి.

(1) విద్యార్హతల సర్టిఫికేట్ (మెట్రిక్/యస్. యస్. యల్. సి./ హెచ్. ఎస్ సి.):

(2) ఆరు మాసముల క్రితం గజెటెడ్ ఆఫీసరు, హెడ్‌మాష్టర్, లేదా ప్రిన్సిపాల్‌చే యివ్వబడిన క్యారెక్టరు సర్టిఫికేటు.

అభ్యర్థులు: ఎంప్లాయిమెంటు ఎక్చేంజ్ ఆఫీస్ - గుంటూరులోకూడ ది. 18-1-1967 ఉదయం 11 గంటలకు టెస్టుగాని,ఇంటర్వ్యూగాని చేయబడుదురు. అభ్యర్థులు వారి మెడికల్ పరీక్ష పూర్తి అగువరకు సికింద్రాబాద్ (బేగంపేట) లో టెస్టు, ఇంటర్వ్యూకొరకు 4, 5 రోజులు నిలువ ఉండాలి. అభ్యర్థులు వారి భోజన వసతి సౌకర్యములు వారే ఏర్పాటు చేసుకోవాలి. మొదటిరోజున అంగీకరింపబడిన అభ్యర్థులు మాత్రమే తరువాయి రోజులలో టెస్టుచేయబడుదురు. ఈజోన్‌కు సంబంధించిన అభ్యర్థులు మాత్రమే టెస్టు చేయబడుదురు. ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, సికింద్రాబాద్‌లో నమోదు కాబడుదురు.

DA-I (233) /66

చదవండి - చదివించండి

1. భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక
(ఇంగ్లీషు) 0—25
(తెలుగు) 0—25
2. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి ఎన్నికల ప్రణాళిక 0—10
3. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఆరోపణలకు జవాబు
— భూపేశ్‌గుప్త (తెలుగు) 0—40
4 రూక విలువ తగ్గింపు — నర్గోలు (తెలుగు) 0—75
5 రూపాయి విలువ తగ్గింపు
— జి. యల్లమందారెడ్డి (తెలుగు) 0—25
6 ఎందుకీ విద్యార్థి పోరాటాలు
— జి. యల్లమందారెడ్డి (తెలుగు) 0—25
7. భారత కమ్యూనిస్టుపార్టీ తన పంథాను
మార్చుకున్నదా? — మోహిత్‌సేన్ (తెలుగు) 0—40
8 చైనా సాంస్కృతిక విప్లవం నిజస్వరూపం
— జి. అధికారి (తెలుగు) 0—40

ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్. విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

రేడియో

సోమవారం జనవరి 9
శక 1888 ★ పుష్య: 19

విజయవాడ

337.1 మీ (340 కిలో సై)

ఉదయం : 6-00 వందేమాతరం- భక్తి రంజని- ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తి ముక్తావళి; 6-50 బజారు ధరలు; 6-55 విరామసంగీతం; 7-00 తె. వా; 7-15 హైదరాబాద్ వలె, 7-30 హై. రిలే; 7-45 సంగీత శిక్షణ - జాతీయ గీతం; 8-00 ఆం. వా; 8-15 హిం.వా; 8-30 హైదరాబాద్ వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 [illegible]; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 హై. రిలే; 6-00 ఆం.వా; 6-05 వాద్య బృందం: 6-15 ప్రాం. వా: 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 వంట సీమలు; 7-00 తె. వా: 7-15 హైదరాబాద్ వలె; 7-45 చిత్ర తరంగిణి; 8-00 [illegible]; 8-30 ఈ వారం ఆటల సమీక్ష; 8-45 [illegible]; 9-00 ఆం. వా: 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై. రిలే; 9-45 రసమయి; 10-00 భక్తిరంజని; 10-30 ఆం. వా; 10-35 జన గణ మన - సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం. 6-00 వందేమాతరం-మంగళ ధ్వని - కార్యక్రమ వివరాలు; 6-10 భక్తి రంజని; 6-40 ఆం వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా: 7-15 గానసభ; 7-30 సంస్కృత పాఠము; 7-45 శాస్త్రీయ సంగీత్; 8-00 ఆం. వా; 8-15 హిం.వా; 8-30 లక్ష్మీ శంకర్; 9-00 వాతావరణసూచన- ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 స్త్రీల కార్యక్రమం- హిందీ; 1-30 ఆం. వా; 1-40 [illegible]; 1-50 తె. వా; 2-00 లలితసంగీతం; 2-10 ఉ. వా; 2-20 మరాఠీ పాటలు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 పద్య పఠనం; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా; 6-15 ప్రాం. వా- ఉర్దూ (హైదరాబాద్ - కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 వ్యావసాయికవిషయాలు; 7-00 తె.వా; 7-15 టీకీ, 7-30 [illegible] - గోష్ఠి: 7-45 చిత్రసీమ; 8-00 వి. రిలే; 8-30 ఆటల సమీక్ష; 8-40 చిత్రసీమ; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 జానపద గేయాలు; 9-45 రసమయి; 10-00 లక్ష్మీ శంకర్; 10-30 ఆం. వా; 10-35 హిం. వా; 10-40 వాతావరణసూచన- జన గణ మన-సమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5-30 నుండి రాత్రి 11-10 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

30.42 మీ. (3335 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం 6-00 హై.ఎ.వలె; 7-45సమాప్తి.

62.50 మీ (4800 కిలో సై)

8-00 హై. ఎ వలె; 8-30 వి. ఇందిరామణి; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.

మధ్యాహ్నం : 12-30 హై. ఎ వలె; 1-00 వి. ఇందిరామణి; 1-30 హై. ఎ.వలె, 2-10 వాద్య సంగీతం; 2-20 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ.వలె; 9-15 వార్తలు, 9-20 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-00 క్షేత్రజ్ఞపదాలు; 10-30 హై ఎ వలె; 10-40 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.1 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 6-40 ఆం.వా; 6-45సంగీతామృతం; 7-00 తె. వా; 7-15 [illegible]; 7-30 అహంనయిన్ కురళ్; 8-00 ఆం. వా: 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై)

మధ్యాహ్నం: 11-55 ప్రాంతీయ శెయిదిగళ్; 1-00 ఆంగ్లం 1-30 ఆం. వా. 1-40 హిం. వా: 1-50 తె. వా; 2-00 సమాప్తి.

5-30నుండి6-40వరకు 60.98మీ.పైగూడ;)

సాయంత్రం: 5-30 ఆంగ్లం; 6-00 ఆం. వా; 6-05 ప్రాంతీయ శెయిదిగళ్; 6-15 విరామ సంగీతం; 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-45 ఎస్. పన్నా; 7-00 తె. వా; 7-15 చిత్రగానం; 7-30 గీత మాలిక; 8-00 ఆంగ్లం; 8-15 వాద్య సంగీతము; 8-30 ఆటల సమీక్ష; 8-45 వాద్య సంగీత ; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 'ఏం మనుషులు - ఏం యిలు?' నాటిక; 9-45 వి. రిలే; 10-00 భక్తిరంజని; 10-30 ఆం. వా; 10-35 వాతావరణసూచన- జన గణ మన- ప్రసార సమాప్తి.

శ్రీ అప్పయ్యశెట్టి అధ్యక్షతన కర్నూల్ లైన్స్ క్లబ్ ద్వితీయ వార్షికోత్సవము గత శనివారం కర్నూలు జిల్లా పరిషత్ హాలులో జరిగినది.

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, జనవరి 7

విజయవాడ రీజనల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన వృత్తిదారులనుండికొనుగోలు చేసిన 6-1-67 నాటి టోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.)

ధాన్యం

		75 కి. పాతవి	100 కి. క్రొత్తవి
సంబన్లు :	విజయవాడ	రు. 37-13	41-50
”	కాకినాడ	37-13	41-50
”	చిత్తూరు	—	—
అక్కుళ్ళు:	విజయవాడ	31-13	41-50
”	తాడేపల్లిగూడెం	31-13	41-50
”	కాకినాడ	31-13	41-50
”	ఆముదాలవలస	—	—
సన్న కృష్ణకాటుకలు :			
	తాడేపల్లిగూడెం	34-13	45-50
సన్నాలు :	ఆముదాలవలస	—	—
మొలకొలుకులు	నెల్లూరు	37-13	43-50

మిలు బియ్యం 100 కి

సంబన్లు :	విజయవాడ	క్రొత్తవి	77-02
”	కాకినాడ	”	77-02
అక్కుళ్ళు :	విజయవాడ	కొత్తవి	84-32
”	తాడేపల్లి గూడెం	”	84-32
”	కాకినాడ		84-32
”	ఆముదాలవలస		—
సన్న కృష్ణకాటుకలు :			
”	తాడేపల్లగూడెం		70-98
సంబన్లు :	చిత్తూరు		—
సన్నాలు :	ఆముదాలవలస		—
మొలకొలుకులు :	నెల్లూరు		77.02

వేరుశనగ

కాయలు	విజయవాడ	136-95
”	నంద్యాల	146-00
”	ఆదోని	155-25
”	విజయనగరం	144-50
పప్పు	విజయవాడ	206-25
”	నంద్యాల	209-00
”	ఆదోని	187-00
”	విజయనగరం	213-33
నూనె	విజయవాడ	417-80
”	నంద్యాల	407-00
”	ఆదోని	408-00
”	విజయనగరం	422-22

అపరాలు

కందులు :	విజయవాడ	72-00
”	గుంటూరు	72-00
”	ఆముదాలవలస	—
మినుములు :	విజయవాడ	145-00
”	గుంటూరు	160-00
”	ఆముదాలవలస	—
”	విశాఖపట్నం	—
పెసలు	విజయవాడ	112-00
”	గుంటూరు	112-00
”	ఆముదాలవలస	—
శనగలు :	విజయవాడ	185-00

గోధుమధర హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి

పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, యు.పి.లలో గోధుమ ధరను క్వింటాలుకు 4 రు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు యిచ్చింది.

మిగతా రాష్ట్రాలలో క్వింటాల్ 1 కి 7 రూపాయలు పైగా ధరలు పెరుగుతుంది.

పప్పు ధాన్యాల ధరలనుకూడా ప్రభుత్వం పెంచిం...

జొన్నలు

అనంతపురం	తెల్లవి	61-21
నంద్యాల	పచ్చవి	58-10

బెల్లం

హిందూపురంలో	1వ రకం	—
”	3వ రకం	—
చిత్తూరు	1వ రకం	—
”	3వ రకం	—
తాడేపల్లిగూడెం	1 వ రకం	90-00
	3 వ రకం	80-00
అనకాపల్లిలో	1 వ రకం	82-50
	3 వ రకం	72-50

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్ రకం	1100-00
”	దేశవాళీ	1022-22
”	బద్దలు	945-45
”	ముక్కలు	772-72

మిర్చి

శీ. 2. ఒకటవ రకం గుంటూరు	290-00
శీ. రెండు రకం ”	230-00
శీ. వ2 రకం 2. తక్క	—

నెయ్యి

	కల్నాడు	దేశవాళీ
ఒంగోలులో	880-00	—
గుంటూరు	830-00	840-00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	క్రొత్తవి :	పాతవి
విజయవాడ :	370-00	440-00
రాజమండ్రి :	—	—
పాలకొల్లు :	800-00	890-00

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	111-25
”	కాస్నూరు	—
”	దుంపలు	103-00
కడపలో :	కొమ్ములు	107-50
”	దుంపలు	104-00

జనపనార

విజయనగరం :	మొదటిరకం	115-21
	రెండవరకం	107-17
	మూడవరకం	98-18
ఆముదాలవలసలో :		
	మొదటిరకం	112-00
	రెండవరకం	102-00
	మూడవరకం	92-00

జనవరి 13 విడుదల!
గౌరి ప్రొడక్షన్స్ వారి
గోపాలుడు భూపాలుడు
నిర్మాత: క.భావనారాయణ దర్శకత్వం: G.విశ్వనాథం
మాటలు: పాలగుమ్మి పద్మరాజు సంగీతం: కోదండపాణి
పాటలు: సి.నారాయణ రెడ్డి. ఆరుద్ర. కొసరాజు. నృత్యం: చోప్రా
పూర్ణా రిలీజ్
NAVRANG

జనవరి 14 విడుదల!
చలన చిత్ర రంగంలో 'ప్లవంగ' విప్లవం రాబోతోంది
సంక్రాంతి శుభతరుణంలో 'పిన్ని' మీ సంసార చిత్రంగా
రాబోతోంది! దేవిక 'సీత' గా నటించిన మహోజ్జ్వల సాంఘిక చిత్రం!
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
పిన్ని
దర్శకత్వం
బి.ఎ.సుబ్బారావు
నిర్మాతలు :
యస్. సహాతా
యస్. సౌందప్పన్
ఈస్టిండియా రిలీజ్
మాటలు: పినిసెట్టి, పాటలు: ఆరుద్ర కొసరాజు, సంగీతం: టి.వి.రాజు
కెమెరా: జెమినీ ఎల్లప్ప, కళ: అన్నామలై, సోమనాథ్ స్టూడియో: వీనస్
MOULIS

విశాలాంధ్ర_విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ [illegible] [illegible] విజయవాడ [illegible]